అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:04 సంచిక :354 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ ఆదివారం- 17 -ఆగస్టు - 2025


## కాళేశ్వరంను 'కూలేశ్వరం' అన్నారు... పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?



- మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అన్నారని కేటీఆర్ మండిపాటు
- పోలవరం కాఫర్ డ్యాం రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్‌ఏ మౌనంగా ఉందని విమర్శ
- ఇది కేసీఆర్ పై బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న కుట్ర అని ఆరోపణ

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు దెబ్బతింటే 'కూలేశ్వరం' అంటూ విమర్శలు గుప్పించిన

### తెలంగాణలో మరో 3 రోజుల పాటు భారీ వర్షాలు
## అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- అల్పపీడనం ప్రభావంతో ఈనెల 19వరకు విస్తారంగా వర్షాలు
- ఉత్తర ఈశాన్య తెలంగాణలో ఇవాళ, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం
- భారీ వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో మాట్లాడిన సీఎం రేవంత్? రెడ్డి



మిగతాది 2లో

హైదరాబాద్ : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 19వరకు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తర ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో ఇవాళ, రేపు అతి నుంచి అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలకు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇవాళ జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం, అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎరుపు రంగు హెచ్చరికలను జారీ

## రోడ్ల డ్యామేజీపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష..



- భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు.
- 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు పేర్కొన్నారు.

హైదరాబాద్: భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. 629 కిలో మీటర్లు రోడ్డు దెబ్బతిన్నట్లు అధికారులు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు

## వరద పోటుకు మళ్లీ దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్ట్ ఎగువ కాఫర్ డ్యాం

గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు
పోలవరం ప్రాజెక్టుకు పోటెత్తిన గోదావరి వరద
వరద తాకిడికి దెబ్బతిన్న ఎగువ కాఫర్ డ్యాం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును వరదలు మరోసారి దెబ్బతీశాయి. గత పది రోజులుగా ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద నీరు పోటెత్తడంతో ప్రాజెక్టులోని ఎగువ కాఫర్ డ్యాం పాక్షికంగా దెబ్బతిన్నట్టు తెలుస్తోంది. వరద ఉధృతికి కాఫర్ డ్యాంలో కొంత భాగం కోతకు గురైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి నదికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. ఈ తీవ్రమైన ప్రవాహం కారణంగా ఎగువ కాఫర్ డ్యాంకు మిగతా..2లో

## తుంగ'భద్రత'కు పెనుముప్పు - పని చేయని మరో 7 గేట్లు

తుంగభద్ర జలాశయం గేట్లకు ముప్పు
ఆ నెంబర్ల గేట్లను తెరిస్తే మళ్లీ మూయడానికి వీలుపడదని నిపుణుల అంచనా



తుంగభద్ర జలాశయం గేట్లకు ప్రమాదం పొంచి ఉంది. జలాశయంలోని 33 గేట్లలో ఏడు గేట్లకు వరద ఉధృతికి దెబ్బతిన్నాయి. ఆ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని బయటకు వదలాలన్నా, వరద తగ్గాక దించాలన్నా మొరాయిస్తున్నాయి. వీటిని ఆపరేట్ చేస్తే ప్రమాదం జరగొచ్చని డ్యాం ఇంజనీర్లు మూడు రాష్ట్రాల ప్రభుత్వాలకు నివేదించారు. తెలుగు రాష్ట్రాలకు జీవనాడి లాంటి తుంగభద్ర జలాశయం గేట్లకు ముప్పు ముంచుకొస్తోంది. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఆగస్టు 10న జలాశయం 19 నెంబర్ గేటు కొట్టుకపోయింది.

### ఆగు అన్నా, నేనే టికెట్ ఛార్జీ చెల్లిస్తా - పవన్, లోకేశ్ మధ్య ఆసక్తికర చర్చ

- మహిళా ప్రయాణికులతో చంద్రబాబు మాటామంతీ
- చంద్రబాబు, పవన్, మాధవ్‌కు టికెట్ తీసుకున్న లోకేశ్?
- కూటమి నేతల మధ్య సరదా సంభాషణలు



అమరావతి : మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవం సందర్భంగా కూటమి నేతల మధ్య సరదా సంభాషణలు చోటుచేసుకున్నాయి. చంద్రబాబు, పవన్, మాధవ్‌కు మంత్రి లోకేశ్? టికెట్ తీసుకున్నారు. బస్సులోని మహిళా ప్రయాణికులతో చంద్రబాబు మాటామంతీ ఆసక్తికరంగా సాగింది. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవంలో భాగంగా ఉండవల్లి గుహల వద్ద కూటమి నేతలు బస్సు ఎక్కారు. సీఎం చంద్రబాబు బస్సు ఎక్కగానే కండెక్టర్‌కు

### సీఎం చంద్రబాబుకు
# థాంక్స్ చెప్పిన రజనీకాంత్

- నిన్నటితో రజనీకాంత్ సినీ పరిశ్రమలోకి వచ్చి 50 ఏళ్ల పూర్తి
- రజనీకి సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ విషెస్
- తనకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం, పీఎంకు ధన్యవాదాలు తెలిపిన సూపర్ స్టార్
- చంద్రబాబు మాటలు తన మనసును తాకాయంటూ థాంక్స్ చెప్పిన తలైవా



మిగతాది 2లో

అమరావతి : నిన్నటితో సూపర్ స్టార్ రజనీకాంత్ 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తయిన సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ తన సినీ జీవితాన్ని అనేక వినూత్న పాత్రలతో, సామాజిక స్పృహ కలిగిన చిత్రాలను ప్రజలకు అత్యంత చేరువ చేయడాన్ని చంద్రబాబు ప్రశంసించారు. "సూపర్ స్టార్ రజనీకాంత్ గారికి 50 అద్భుత సినీ సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా హృదయపూర్వక

### 'స్త్రీ శక్తి' పథకంపై నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్



- 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభం
- సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వం
- ఇది మహిళల స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీక అన్న నారా లోకేశ్

అమరావతి : రాష్ట్రంలోని మహిళలకు కానుకగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. తాజాగా రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వంగా ఉందని

### ట్రంప్-పుతిన్ భేటీపై
# భారత్ హర్షం

- అలస్కాలో జరిగిన ట్రంప్-పుతిన్ భేటీని స్వాగతించిన భారత్
- శాంతి కోసం ఇరు దేశాధినేతల చొరవ అభినందనీయం అని వెల్లడి
- ఉక్రెయిన్ వివాదానికి ముగింపు పలకాలని పిలుపు



ఢిల్లీ : ప్రపంచ శాంతి స్థాపన దిశగా అమెరికా, రష్యా అధ్యక్షులు తీసుకున్న చొరవను భారత్ మనస్ఫూర్తిగా స్వాగతించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలస్కాలో జరిగిన శిఖరాగ్ర సమావేశంపై భారత ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఇరు దేశాధినేతల నాయకత్వ పటిమను ప్రశంసిస్తూ, ఈ చర్చలు సానుకూల వాతావరణానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఈరోజు ఒక ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న వివాదానికి వీలైనంత త్వరగా ముగింపు పలకాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. ఇందుకు చర్చలు, దౌత్యపరమైన మార్గాలే అత్యంత కీలకమని పునరుద్ఘాటించింది. అలస్కా సమావేశంలో ఇరు దేశాల మధ్య జరిగిన చర్చల్లో పురోగతిని భారత్ అభినందిస్తున్నట్లు పేర్కొంది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద శక్తుల మధ్య సంప్రదింపులు జరగడం అంతర్జాతీయంగా శాంతియుత వాతావరణాన్ని బలోపేతం

### ఓట్ చోరీ ప్రచారం.. స్పూఫ్ వీడియో షేర్ చేసిన రాహుల్



బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌కు వ్యతిరేకంగా 'ఓటర్ అధికార్ యాత్ర'ను రాహుల్ గాంధీ ప్రకటించారు.
ఈ ప్రచారంలో పాల్గొనాలని ప్రజలను ఆయన కోరారు.
ఓట్ చోరీకి వ్యతిరేకంగా బీహార్ గడ్డపై నుంచే ఆగస్టు 17 నుంచి 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

న్యూఢిల్లీ: ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. బాలీవుడ్ చిత్రం 'లాపతా లేడీస్' స్ఫూర్తితో ఈ వీడియోను రూపొందించారు. మిగతా..2లో

### ఆ రోజు స్ఫూర్తిని
# అవమానించారు'

- ఎర్రకోటలో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆర్ఎస్ఎస్‌పై మోదీ ప్రశంసలు
- తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్షాలు



ఢిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రధాని మోదీ అపహాస్యం చేశారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించారు. గాంధీ హత్య తర్వాత నిషేధానికి గురైన ఆర్?ఎస్?ఎస్?కు స్వాతంత్ర్య ఉద్యమంలో ఘనత ఇచ్చేందుకు మోదీ ప్రయత్నించారని విమర్శించారు. ఆ సంస్థకు చెందిన వీడీ సావార్కర్?పైనా దర్యాప్తు జరిగిందని, అలాంటి వారికి క్రెడిట్ ఇవ్వడం చారిత్రక తప్పిదమన్నారు. "బ్రిటిష్? వారికి సేవ చేసినవారిని కీర్తించేందుకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంపిక చేసుకోవడం సమరయోధులను అవమానించడమే. ఇలాంటి చర్యల వల్ల మతతత్వ సంస్థ అయిన మిగతా..2లో

## కాళేశ్వరంను 'కూలేశ్వరం' అన్నారు...

# పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?

కాంగ్రెస్, బీజేపీ నేతలకు, ఇప్పుడు రెండోసారి కాఫర్ డ్యామ్ కొట్టుకుపోయిన పోలవరం ప్రాజెక్టును 'కూలవరం' అని నిందించే ధైర్యం ఉందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడిగడ్డ వద్ద చిన్న సమస్య తలెత్తగానే, 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను రంగంలోకి దించి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కానీ, సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ ప్రాజెక్టయిన పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి దెబ్బతిన్నా కేంద్ర సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతు మేర కాఫర్ డ్యామ్ కొట్టుకుపోతే, యుద్ధప్రాతిపదికన గుట్టుచప్పుడు కాకుండా మరమ్మతులు చేస్తున్నారని అన్నారు. అదే సమయంలో, తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా మేడిగడ్డ వద్ద కనీస మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మూర?త్వమే కారణమని విమర్శించారు. కాళేశ్వరంకు ఒక నీతి... పోలవరంకు మరో నీతా? అని మండిపడ్డారు. గతంలో 2020లో పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా, తెలంగాణలో ఎస్ఎల్బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయినా ఎన్డీఎస్ఏ స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. ఇది కేవలం ప్రాజెక్టుల సమస్య కాదని, తెలంగాణ రైతాంగానికి జీవనాధారమైన కాళేశ్వరంపై, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు కలిసి చేస్తున్న రాజకీయ కుట్ర అని ఆయన ఆరోపించారు. తెలంగాణ వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ట్రంప్-పుతిన్ భేటీపై భారత్ హర్షం

చేస్తుందని విదేశాంగ శాఖ అభిప్రాయపడింది. ఎలాంటి సమస్యనైనా సామరస్యపూర్వక చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చనే విధానానికి భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేసింది.

## 'స్త్రీ శక్తి' పథకంపై నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్

తన పోస్టులో పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కేవలం ఒక సౌకర్యం మాత్రమే కాదని, అది వారి స్వేచ్ఛకు, గౌరవానికి, ప్రభుత్వంపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. "ఈ ఉచిత బస్సు టికెట్ మహిళల సాధికారతకు ప్రతీక. ఇది కేవలం ప్రయాణం కాదు, సమాన అవకాశాల దిశగా వేస్తున్న ఒక ముందడుగు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళా సాధికారతకు మా ప్రభుత్వం పట్టం కట్టింది" అని లోకేశ్ తెలిపారు. ఈ చారిత్రక సందర్భాన్ని ఒక వేడుకలా జరుపుకోవాలని ఆయన రాష్ట్రంలోని మహిళలకు పిలుపునిచ్చారు. ప్రయాణ సమయంలో తమ ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి, మహిళా సాధికారత అంటే ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పాలని ఆయన కోరారు.

## సీఎం చంద్రబాబుకు థాంక్స్ చెప్పిన రజనీకాంత్

శుభాకాంక్షలు. ఆయనే కాదు, ఆయన సినిమాలు కూడా సమాజంపై ప్రభావం చూపించాయి. ఆయన్ని చూసి లక్షల మంది స్ఫూర్తి పొందారు" అంటూ చంద్రబాబు తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఇక, తనకు విషెస్ చెబుతూ చంద్రబాబు చేసిన ట్వీట్‌పై రజనీ స్పందించారు. మీ మాటలు నా మనసును తాకాయి, మీ హృదయపూర్వక శుభాకాంక్షలకు ధన్యవాదాలు అంటూ సూపర్ స్టార్ రిప్లై ఇచ్చారు. "గౌరవనీయ చంద్రబాబు నాయుడు గారు, మీ మాటలు నా మనసును తాకాయి. నాకు ఎంతో ప్రేరణనిచ్చాయి. మీ ప్రేమ, మద్ధతులతో నేను ఇంకా బాగా పని చేయాలన్న ఉత్సాహంతో ఉన్నాను. మీ సందేశానికి హృదయపూర్వక ధన్యవాదాలు " అని రజనీ ట్వీట్ చేశారు. అటు, ప్రధాని మోదీ కూడా సినిమా పరిశ్రమలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న రజనీకాంత్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పెషల్ పోస్టు పెట్టారు. "రజనీకాంత్ గారి ప్రయాణం అత్యంత ప్రభావవంతమైంది. ఆయనే కాకుండా, ఆయన పోషించిన పాత్రలు కూడా కోట్లాది ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయాయి. ఇటువంటి చరిత్రాత్మక సినీ జీవితం, ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందిన రజనీకాంత్ గారికి శుభాకాంక్షలు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుతున్నాను" అని పేర్కొన్నారు. దీంతో తనకు విషెస్ చెప్పిన మోదీకి కూడా రజనీకాంత్ థాంక్స్ చెప్పారు.

## వరద పోటుకు మళ్లీ దెబ్బతిన్న

# పోలవరం ప్రాజెక్ట్ ఎగువ కాఫర్ డ్యాం

సుమారు 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతులో డ్యామేజ్ జరిగినట్టు తెలుస్తోంది. కాగా, పోలవరం ఎగువ కాఫర్ డ్యాం దెబ్బతినడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2022 ఆగస్టు నెలలో వచ్చిన భారీ వరదలకు కూడా ఇదే తరహాలో డ్యాంకు నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ అదే సమస్య పునరావృతం కావడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో రిపేర్లు చేపట్టినట్టు అధికారులు తెలిపారు.

## రోడ్ల డ్యామేజీపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష..

ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్ల రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు.

## ఓట్ చోరీ ప్రచారం.. స్పూఫ్ వీడియో షేర్ చేసిన రాహుల్

'రహస్యంగా, దొంగతనంగా... ఇక వద్దు, ప్రజలు మేలుకొన్నారు' అని రాహుల్ ఆ వీడియోతో పాటు ఒక పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఒక మధ్యవయస్కుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వస్తాడు. ఏమి పోయిందని అధికారి అడుగుతాడు. ఆ వ్యక్తి కొద్దిసేపు ఆగి... 'నా ఓటు'.. అని చెబుతాడు. ఆశ్చర్యపోవడం ఆ పోలీసు అధికారి వంతవుతుంది. 'ఓటు ఎత్తుకెళ్లడం ఎవరికైనా ఎలా సాధ్యమవుతుంది?' అని ఆయన అడుగుతాడు. 'నకిలీ ఓట్ల ద్వారా లక్షలాది ఓట్లు చోరీ అవుతున్నాయి' అని ఆ మధ్యవయస్కుడు జవాబిస్తాడు. 'ఒకరి ఓటును దోచుకోవడం అంటే ఒకరి హక్కును దోచుకోవడమే' అనే సందేశంతో వీడియో ముగుస్తుంది.

### ప్రూఫ్ ఇవ్వండి..

ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ చేస్తున్న విస్తృత ప్రచారాన్ని ఈసీ ఇటీవల ప్రశ్నించింది. 'ఓట్ చోరీ' అంటూ అభ్యంతరకర పదబంధాలను ఉపయోగించడానికి బదులు ఆధారాలు ఉంటే చూపెట్టాలని సూచించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లంతా దొంగలేనన్నట్టుగా మాట్లాడటం సరికాదని, ఏ ఎన్నికల్లో అయినా ఒక వ్యక్తి రెండుసార్లు ఓటు వేసినట్టు ఆధారం ఉంటే లిఖితపూర్వత అఫిడవిట్‌తో ఈసీఐ దృష్టికి తీసుకురావాలని కోరింది.

### ఓటర్ అధికార్ యాత్ర

కాగా, బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌కు వ్యతిరేకంగా 'ఓటర్ అధికార్ యాత్ర'ను రాహుల్ గాంధీ ప్రకటించారు. ఈ ప్రచారంలో పాల్గొనాలని ప్రజలను ఆయన కోరారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా బీహార్ గడ్డపై నుంచే ఆగస్టు 17 నుంచి 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభిస్తున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ తెలిపారు. ఇది కేవలం ఎన్నికల అంశం కాదని, ప్రజాస్వామ్యాన్ని, ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే సిద్ధాంతాన్ని పరిరక్షించేందుకు చేస్తున్న నిర్ణయాత్మకమైన యుద్ధమని అన్నారు. రైతులు, కార్మికులు, ప్రతి పౌరుడు ఈ అంశంపై గళం ఎత్తి ఈ ప్రజాఉద్యమంలో పాల్గొనాలని కోరారు. ఈసారి ఓటు దొంగల ఓటమి, ప్రజా విజయం, రాజ్యాంగ విజయం తథ్యమని అన్నారు.

## ఈ తీర్పు కోదండరాం రాజకీయ జీవితానికి ఎదురుదెబ్బ!

తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌తో సమానంగా వినిపించిన పేరు కోదండరాం. ఆ సమయంలో ఈయన ఏ పిలుపునిచ్చినా తెలంగాణ వాదులు తండోపతండాలుగా తరలి వచ్చి ఆయనకు మద్దతుగా నిలిచేవారు. రాజనీతి ప్రొఫెసర్‌గా ఆయన ఎంతో మంది విద్యార్థులకు, నిరుద్యోగులకు ఆద ర్శంగా నిలిచిన వ్యక్తి. ఉద్యమ ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అయితే రాష్ట్రం ఏర్పడినా కోదండరాం తన ఉద్యమ పంథా వీడకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వచ్చారు. దీంతో కేసీఆర్ కోదండరామ్‌ను పక్కన పెట్టేశారు. ఆ తర్వాత కోదండరాం 2018 లో తెలంగాణ జనసమితి పేరుతో ఓ రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. దీనిపై అప్పట్లో కేసీఆర్ స్పందిస్తూ 'కొంతమంది తమకు తాము ఎక్కువగా ఊహించుకుంటారు' అని కామెంట్ చేశారు. దీనిపై చాలా మంది కేసీఆర్‌పై విరుచుకుపడినా.. ఆయన పార్టీ పెట్టిన తర్వాతా తెలంగాణ జన సమితి బలం ఏమిటో తేలిపోయింది.

### కేసీఆర్‌ను విభేదించి..

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇలా అనేక అంశాల్లో కేసీఆర్ ప్రభుత్వంతో విభేదించి కాంగ్రెస్‌కు కోదండరాం దగ్గరయ్యారు. కేసీఆర్‌ను ఎలాగైనా ఓడించాలని 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడంతో, అధికారంలోకి రాగానే.. కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఇచ్చింది. అయితే ఈ ఎమ్మెల్సీ స్థానం కేసీఆర్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను ప్రతిపాదిస్తూ కేబినెట్ చేసిన తీర్మానాన్ని అప్పటి గవర్నర్ తమిళ సై తిరస్కరించిన ఉంచిన స్థానం. దీనిపై రాజకీయ కొర్రీలు పెట్టి వారి నియామకాలను అడ్డుకున్నారని బీఆర్ఎస్ గవర్నర్‌నే తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల పేర్లను సిఫార్సు చేసింది. దానిని గవర్నర్ ఆమోదించడంతో వారు ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. అయితే వీళ్ల నియామకంపై నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు

# ఆగు అన్నా నేనే టికెట్ ఛార్జీ చెల్లిస్తా - పవన్, లోకేశ్ మధ్య ఆసక్తికర చర్చ

మొదటి పేజి తరువాయి

డబ్బులిచ్చి టికెట్ తీసుకున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా కండెక్టర్‌కు టికెట్ డబ్బులు ఇవ్వగా మంత్రి నారా లోకేశ్? ఆ డబ్బు తాను చెల్లిస్తానని వారించారు.తన నియోజకవర్గానికి వచ్చినందున నలుగురికీ తానే టికెట్ తీస్తానని చెప్పారు.

### ఆగు అన్నా నేనే టికెట్? ఛార్జీ చెల్లిస్తా - మా నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకుంటాను: లోకేశ్?

మంగళగిరిలో బస్సు టికెట్ డబ్బులు తాను ఇచ్చినందున ప్రభుత్వం నుంచి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకుంటా అంటూ లోకేష్ సరదా వ్యాఖ్యలు చేశారు. అనంతరం విజయవాడ వరకూ మెట్రో ఎక్స్ ప్రెస్‌లో వీరి ప్రయాణం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. ముఖ్య నేతలంతా తమ పక్క సీట్లలో కూర్చున్న మహిళల యోగక్షేమాలు ఆరా తీశారు. రోజువారీ మహిళా ప్రయాణికులతో మాట్లాడిన సీఎం ఎంత ఆదా అవుతుందో స్వయంగా లెక్కలు వేశారు. గవర్నర్ పేట డిపోకు చెందిన 301 మెట్రో ఎక్స్ ప్రెస్



బస్సులో మహిళలతో కలిసి వీరి ప్రయాణం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. ప్రముఖులతో కలిసి ప్రయాణిస్తునందుకు డ్రైవర్ అబ్దుల్ మునీర్, కండక్టర్.కె.దుర్గాభావానీ ఎంతో ఆనందం పొందారు. వీరు వెళ్తోన్న బస్సు తాడేపల్లిలోని రైల్వే వంతెన దాటగానే రైల్వే ట్రాక్ మీద నుంచి వందేభారత్ దూసుకెళ్లిన సన్నివేశం అబ్బురపరిచింది. జగన్ నివాసం సమీపానికి బస్సు రాగానే తాడేపల్లి ప్యాలేస్ దద్దరిలేంతగా కార్యకర్తలు సంబరాలతో హోరెత్తించారు. ఉండవల్లి గుహల నుంచి బస్సు ఉండవల్లి సెంటర్, తాడేపల్లి ప్యాలేస్, తాడేపల్లి సెంటర్, కనకదుర్గ వారధి, విజయవాడ వినాయక గుడి, ఆంధ్ర కేసరి సర్కిల్, కంట్రోల్ రూం సర్కిల్ మీదుగా విజయవాడ సిటీ టెర్మినల్ బస్టాండ్?కు చేరింది. బస్సు విజయవాడ సిటీ టెర్మినల్ చేరుకున్నాక ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా బస్సు దిగి వేదిక వద్దకు వెళ్లారు. వారిని కాసేపు ఆగాలని సూచించిన చంద్రబాబు పవన్ కల్యాణ్‌ను పిలిపించారు. అప్పుడు ఇద్దరికీ కలిపి మహిళలు హారతులిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని సీఎం చంద్రబాబు అన్నారు. 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా శుక్రవారం మరో పథకం అమలు అయ్యింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించారు. విజయవాడ సిటీ టెర్మినల్ బస్టాండ్ వద్ద పథకం ప్రారంభోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'స్త్రీ శక్తి' పథకం గురించి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్?, మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. ఉచిత ప్రయాణం వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుందని చంద్రబాబు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టామన్న సీఎం, మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా బస్సుల్లో పైసా కూడా చెల్లించవద్దని, ఇది అన్నగా తానిచ్చే వరమన్నారు. రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# తుంగ'భద్రత'కు పెనుముప్పు - పని చేయని మరో 7 గేట్లు

మొదటి పేజి తరువాయి

ఏపీ ప్రభుత్వ చొరవతో అతి కష్టంమీద ప్రవాహం ఉండగానే స్టాప్? లాగ్? గేటును అమర్చి రికార్డు సృష్టించారు. ఈ స్టాప్ లాగ్ గేటుకు రెండు వైపుల ఉన్న 18, 20 నెంబర్ గేట్లను ఎట్టి పరిస్థితిలో తెరవకూడదని అప్పట్లోనే డ్యాం నిపుణులు కన్నయ్యనాయుడు అధికారులకు చెప్పారు. గత ఏడాది తరహాలోనే ప్రస్తుతం టీబీ డ్యాంకు వరద వస్తోంది. మళ్లీ కర్ణాటకలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రస్తుతం టీబీ డ్యాంకు 23వేల క్యూసెక్కుల వరద కొనసాగుతుండగా, దిగువనున్న నదికి రెండు గేట్ల ద్వారా పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయానికి మొత్తం 33 గేట్లు ఉండగా వీటిలో ఇప్పటికే 19 గేటు స్టాప్? లాగ్? కాగా, 18,20 నెంబర్ల గేట్లను తెరవద్దని నిపుణులు చెప్పారు. వీటితో పాటు మరో ఐదు 4, 17, 24, 27, 28 నెంబర్ల గేట్లను కూడా తెరిస్తే మళ్లీ మూయడానికి వీలుపడదని తెలుస్తోంది. డ్యాంపై ఉన్న ఎనిమిది గేట్లు నీటి తటాకాన్ని తట్టుకునే సామర్థ్యాన్ని కోల్పోయాయని నీటి విడుదలకు ఆస్కారం లేదని టీబీ బోర్డు అధికారులు తేల్చారు. ఈ సీజన్?లో వచ్చే కొద్ది పాటి ప్రవాహాలకు ఈ ఏడు గేట్లు ఎట్టి పరిస్థితుల్లో తెరవరాదని డ్యాం భద్రత పర్యవేక్షణ అధికారులు చెప్పారు.

### తుంగభద్ర గేట్లన్నీ మార్చాల్సిందే - ప్రాజెక్టులను స్కాన్?? చేయించాలి: కన్నయ్యనాయుడు

ఒకవేళ ఈ సీజన్?లో భారీ ప్రవాహం వస్తే మాత్రం అన్ని గేట్లు తెరవాల్సి వస్తుందని, ఆ రోజు ప్రవాహ వేగం, వచ్చే నీటి పరిమాణాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలని బోర్డు అధికారుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కొత్త గేట్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకొని అధికారుల ద్వారా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చినా ఆ ప్రభుత్వం స్పందించలేదు. దీంతో ఏపీ ప్రభుత్వమే చొరవతీసుకొని కొత్త గేట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ప్రస్తుతం డ్యాంకు అమర్చనున్న కొత్త గేట్లు కర్ణాటకలోని గదగలో తయారవుతున్నాయి. వచ్చే సీజన్?కు ఏపీ ప్రభుత్వం డబ్బు వెచ్చించి గేట్లు మార్పించనుంది. అయితే ఈ సీజన్?లో భారీ ప్రవాహం



వస్తే పరిస్థితి ఏమిటనేదానిపై టీబీ డ్యాం అధికారులు రోజూవారీ నీటి ఇన్? ఫ్లో సమీక్ష నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నిధులు వెచ్చించి గేట్లు తయారీ ప్రారంభించినందున కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు కూడా సహకరించి గేట్లు మార్పించకపోతే వచ్చే ఏడాది డ్యాం భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఇంజనీర్లు హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణలో మరో 3 రోజుల పాటు భారీ వర్షాలు

# - అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

చేసింది. రేపు హన్మకొండ, వరంగల్, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఎరుపు రంగు హెచ్చరికలను జారీ చేసింది. జలాశయాలను పరిశీలిస్తూ ఉండండి : భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో సహాయక బృందాలు సిద్ధంగా ఉంచాలని, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలని సూచించారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న ఆయన లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు. రాకపోకలను నిషేధించండి : రాష్ట్రంలోని జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలనేలా వ్యవహరించాలన్నారు. వివిధ ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నీటి విడుదలపై కలెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందికి ముందస్తు సమాచారం ఇవ్వాలని,



పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని సీఎం రేవంత్? రెడ్డి అధికారులకు సూచించారు. నీరు నిలిచిన వంతెనలు, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని, నగర, పురపాలక, గ్రామ సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. వెంటనే పరిష్కరించాలి : వైద్యారోగ్యశాఖ అధికారులు తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని రేవంత్? రెడ్డి అన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హైదరాబాద్?లో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని చెప్పారు. అనంతరం బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి సీఎం రాంచీ బయలుదేరారు. కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత : నిర్మల్? జిల్లాలోని కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పెద్దపల్లి జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద వస్తోంది. దీంతో అధికారులు ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని వదిలే అవకాశం ఉంది. నదీ పరివాహక ప్రాంతంలోని గ్రామాలకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గొర్రెల కాపరులు, రైతులు మరింత జాగ్రత్త వహించాలని సూచించారు.

# ఆ రోజు స్ఫూర్తిని అవమానించారు'

మొదటి పేజి తరువాయి

ఆర్?ఎస్?ఎస్?కు క్లీన్?చిట్? ఇవ్వలేవు. ముఖ్యంగా ఆర్?ఎస్?ఎస్?ను కొనియాడేందుకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాన్ని ఎంపికచేసుకుని ఆ రోజు స్ఫూర్తిని అవమానించారు." అని విజయన్? అన్నారు. మరోవైపు ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆరెస్సెస్‌ను ప్రశంసించడం ద్వారా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల్ని అవమానించారని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ తెలిపారు. మహాత్మ గాంధీ హత్య తర్వాత నిషేధానికి గురైన ఆరెస్సెస్ మతపరమైన అల్లర్లు సృష్టించే సంస్థగా చరిత్రలో నిలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

### మోదీపై కాంగ్రెస్? ఫైర్

అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆరెస్సెస్)ను ప్రశంసించడం ఆందోళనకరమని శుక్రవారం కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇది దేశ రాజ్యాంగ, లౌకిక



గణతంత్ర స్ఫూరికి విరుద్ధమని దుయ్యబట్టింది. బీజేపీ నిర్దేశించుకున్న పదవీ విరమణ వయోపరిమితి 75 ఏళ్లకు సమీపిస్తున్న మోదీ, ఆరెస్సెస్‌ను సంతృప్తి పరిచే ప్రయత్నం చేశారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తన సోషల్ మీడియా పోస్టు రాసుకొచ్చారు. ప్రధాని ఈ రోజు బాగా అలసిపోయారని, త్వరలోనే ఆయన విశ్రమిస్తారని తెలిపారు. ఇదే అంశంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్? సైతం ప్రధాని మోదీపై విరుచుకపడ్డారు. ఆర్?ఎస్?ఎస్?కు ఎలాంటి చరిత్ర లేదని, చాలా కాలం పాటు కనీసం భారత జెండాను సైతం ఎగరవేయలేదని ఆరోపించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్?ఎస్?ఎస్?కు ఎలాంటి చరిత్ర లేదు. కానీ కాంగ్రెస్?కు ఘన చరిత్ర ఉంది. మనందరికి తెలుసు సుధీర్ఘ కాలం పాటు ఆర్?ఎస్?ఎస్? భారత జాతీయ జెండాను కూడా ఎగరవేయలేదు. చాలా ఏళ్ల తర్వాత వాజ్?పేయి ఈ అంశంపై ముందడుగు వేశారు. ఇది ఆ పార్టీ ఎజెండా దీనిపై నేను ఎలాంటి వ్యాఖ్యలు చేయను. కాంగ్రెస్? ఎల్లప్పుడూ దేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటుంది." అని శివకుమార్? అన్నారు.

### ప్రధాని మోదీ ఏం అన్నారంటే?

79వ స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా ఎర్రకోటపై ప్రసంగించిన ప్రధాని మోదీ, ఆర్?ఎస్?ఎస్?పై ప్రశంసించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్?కు 100 పూర్తయ్యాయని అభినందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వేతర సంస్థ అయిన ఆర్?ఎస్?ఎస్?, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు.

# కాల్పుల విరమణ కాదు- యుద్ధాన్ని ముగించడానికి అదే ఉత్తమ మార్గం

### రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేసిన ట్రంప్

ఉక్రెయిన్? యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ అలస్కా వేదికగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ, సానుకూలంగా చర్చలు జరిగినట్లు ఇరునేతలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్?తో యుద్ధాన్ని ముగించడానికి కాల్పుల విరమణకు వెళ్లడం ఉక్రెయిన్, రష్యా నేరుగా శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోవడమే ఉత్తమ మార్గంగా ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్?లో పోస్ట్ చేశాడు. 'అలాస్కాలో రష్యా అధ్యక్షుడు పుతిన్?తో సమావేశం చాలా బాగా జరిగింది. ఇదొక గొప్ప, విజయవంతమైన రోజు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, నాటో సెక్రటరీ జనరల్, ఇతర ఐరోపా నేతలతో ఫోన్‌లో వేర్వేరుగా మాట్లాడా. యుద్ధాన్ని ముగించడానికి నేరుగా శాంతి ఒప్పందానికి వెళ్లడమే ఉత్తమ మార్గంగా ఓ నిర్ణయానికి వచ్చాం. కాల్పుల విరమణ తరచూ ఉల్లంఘనలకు గురయ్యే అవకాశం ఉంది. జెలెన్స్కీ సోమవారం ఓవల్ కార్యాలయానికి రానున్నారు. అన్ని సవ్యంగా సాగితే, పుతిన్‌తో సమావేశాన్ని షెడ్యూల్ చేస్తాం. తద్వారా లక్షలాది మంది ప్రజల ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

### ట్రంప్, పుతిన్ చర్చలు- స్వాగతించిన భారత్

మరోవైపు అమెరికా, రష్యా అధినేతలు ట్రంప్, పుతిన్ అలస్కాలో భేటీను భారత్ స్వాగతించింది. యుద్ధం ముగింపుపై అమెరికా, రష్యా



అధ్యక్షుల మధ్య చర్చల్ని స్వాగతిస్తున్నట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. శాంతి సాధనలో ఇరువరి నాయకత్వం ఎంతో ప్రశంసనీయమని పేర్కొంది. అలస్కా సమావేశంలో సాధించిన పురోగతిని భారత్ అభినందిస్తుందని విదేశాంగశాఖ తెలిపింది. అయితే సమస్య పరిష్కారం కోసం ముందుకు సాగే మార్గం చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే ఉంటుందని వివరించింది. ఉక్రెయిన్ సంక్షోభానికి త్వరగా ముగింపు రావాలని ప్రపంచం కోరుకుంటోందని వెల్లడించింది. కాగా, ఈ భేటీ గురించి డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పుడు కూడా భారత్? స్వాగతించింది. ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలికేందుకు ఇదొక అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపింది. ఇది యుద్ధ కాలం కాదన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని ఈ ప్రయత్నాలు దోహదం చేస్తాయని భారత్? విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది.

# యూరియా కోసం రైతులు అరిగోస

## యూరియా గోస ప్రభుత్వాల పాపమే

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:** జగదేవపూర్ : యూరియా కోసం రైతులు అరిగోస పడుతున్నారని మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ మండలం లోని రిమ్మన గుడ రహదారిపై రైల్వే రేక్ పాయింట్ పునరుద్ధరించి రైతుల కొరత లేకుండా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులకు మద్దతుగా రాస్తారోకో చేపట్టిన గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ రహదారి దిగ్బంధం ధర్నా కు జగదేవపూర్ మండలం నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెళ్లి ధర్నా లో పాల్గొన్నాడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు యూరియా కోసం అరిగోస పడుతున్న కాంగ్రెస్ బిజెపి లకు రైతుల ఉసురు తగులుతుందని వాక్యాన్నిచారు. యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాని కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి లకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో అప్షన్ ఎక్బాల్,ఇటిక్యాల గ్రామ మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా, జగదేవపూర్ గ్రామ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు,నాయకులు సత్యం,శ్రీను,బాలు,జహంగీర్,మహేష్,కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు అటల్ బిహారి వాజ్ పేయి

## అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్బంగా వారి చిత్రపటానికి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులుగా, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి భారతరత్న అటల్ జీ దేశం గర్వించదగ్గ నాయకుడని అన్నారు. జాతీయ పున నిర్మాణం కోసం దేశభక్తి పెంపొందించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లొ క్రియాశీలకంగా పనిచేసారన్నారు. రాజకీయంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం దేశ అభివృద్దే లక్షంగా ప్రజా సేవే మార్గంగా ఏర్పాటు చేసిన జన్ సంఘ పార్టీ అధ్యక్షులుగా, తరువాత భారతీయ జనతా పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పార్టీ అధ్యక్షులుగా పని చేసారన్నారు. మొదట రెండు ఎంపీ స్థానాలకె పరిమితం ఉన్న పార్టీని ప్రభుత్వం స్వాతహాగా ఏర్పాటు చేసేలాగా కృషి చేసిన గొప్ప రాజనీతి పరుడు అటల్ జీ కొనియాడారు. 3 సార్లు భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి సూపరిపాలన అందించి చరిత్రలో ఎక్కిన నాయకుడని రాజకీయ భీష్మ పితామహుడుగా అటల్ జీ. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరు మెచ్చిన నాయకుడని అన్నారు. అటల్ జీ నాయకత్వంలోనే భారతదేశంలో విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనకు బాటలు వేసారన్నారు. ఆర్ధిక వ్యవస్థ పటిష్టకు ఆనాడు అటల్ జీ వేసిన పునాది నేడు మూడోవ స్థానంలో భారత్ అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థగా నిలిచిందని, విదేశాంగా విధానంతో సహా అన్ని రంగాలలో గణనియమైన సంస్కరణలు చూసిందన్నారు. పోక్రాన్ -2 అనుపరీక్ష, లాహోర్ డిక్లరేషన్ వంటి దౌత్య కార్యక్రమాల ద్వారా శాంతిని పెంపొందించడం జరిగిందన్నారు. అటల్ జీ సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయన జన్మదినం సందర్బంగా సూపరిపాలన దినంగా మనం అధికారికంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వాలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి దేశమే మాకు ప్రధానం అన్న అటల్ జీ వ్యాఖ్యలు రాజకీయ నాయకులను ఎంతగానో ప్రేరేపిస్తాయన్నారు. నేటి యువ తరం, రాజకీయ నాయకులు అందరు అటల్ జీ ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి, అటల్ జి, కలలు కన్నా జాతీయ పున నిర్మాణం కోసం అందరు కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్, మాస్టర్ శంకర్, ప్రభాకర్, కోడూరు నాగరాజు, పుట్టవీరేందర్, హరీష్ రెడ్డి, పంచ రెడ్డి శ్రీధర్, మట్టం పవన్, పవన్ ముందడ, చిరంజీవి, ఇప్పకాయల కిషోర్, లక్కం భూమేష్, మురళి, సుగంధం హరీష్, వెంకట రాములు, నరేష్ గౌడ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో సత్యనారాయణ స్వామి కి ఉత్తమ అవార్డు



**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో గా విధులు నిర్వహిస్తున్న మధురకవి సత్యనారాయణ స్వామికి 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్, కలెక్టర్ రాహుల్ శర్మ ,ఎస్పీ కిరణ్ కారే, జడ్పీ సీఈవో విజయలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు.

# కర్బుజా కాయమీద శ్రీకృష్ణుని అద్భుత రూపం

## భక్తితో చిత్రించి ఆవిష్కరించిన రామకోటి రామరాజు

## భగవన్నామ స్మరణనే శాశ్వతం



**అక్షర విజేత గజ్వేల్ :** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని అద్భుత రూపాన్ని కర్బుజ కాయమీద అద్భుతంగా చిత్రించి ఆవిష్కరించి తనకున్న అపారమైన భక్తిని చాటుకున్నాడు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజ వ్యవస్థాపక,అధ్యక్షులు భక్తిరత్న కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ బాల బాలుడే నందగోపాలుడు మురిపాల ముద్దుల యశోదనందనుడన్నారు. భక్తితో ప్రతి సంవత్సరం ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించానన్నారు. భగవంతినికి మించిన సేవా మరొకటి లేదన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులతో గత 30 సంవత్సరాల నుండి నానారకాలుగా చిత్రాలను రూపొందించనన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా కూడా లెక్క చేయకుండా భగవంతుని చిత్రాలు వేశానన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్







## అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం

## ప్రమాదాల నివారణ కోసం జలాల్పూర్ - బడాపహాడ్ మార్గంలో రాకపోకల నిలిపివేత

## వాహనాల దారి మళ్లింపు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. నిజామాబాద్ నగరం, బోధన్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు వర్ని మండలం జలాల్పూర్ తదితర ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించారు. జలాల్పూర్ వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద జలాలను పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జలాల్పూర్ - బడాపహాడ్ మార్గంలో రాకపోకలను నిలిపి వేయించాలని అధికారులకు సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ ను దారి మళ్లించాలని అన్నారు. చెరువులు, కాల్వలు, కుంటలు, వాగులలోకి ఎవరు కూడా చేపల వేటకు, ఈత కోసం వెళ్లకుండా కట్టడి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధాన రహదారులపై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న చోట ఇరువైపులా పోలీసు బందోబస్తు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం సంభవించడం, ప్రజలు, పశువులు వరదలో చిక్కుకోవడం వంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రెండు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసినందున, అధికారులు అందరూ తమతమ కార్యస్థానాలలో ఉంటూ పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించాలని హితవు పలికారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సన్నద్ధమై ఉండాలన్నారు. కాగా, గోదావరి నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్న దృష్ట్యా, శ్రీరాంసాగర్ పరీవాహక ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు, గొర్ల కాపర్లు, చేపలు పట్టేవారు, రైతులు, సాధారణ ప్రజానీకం ఎవరు కూడా గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయకూడదని కలెక్టర్ సూచించారు. అంతకుముందు కలెక్టర్ నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీలు పరిశీలించారు. అలాగే, బోధన్ పట్టణంలోని షర్బతి కెనాల్, సరస్వతీ నగర్ ప్రాంతాలలో పర్యటించి, స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. వార్డు ఆఫీసర్లు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి, ఎలాంటి పరిస్థితులు తలెత్తినా సమర్ధవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని అన్నారు. ప్రమాదాలు జరిగిన తరువాత సహాయక చర్యలు చేపట్టడానికి బదులు, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం ఎంతో శ్రేయస్కరమని అధికారులకు సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, నిజామాబాద్ మున్సిపల్ ఈ.ఈ మురళీ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఐ.డీ.ఓ.సీ లో కంట్రోల్ రూమ్ తనిఖీ కాగా, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల నుండి ఏమైనా ఇబ్బందులు ఏర్పడినట్లు సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తితే కలెక్టరేట్ లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 - 220183 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

# వ్యసనాల అంతమే మనందరి పంతము

## ఆటకు సమయం ఇవ్వకపోతే రోగాలకు సమయం ఇవ్వాలి.లి

## బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి.

## బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు.







**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్ మెట్ మండలాలతోపాటు ఇబ్రహీంపట్నం, ఆదిభట్ల, మున్సిపాలిటీల పరిధిలోని 44 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వాలీబాల్, కోకో, కబడ్డీ, టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, ఆన్ లైన్ గేమ్స్, బెట్టింగ్ తరహా వ్యసనాలకు బానిసలు కాకుండా విద్యార్థులు మానసిక, శారీరక ఉత్సాహం, సమాజంలో వాటి చెడు ఫలితాలపై అవగాహన కల్పించడానికి పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం డ్రగ్స్ రహితం కావడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని ఈ కార్యక్రమానికి విచ్చేసిన 1000 మంది విద్యార్థులు 70 మంది ఉపాధ్యాయులు బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు 100 మంది డ్రగ్ రహిత ర్యాలీగా నిర్వహించి అందరిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ప్రస్తుత కాలంలో యువత డ్రగ్స్ వినియోగం ఒక పెద్ద పెను భూతంగా మారిందని ఆత్మవిశ్వాస లోపం, సరైన మార్గదర్శకత్వం లేకపోవడంతో స్నేహితుల ఒత్తిడి, కొత్త అనుభవాలతో కోరిక వంటి కారణాల వలన చాలామంది యువకులు మత్తు పదార్థాలకు ఆకర్షణ అవుతున్నారు. ఇది వారి ఆరోగ్యం, విద్య, కుటుంబం, సమాజంపై ప్రభావం చూపుతుందని, ఆన్ లైన్ గేమ్స్ కాదు గ్రౌండ్ గేమ్స్ ఆడాలన్నారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ మీద అందరూ తగు జాగ్రత్తలతో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, చెడు వ్యసనాల అంతమే మనందరి పంతము అన్నారు. ఇది మన అందరి బాధ్యత ప్రభుత్వ బాధ్యత కూడా అని ప్రతి ఒక్కరికి సమాచారం ఉండాలి. ఆటకు సమయం ఇవ్వకపోతే రోగాలకు సమయం ఇవ్వాల్సి వస్తుంది. ఈ క్రీడలు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థికి స్పోర్ట్స్ డ్రెస్, స్పోర్ట్స్ మెటీరియల్ కిట్టు బ్యాగు, ఫైల్స్, భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా బహుమతులతో పాటు ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీ పాల్గొన్న ప్రతి పాఠశాల కు కాంప్లిమెంటరీగా వాల్ క్లాకులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సూర్యతేజ, నరసింహారెడ్డి, రామ్ రెడ్డి, గోపాల్, శ్రీరామ్ యాదవ్, మోహన్, నరాల అజయ్, బోసుపల్లి వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు గిరిధర్, శ్రీనివాసులు, సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్లు సుశీల, రాజు, పుణ్య శ్రీ, రమేష్, పరమేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన గ్రంధాలయాలని పరిరక్షించాలి










## డాక్టర్ చేగోని రవికుమార్ తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయాల సంఘం ప్రధాని కార్యదర్శి

**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల గ్రంథ పాలకుల బృందం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రాచీన గ్రంథాలయాలైన కుక్కునూరు, బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం ప్రాచీన గ్రంధాలయాలను డాక్టర్ విజయ్ కుమార్, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డాక్టర్ మాతంగి యాకుబ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోదాడ, డాక్టర్ దుర్గాప్రసాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్, డాక్టర్ మల్లేష్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం, డాక్టర్ రవి కుమార్ ప్రభుత్వ సిటీ కళాశాల హైదరాబాద్ సందర్శించటం జరిగింది. చరిత్ర వారసత్వ సంపద కలిగిన ఇలాంటి గ్రంథాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదనీ, వాటిలో దేశోద్ధారక గ్రంథాలయం కుకునూరు 1924వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది.అదేవిధంగా బూర్గంపాడు విష్ణువర్ధన్ ఆంధ్ర భాషా నిలయం 1925వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఒకనాడు ఈ గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా వెలుగొంది అనేక ఉద్యమాలకు నాంది పలికాయి. 1962 తర్వాత ఈ గ్రంథాలయాలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నది. 1982వ సంవత్సరంలో నూతన గ్రంథాలయ భవనాలు ఏర్పాటు చేయడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాంతంలో ఉన్న యువకులకు విద్యార్థులకు ముఖ్యంగా గిరిజన ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. అయితే నేటి పాఠకులకు అనుగుణంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఉన్నదని సాంకేతిక పరిజ్ఞానం జోడించి గ్రంథాలయాల సేవలను పాఠకులకు అందించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఈ గ్రంథాలను ఉన్నతేకరించి గిరిజన ప్రాంత విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ నూతన సేవలను అందించవలసిన అవసరం ఉన్నది.

# దరిపల్లి లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం రూరల్:** స్థానిక ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్ ఎ పాలిటెక్నిక్ ఎ ఎంబీఏ ఎ ఎంటెక్)నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా,భక్తి ఉత్సాహంతో నిర్వహించారు. ఉదయం ప్రాంగణం భక్తి గీతాలతో మారుమ్రోగింది. ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరివల్లి కిరణ్ జెండా జెండా ఊపి ఉట్టి కొట్టే వేడుకలను ప్రారంభించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎం.చిరంజీవి, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ శిరీష, వివిధ విభాగాల అధిపతులు శ్రీను, వెంకట్రావు మానస, ప్రియాంక, పుల్లయ్య, రవికుమార్, రవి, కళాశాల సిబ్బంది ప్రసన్న, శ్రీనివాస్, శ్రావణి, మమత రహమతుల్లా, రాంబాబు, సాదిక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంతి సహాయ నిధి చెక్కు అందజేత

## తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన ఉల్లే లావణ్య యాదగిరి కి ముఖ్యమంతి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కును తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ కలిసి లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని నిరుపేదల బాగోగుల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.కార్యక్రమంలో కొండపోచమ్మ డైరెక్టర్ మంగి కిషన్ పద్మ నర్సింలు, గ్రామ శాఖ అధ్యక్షుడు క్రాంతి కుమార్, ఉపాధ్యక్షుడు మలేష్, లక్ష్మణ్, నాగరాజు. స్వామి. పరశురాం. యాదగిరి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 24న పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవం

భోగోజు
సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం
అందుకోనున్న ప్రముఖ కవి మాల్యాశ్రీ
పురిమళ్ల శ్రీరాములు, పురిమళ్ల పద్మజ స్మారక
కథల, కవితల పోటీల విజేతలకు
పురస్కారాలు.

బాలల కథల పోటీల సంకలనం ఆవిష్కరణ





**అక్షర విజేత ఖమ్మం:-** ఈ నెల 24న ఖమ్మంలోని బివికె హాల్‌లో పురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, పురిమళ్ల సునంద(భోగోజు) తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పురిమళ్ల సునంద మాట్లాడుతూ సమాజంలో తనకు గుర్తింపు తెచ్చిన అక్షరం రుణం తీర్చుకునేందుకు 2019లో పురిమళ్ల ఫౌండేషన్‌ను ప్రారంభించామన్నారు. 'మా తాత నేర్పిన విలువలతో నా జీవితం సాగింది. సోదరి లాగా కాకుండా అమ్మ తర్వాత అమ్మగా సేవలు చేసిన నా సోదరి అత్త, భర్తల రాక్షసత్వానికి బలైంది. వారిద్దరి జీవితాలను ఈ సమాజానికి గుర్తు చేసేందుకు వారి పేరు మీదన కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ నగదు పురస్కారాలు అందచేస్తున్నాం. మా వారిని, వారి కుటుంబ సభ్యులను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దిన మా అత్త, మామ పేరు మీద ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎనలేని సాహిత్య సేవ చేస్తున్న సాహితీ మూర్తులకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందచేస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా ప్రతి ఏడాది అంతర్జాతీయ స్థాయిలో వర్ధమాన రచయితలతో పాటు బాలలకూ కథలు, కవితల పోటీలు నిర్వహిస్తూ పురస్కారాలను అందచేస్తున్నామన్నారు. భోగోజు సముద్రమ్మ - పురుషోత్తం పురస్కారం ప్రతి ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సము ద్రమ్మ - పురుషోత్తం పురస్కారంతో పాటు పది వేల నగదు బహుమతిని అందచేస్తున్నామని సునంద తెలిపారు. ఈ ఏడాది ప్రముఖ కవి మాల్యాశ్రీకి ఈ పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని 2019లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభినవ మొల్ల చక్రవర్తుల లక్ష్మీ నర్సమ్మకి, 2020లో ప్రముఖ సాహితీ వేత్త, ఆంగ్ల అధ్యాపకులు కీ.శే పొత్తూరి వేంకట సుబ్బారావుకు, 2021లో ప్రముఖ కవి, రచయిత, అధ్యాపకులు డాక్టర్ దిలావర్‌కి, 2022 లో ప్రముఖ కవయిత్రి, తెలంగాణ గజల్ రచయిత్రి కీ.శే భైరి ఇందిరకి, 2023లో ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు, 2024లో ప్రముఖ కథా రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందచేశామని తెలిపారు.

**పురిమళ్ల శ్రీరాములు, పురిమళ్ల పద్మజ స్మారక కథల, కవితల పోటీలు :**

అంతర్జాతీయ స్థాయిలో పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీలు, పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీలు నిర్వహించామని, విజేతలకు ఈ వార్షికోత్సవంలో నగదు పురస్కారాలను అందచేయనున్నామని సునంద తెలిపారు. పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో 5 వేల నగదు పొందిన ప్రథమ బహుమతిని రంగనాథ్ సుదర్శన్(ఇల్లందు) రాసిన మైలంటని మహాలక్ష్మీ కథ, 4 వేల నగదు పొందిన ద్వితీయ బహుమతిని యస్వీ కృష్ణ(హైదరాబాద్) రాసిన ఇంధనం కథ గెలుచుకుందన్నారు. 3వేల నగదు పొందిన తృతీయ బహుమతిని జివి హేమలత(గుంటూరు) రాసిన గ్రహణం కథ గెలుచుకుందన్నారు. వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను మంత్రిపగడ శ్రీనివాసరావు(ఖమ్మం), పెమ్మరాజు విజయరామచంద్ర(హైదరాబాద్), ఎస్విఎస్ శ్రీనివాస్ పోలిశెట్టి(కాకినాడ) రాసిన కథలు గెలుచుకున్నాయన్నారు. పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో 4 వేల నగదు ప్రథమ బహుమతిని చిందం రమేష్(జగిత్యాల) రాసిన కవిత, 3 వేల నగదు ద్వితీయ బహుమతిని పొత్తూరి సీతారామరాజు(కాకినాడ) రాసిన సాగనీ పయనం కవిత, 2 వేల నగదు తృతీయ బహుమతిని అవ్వారు శ్రీధర్‌బాబు(నెల్లూరు) రాసిన జూమ్ చెయ్ కవిత గెలుచుకుందన్నారు. వెయ్యి రూపాయల పొందే కన్సోలేషన్ బహుమతులను శింగరాజు శ్రీనివాసరావు(ఒంగోలు), కటుకోజ్వల రమేష్(ఖమ్మం), మామిడిశెటిట శ్రీనివాసరావు(పశ్చిమగోదావరి) రాసిన కవితలు గెలుచుకున్నాయన్నారు.

**బాలసాహిత్య సేవ :**

'నాకిష్టమైన బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా విద్యార్థులకు కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ విజేతలకు బహుమతులు అందచేస్తున్నామని' సునంద తెలిపారు. ఇప్పటికే బాలల కోసం అనేక రచనలు చేశాను. ప్రతి ఏటా బాలలతో రాయించి పుస్తకాన్ని తీసుకొస్తున్నామని తెలిపారు. ఈ వార్షికోత్సవంలో రెండు పుస్తకాలను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. వార్షికోత్సవ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రముఖ కవులు ముఖ్య అతి థులుగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు, సాహితీ అభిమానులు, కవులు, రచయితలు, కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో వేగంగా అభివృద్ధి పనులు

కాంగ్రెస్ పార్టీ రాష్టనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

ఆరుట్లలో మహారాజ్ యువజన సంఘం భవనానికి స్లాబ్ నిర్మాణం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామాలలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆరుట్ల గ్రామంలో ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన రూ.5 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న మహారాజ్ యూత్ యువజన సంఘం భవనానికి స్లాబ్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా అధిక నిధులు తెచ్చి అభివృద్ధిలో ముందంజలో ఉంచుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీనాయకులు మార సురేష్, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, పంబాల శివకుమార్, నూకం మల్లేష్, బైకని ఐలయ్య, నూకం జంగయ్య, నూకం రాయుడు, నూకం యాదయ్య, ఆవ శ్రీశైలం, నూకం రాజు, ఆవ విగ్నేష్, తలారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గా ప్రాజెక్టు- అమ్మవారి ఆలయ ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్

ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు







**అక్షరవిజేత,పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గాభవానీ ప్రాజెక్ట్ - వనదుర్గాదేవి ఆలయాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. పాపన్నపేట తహసిల్దార్, ఎస్సై, కొల్చారం తహసీల్దార్, సంబంధిత అధికారులతో కలిసి వరద పరిస్థితిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం సాయంత్రం పరిశీలించారు.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద పెరగడంతో ప్రజల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాకపోకలను నిలిపివేయాలని, పోలీస్ సిబ్బంది భారీ కేడ్లు వేసి అటువైపుగా ఎవరిని వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల , ప్రాజెక్టుకు 24 వేల క్యూసెక్కులు వరద నీరు వస్తున్నదని, ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా వరద నీటి విడుదల ఉధృతి మరింత పెరుగుతుందన్నారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని, ఎలాంటి విపత్తులను ఐనా ఎదుర్కోవడానికి వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు.వరద ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి కావలసిన జాగ్రత్తలు స్థానిక యంత్రాంగం తీసుకోవాలని, లైఫ్ జాకెట్లు ఇతర సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ సతీష్ కుమార్, ఇరిగేషన్ డిఈ, రెవెన్యూ,పోలీస్ సంబంధిత సిబ్బంది ఉన్నారు.


# పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ పండుతో ఆర్థిక భరోసా

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు




**అక్షర విజేత గరిడేపల్లి :** గరిపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలతో పేద కుటుంబాలకు అనారోగ్య కారణాలతో చితికి పోతున్న పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా శనివారం ఆరు లక్షల రూపాయల చెక్కులను జానపాటి వినోదు కట్టబోయిన మంగమ్మ ఒట్టే వెంకన్న ఆనంద్ ధనమ్మ సల్ల చంద్రమ్మ అమరపు చిన్న మట్టయ్య మహేశ్వర కు దుర్గయ్య వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించి వారిని ఆదుకున్నారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆ చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల యోహాను మాజీ జెడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య ,మాజీ సర్పంచ్ మూల గుండ్లసీతారాం రెడ్డి విజయ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. ఆరే కృష్ణారెడ్డి గుండ్ల సత్యనారాయణ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలకురి, కృష్ణ ప్రసాద్ నెట్టే నరసింహారావు బొలగని సైదులు నవీను బాల్న నరసింహారావు కృష్ణారెడ్డి మూలగుండ్ల సుధాకర్ రెడ్డి గుండ్ల సత్యనారాయణ రెడ్డి ఆదిమల్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# అనాథలకు అండగా నిలిచిన ఈవిఆర్ ఫౌండేషన్ సామజిక సేవకులు యర్కచెర్ల శివ కూమార్





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో గత నెల 30న మరణించిన తడకమళ్ళ. పెద వెంకన్న%-%రాములమ్మ మరణించి అనాధలైన పిల్లల విషయం సోషల్ మీడియాలో చూసి చలించిపోయి తల్లిదండ్రులు కోల్పోయిన కుటుంబ అనాధ పిల్లలకి చేయూతను అందించడం కోసం యర్కచర్ల శివకుమార్ తుంగతుర్తి కి వచ్చి వారికి ఆర్థిక సాహాయం 10000/-రూపాయలు అందించడం జరిగింది. పెద్ద కూతురు తడకమల్ల ఉమకి జిఎన్ఎమ్ చేయడం కోసం కాలేజీలో మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది. స్థానిక ప్రజా ప్రతినిధులు ముందుకు వచ్చి వారి బాధ్యతలు తీసుకోవాలని శివ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఖాందాన్ మీడియా మందుల సతీష్, వల్దాస్ రాజు, మొండికత్తి గోపి, కార్తిక్,కొండగడుపుల నవీన్, మరికంటి.అశోక్, బొంకురి జలంధర్, బొంకూరి రమేష్, మల్లెపాక సురేష్, తడకమల్ల నరేష్, బొంకూరి రవి, కాసర్ల రాజశేఖర్, బొజ్జ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# నీటి గుంతలలో ప్రయాణం సాగేదెలా



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** అడుగడుగునా మోకాళ్ళ లోతు గుంతలు చినుకు పడితే ఆ గుంతల్లో నీరు ఇలాంటి రోడ్లమీద ప్రయాణం చేయాలంటే నరకాన్ని తలపిస్తుందని ప్రజలు వాపోతున్నారు.. పెద్ద శంకరంపేట మండలం రామోజీ పల్లి , నారాయణ పల్లి, కొత్తపేట, కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే రోడ్లమీద ప్రయాణం చేయడం ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందని ప్రజలు వాపోతున్నారు.. రహదారి మరమత్తులు చేయించకపోవడం వల్ల రోడ్డు పూర్తిగా దెబ్బతిని ప్రయాణం చేయడం వాహనదారులకు కష్టం గా ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. పెద్ద శంకరంపేట మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొప్పోలు ఉమా సంగమేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారి కావడం ప్రతినిత్యం వివిధ ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు వచ్చి ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమత్తులు చేయాలని కోరుతున్నారు..

# నిరుపేదల ఆరోగ్యానికి అండగా ఎమ్మెల్యే మేఘారెడ్డి..!

జులై నెలలో 29 ఎల్ఓసిలు.

239 సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు.



**అక్షర విజేత: వనపర్తి ప్రతినిధి :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నారు. ఆర్థిక స్తోమత లేక తాము మెరుగైన వైద్యం చేయించుకోలేకపోతున్నామని తనను ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున వారి చికిత్సకు సరిపోయేంత ఎల్ ఓ సి లను మంజూరు చేయించి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జూలై నెల 30 రోజుల్లో రోజుకో చొప్పున 29 ఎల్ఓసి లను మంజూరు చేయించారు.అదేవిధంగా జులై నెలలో రూ. 68 లక్షల 80 వేల విలువగల 239 సీఎంఆర్ఎఫ్ చెక్కులను సైతం ఎమ్మెల్యే మంజూరు చేయించారు.ఈ సందర్భంగా ఆయన రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన కల్వకోలు సత్యం మెరుగైన వైద్యం చేయించుకునేందుకు రూ. 5లక్షలు, ప్రస్తుతం మరో రూ.3 లక్షలు మొత్తం రూ. 8 లక్షల విలువగల ఎల్ ఓ సి లా నీ ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలకతీతంగా తన, మన బేధం లేకుండా ఆపదలో ఉన్నానంటే ఆయన ఆలోచించకుండా అపన్న హస్తము అందిస్తూ వస్తున్నారు ఈ విధంగా ఒక్కో నెలలో రోజుకు ఒకటి, రెండు ఎల్ ఓ సి లను.300 నుంచి 400 సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయిస్తూ నిరుపేదల ఆరోగ్యాభివృద్ధికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎంతో తోడ్పాటును అందిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆకర్షించిన రాధాకృష్ణ వేషధారణ



చిన్ని కృష్ణుని రూపంలో అలరించిన గగన్

రాదా దేవి గా వేషధారణ ఆరాధ్య

**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఎంతో ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా గరిడేపల్లి కి చెందిన నూకల రామిరెడ్డి దంపతులు కుమారుడు నూకల గగన్ కృష్ణుడు వేషంలో అందర్నీ మంత్రముగ్ధులను చేశాడు అదేవిధంగా రాధా దేవిగా నూకల గోపిరెడ్డి కుమార్తె నూకల ఆరాధ్య అలరించారు చిన్ని కృష్ణుడిని పొదిగిన వేషధారణ, కృష్ణుడి చలాకీ తనం, ఆటపాటలతో, చిలిపి చేష్టలు అందరిని ఆకట్టుకున్నాడు.

# ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవో ఎల్ భాస్కర్



**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న ఎల్ భాస్కర్ ఉత్తమ ఎంపీడీవో అవార్డును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ కారే,జెడ్పిసిఓ విజయలక్ష్మి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎంపీడీవో ఉత్తమ అవార్డు అందుకున్నారు.

# మురళీకృష్ణ ఆలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**అక్షరవిజేత, పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల పుణ్యక్షేత్రం పరిసరాల్లోని నాగసానిపల్లి గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ మురళీ కృష్ణ ఆలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మురళీ కృష్ణ దేవాలయంలో ఉదయం అర్చకులు పెమ్మరాజు శ్యామసుందర్ రావు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పరమాత్మ స్వామి వారికి పంచామృతంతో అభిషేకాలు, విశేష ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు ఆలయంలో శ్రీ కృష్ణ పరమాత్ముడిని దర్శించుకొని విశేష పూజలు నిర్వహించి, స్వామివారి అనుగ్రహం పొంది ఆలయ అర్చకులు చే తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మురళీ కృష్ణ బృందం తమతమ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్యాముసుందర్, ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శి నర్సింలు,మాజీ డైరెక్టర్ లు ఇంద్రసేనారెడ్డి, యాబన్న, సాయిబాబా,మహేందర్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజాగౌడ్, బొమ్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో దూదిమెట్ల సోమేశ్ యాదవ్





**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పాపయ్య యాదవ్ నగర్, చెరుకుపల్లి కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ భక్తులతో కిక్కిరిసి పోయాయి. భజనలతో, నృత్య ప్రదర్శనలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో వేదికలు సందడి చేశాయి. చిన్నారులు కృష్ణ, గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.ఈ వేడుకలకు హాజరై భక్తులతో కలసి పూజ కార్యక్రమాల్లో పాలుకొనడం చాలా సొంతోషంగా ఉందన్నారు. భక్తుల ఉత్సాహం చూసి ఆనందం వ్యక్తం చేసిన ఆయన, కృష్ణుని బాల్య లీలలు మనందరికీ ధర్మం, నిజాయితీ, సాత్వికతకు ప్రతీకలని పేర్కొన్నారు.సోమేశ్ యాదవ్ మాట్లాడుతూ "శ్రీకృష్ణుడు ధర్మాన్ని స్థాపించడానికి అవతరించాడు. యువతరం ఆయన బోధనలు ఆచరిస్తే సమాజం సద్గుణాలతో ముందుకు వెళ్తుంది. ఇలాంటి వేడుకలు మన సంస్కృతిని, ఆధ్యాత్మికతను తరతరాలకు చాటుతాయి" అని అన్నారు.శ్రీ కృష్ణని ఆశీస్సులు అందరికి లభించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీసాయి స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు








**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం నార్సింగి శ్రీ సాయి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. చిన్నారులు వేసిన వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. వర్ష ప్రభావం ఎక్కువ ఉండడంతో పాఠశాల యాజమాన్యం గోకుల అష్టమి వేడుకలు నార్సింగి తుల్జాభావాని ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ వేడుకలకు పాపన్నపేట, టేక్మాల్ మండలాల నుండి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు, బ్రేక్ డాన్సులు, మహనీయుల వేషధారణలు అందర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా కృష్ణుడు గోపికలతో కలిసి ఉట్టి పగలగొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం భాస్కర్, నరేష్ ,మహేష్, శివ లు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వర్షం ఎక్కువ ఉన్నప్పటికీ కార్యక్రమాన్ని చేయించిన పాఠశాల యజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్, యాదులు, శ్రావణి, సింధూర, పూజ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణుడు నడిచిన ధర్మ మార్గం సమస్త మానవాళికి ఆదర్శం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలో దుబ్బ శ్రీకృష్ణ దేవాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా విచ్చేసి ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్మసంస్థపన కొరకు శ్రీ మహా విష్ణువు ఒక్కొక్క యుగంలో ఒక్కో అవతారం ఎత్తుతారని ద్వాపర యుగంలో ఎనిమిదో అవతారంగా శ్రీ శ్రీకృష్ణుడు జన్మించాడని ప్రపంచాన్ని ధర్మ మార్గంలో నడిపించడానికి, ధర్మసంస్థపన కొరకు శ్రీ కృష్ణుడు నడిచిన ధర్మామార్గం సమస్త మానవాళికి నిదర్శం అన్నారు. మహాభారతం, భగవత్ గీత మొత్తం శ్రీ కృష్ణుని జీవిత వృతంషామే అన్నారు. ముఖ్యంగా భారతదేశం అంటేనే సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం అని చిన్నారుల దగ్గర నుండి యువతి యువకులు శ్రీ కృష్ణ, గోపిక వేశాధారణలో ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని సంబరంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. నేడు ప్రపంచ దేశాలలో కూడా కృష్ణాష్టమిని పెద్ద ఉత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ధర్మో రక్షతి రక్షిత అంటే ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందని అన్నారు. గోవుని దేవతగా పూజించే హిందువులు హిందువుల ఆరాధ్య దైవం అయినా గోవులని రక్షించాలని ప్రతి హిందూ కుటుంబం గోవులను సంరక్షించుకోవాలని ఇంటికో గోమాతను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు గోవుల సంరక్షణకు కఠినమైన చట్టాలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయాలన్నారు. దేశం ధర్మ మార్గం వైపు నడవడానికి ఆ కృష్ణుడి ఆశీర్వాదం దేశ ప్రజలందరి పై ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు 16 డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక, శ్రీధర్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాగు పరిసర ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్పీ






**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం పెద్దవాగు పరిసర లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ సూచించారు. శనివారం పెద్దవాగును పరిశీలించారు. శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు వాగు ఉధృతంగా ప్రవహిస్తోందన్నారు అత్యవసరం ఉంటే తప్ప ప్రజలు బయటకు వెళ్లొద్దనీ, డయల్ 100 లేదా 8712670551 నంబరులో సంప్రదించాలన్నారు. ఎస్పీ వెంట %ఋూా% రామానుజం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కాగజ్ నగర్లో భారీ వర్షం జనజీవనం స్తంభించింది





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లో శనివారం ఉదయం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీనితో పట్టణంలోని పలు కాలనీలు, ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిల్వడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. వర్షం కొనసాగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ తీగలకు, చెట్ల కిందకు వెళ్లవద్దని అధికారులు సూచించారు.

## పాపన్నపేట-పాతూర్ కాలనీలో ఘనంగా కృష్ణాష్టమి గోపాలకాల్వలు

### హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు – అన్నదానం



**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేట పాతూర్ కాలనీలో శ్రావణ శనివారం కృష్ణాష్టమి–గోపాలకాల్వలు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి కాలనీ వాసులు హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. మధ్యాహ్నం భారీ ఉరేగింపుతో భాజాభజంత్రీల మధ్య పురవీదుల గుండా తిరుగుతూ ఉట్టిలు కొడుతూ గోపాలకాల్వల ఉత్సవాన్ని శోభాయమానంగా కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవంలో పాతూర్ కాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మహిళాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది





రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)








**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మహిళాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం చించల్ పేట్ గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య తో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు గావించారు. వికారాబాద్ జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం నవాబు పేట్ మండలంలోని చించల్ పేట్ గ్రామంలో 15 లక్షలతో అంగన్వాడి భవనం, 20 లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, 20 లక్షలతో పశు వైద్య ఉపకేంద్ర భవనం, 20 లక్షలతో డ్వాక్రా భవనం, 30లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, 20 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనం, 20 లక్షలతో గ్రామపంచాయతీ భవనాలను అతిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో పంచాయత్ రా శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమం చేపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆమె అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వం దోహదం చేస్తుందన్నారు. మహిళలందరిని సంఘాల్లో చేర్పించాలని, సంఘాల్లో ఉన్నవారికి రుణాలు పొందే అవకాశం ఉంటుందని, ఇప్పటికే మహిళా సంఘాలకు 26 వేల కోట్ల అప్పులు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. 800 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలు రుణాలు పొంది మరణించినట్లయితే 2 లక్షల లోన్ బీమా చేయించడం జరుగుతుందని ఆమె తెలిపారు. మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు వస్తున్నాయని ఆమె అన్నారు. 15 సంవత్సరాల వారికి మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పించడం జరుగుతుందని అదేవిధంగా 60 సంవత్సరాలు దాటిన మహిళలకు కూడా సంఘాల్లో చోటు కల్పించడం జరుగుతుందని ఆమె అన్నారు. 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి పేదవాడు సన్న బియ్యంతో భోజనం చేయాలన్న సదుద్దేశంతో సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా రైతులను సన్న వడ్లు పండించేందుకు ప్రోత్సహిస్తూ క్వింటాల్ కు అదనంగా 500 రూపాయల బోనస్ ను కూడా ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఆరోగ్యశ్రీ కింద వైద్యానికి 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని ఆమె అన్నారు ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... చించలపేట గ్రామంలో పెద్ద మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. శాఖ పరమైన ప్రజలకు సేవ చేసేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు అందిపుచ్చుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని ఆయన అన్నారు. గ్రామాల కనీస అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వ నిధులను కేటాయించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డీఓ వాసు చంద్ర, డిఆర్డిఎ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిటిడబ్ల్యుఓ కమలాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి రాజరత్నం, పశుసంవర్ధక శాఖ అధికారి సదానందం, డిడబ్ల్యుఓ కృష్ణ వేణి, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇఇ ఉమేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి లు ఉన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు



శ్రీకృష్ణుని గోపిక వేషాధారణలో ఆలరించిన



చిన్నారులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా కేరెల్లి గ్రామంలోని తమ నివాసంలో శ్రీకృష్ణుని వేషాధరణలో విహాన్, లెహాన్, గోపిక వేషాదరణలో వాణి అలంకరించుకొని చూపరులను మైమరిపించారు. బాలురు శ్రీకృష్ణుని వేషాధరణలో ఉండి పిల్లన గొయ్య పాడుతూ ఆనందంగా జరిపారు.

# బీటెక్, డిగ్రీ అడ్మిషన్ మోసగాళ్ల బృందం రాజు బృందం

**అక్షర విజేత, దుండిగల్ :-** బీటెక్, డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లు ఇప్పిస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. రాజు అనే వ్యక్తి నేతృత్వంలో పనిచేస్తున్న ఒక బృందం, తల్లిదండ్రుల విశ్వాసాన్ని దోపిడీకి వాడుకుంది కుత్బుల్లాపూర్ బాచుపల్లి సాయి అనురాగ్ కాలనీ లో ఐర ఎడ్యుకేషన్ సర్వీస్ పేరుతో ఆఫీస్ ఓపెన్ చేసి బీటెక్ డిగ్రీ అడ్మిషన్లు ఇప్పిస్తామని చెప్పి విద్యార్థుల డాటా కనెక్ట్ చేసి ఒక్కొక్కరి దగ్గర 50 వేల నుండి రెండు లక్షల వరకు సుమారు 150 మంది తల్లిదండ్రుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేసి సుమారు రెండు కోట్ల వరకు టోపి పెట్టి పారిపోయిన రాజు అనే వ్యక్తి. గత నెల 23-07-2025 మొదటి బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయడం జరిగిన మళ్ళీ శనివారం 4-8-2025 నాడు రెండోసారి పిర్యాదు ఇచ్చి ఒత్తిడి చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన బాచుపల్లి పోలీస్లు . నెల కావొస్తున్న ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగలేదని మోసపోయిన బాధితులలో బౌరంపేట్ వాసి సామల మహేందర్ రెడ్డి.విషయం తెలుసుకున్న బిజెపి మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి బాధితులతో బాచుపల్లి పోలీస్ స్టేషన్ వెళ్లి పోలీస్ అధికారులను కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ పిర్యాదు చేసి




సుమారు నెల కావొస్తున్న ఇంతవరకు రాజు గ్యాంగ్ ని అరెస్ట్ చేయలేదు రిమాండ్ చేయలేదు రికవరీ చేయలేదు బాధితులే నిందితుడు ఎక్కడ ఉంటాడు లొకేషన్ అడ్రస్ ఫోన్ నెంబర్ కుటుంబ సభ్యుల వివరాలు కూడా అన్ని తీసుకొచ్చి పోలీసులకు సమర్పించిన అయినా కూడా ఇంతవరకు పోలీస్ వారు వాళ్ళని పట్టుకోలేకపోయారు అడిగితే అరెస్ట్ చేస్తే పైసలు వస్తాయా కూసోని మాట్లాడుదాం అంటున్నా బాచుపల్లి ఎస్సై 20 తారీకు రమ్మనడం జరిగింది పిలిపించి కూర్చోబెట్టి మాట్లాడుదాం అంటున్న ఎస్సై వాడేమైనా సొక్కమైన పనిచేసిండా ఇలాంటి వారిని వెంటనే పట్టుకొచ్చి రిమాండ్ చేసి జైల్లో వేసి వాని ఆస్తులనుండే రికవరీ చేసి నష్టపోయిన బాధితులకు అందజేయాలని పోలీస్ వారిని కోరారు. ఇలాంటి చిల్లర దొంగకొడుకులు మరొకడు చేయకుండా కఠిన శిక్షలు విధించాలని సామాన్యులను ప్రశ్నించాలని ఇప్పటికి నష్టపోయిన వారు వివిధ జిల్లాల వారీగా వికారాబాద్, మెదక్,నర్సాపూర్, జోగిపేట్, హత్నూర, జహీరాబాద్ గ్రామీణ ప్రాంతాల సామాన్య రైతులు కష్టపడి పిల్లలు ఉన్నత చదువులు చదవాలని కార్పొరేట్ విద్యలో అధిక ఫీజులు చెల్లించలేక ఇలాంటి మోసగాళ్లు వారిని నమ్మి మేము తక్కువకు ఇప్పిస్తాం మీకు నచ్చిన కాలేజీలో అని మోసం చేయడం జరిగింది ఇలాంటి వారిని పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసు వారిని బీజేపీ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నారు జరిగింది మోసపోయిన బాధితులలో సామల మహేందర్రెడ్డి,వీరారెడ్డి, రాందాస్, ప్రభాకర్, జయపాల్,భరత్ గౌడ్, అనంతరెడ్డిలు మరో 150 మంది ఉన్నారు, రాజు గ్యాంగ్ ను అరెస్ట్ చేసి బాధితులకు న్యాయం చెయ్యాలని కోరుతున్నారు

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు

### ప్రజా సమస్యలు మంత్రులను అడగడం తప్పా

### బీజేపీ పార్టీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి ల వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని చించల్పేట్ గ్రామంలో శనివారం పర్యటన సందర్భంగా వికారాబాద్ జిల్లాలోని రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని మంత్రులకు వినతి పత్రం ఇచ్చే సందర్భంలో మమ్ములను అరెస్టు చేయడం దారుణమని బిజెపి పార్టీ ఎస్సీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు గాలయ్య ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా మంత్రులకు వినతి పత్రం ఇవ్వడం తప్పా అని ఆయన ప్రశ్నించారు. వికారాబాద్ జిల్లా స్థితి గతులను వివరించడం కోసమే మంత్రులను కలిసి వివరించాలని అనుకున్నామని అన్నారు. వికారాబాద్ జిల్లాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఉన్న రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని అన్నారు. రోడ్ల పరిస్థితి బాగుపడాలని ఉద్దేశంతో మంత్రులను కలవాలని అనుకున్నామని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని అరెస్టు చేయడం సరి కాదని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో లో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# జలదిగ్బంధంలో ఏడుపాయల దుర్గమ్మ ఆలయం







### ఏడుపాయల ఆలయం ముందు నుండి పొంగిపొర్లుతున్న మంజీర

### వనదుర్గా ప్రాజెక్టుపై ఉధృతంగా ప్రవహిస్తు

### పరవళ్లు తొక్కుతున్న మంజీర

### రాజగోపురంలో పూజలందుకుంటున్న దుర్గాదేవి

**అక్షరవిజేత,పాపన్నపేట :** ఎం బాగారెడ్డి సింగూర్ ప్రాజెక్టు నుండి 5 గేట్లద్వార నీటిని విడుదల చేయడంతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవానీ మాత ఆలయం ముందు నుండి, చుట్టూ మంజీరా వరద చేరి ఉధృత స్థాయిలో ఉప్పొంగుతూ ప్రవహిస్తుంది. దీంతో వన దుర్గాదేవి ఆలయం జలదిగ్బంధంలో ఉంది. ఆలయ రాజగోపురం మీదుగా, ప్రధాన ఆలయంలోకి మంజీరా చేరి నీరు ప్రవహిస్తోంది. ఉధృతంగా నీరు వస్తుండడంతో మంజీర పరవళ్లు తొక్కుతుంది. ఘణపురం వనదుర్గా ప్రాజెక్టు పై నుండి మంజీర పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. సింగూర్ డ్యాం మంజీరా బ్యారేజ్ నుండి గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు. దీంతో ఏ క్షణానైనా భారీగా వరద వచ్చే అవకాశం ఉంది. శనివారం ఉదయం మంజీర ప్రవాహం ఉధృతి పెరిగింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వనదుర్గ ఆలయ పరిసర ప్రాంతాల్లోకి ఎవరు వెళ్లకుండా చర్యలు చేపట్టారు.వర్షాలకు ఘనపురం డ్యామ్ పై నుండి ఏడుపాయల్లో మంజీర గలగల పారుతూ పొంగిపొర్లుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రాజెక్టు పై నుండి మంజీరా పరవళ్లు తొక్కుతూ నిజాంసాగర్ వైపు పరుగులిడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆలయం ముందు నుండి ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది.ఎల్లాపూర్ బ్రిడ్జి కింది నుండి మంజీర ఉధృతితో ప్రవహిస్తుంది. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, అడిషనల్ ఎస్పీ, డీఎస్ ప్రసన్నకుమార్, పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఇరిగేషన్ డీఈ, ఇండోమెంట్, సంబంధిత శాఖల అధికారులు పరిశీలించారు. ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మంజీర పరివాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు, రాజకీయ భీష్మ పితామహుడు అటల్ బిహారి వాజ్ పేయి

### అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశం గర్వించదగ్గ నాయకుడు, రాజకీయ భీష్మ పితామహుడు అటల్ బిహారి వాజ్ పేయి గొప్ప రాజనీతి పరుడు అని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. శనివారం అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో వారి చిత్రపటానికి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులుగా, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి భారతరత్న అటల్ జీ దేశం గర్వించదగ్గ నాయకుడని అన్నారు. జాతీయ పున నిర్మాణం కోసం దేశభక్తి పెంపొందించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లొ క్రియాశీలకంగా పనిచేసారన్నారు. రాజకీయంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం దేశ అభివృద్దే లక్ష్యంగా ప్రజా సేవే మార్గంగా ఏర్పాటు చేసిన జన్ సంఘ పార్టీ అధ్యక్షులుగా, తరువాత భారతీయ జనతా పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పార్టీ అధ్యక్షులుగా పని చేసారన్నారు. మొదట రెండు ఎంపీ స్థానాలకె పరిమితం ఉన్న పార్టీని ప్రభుత్వం స్వతహాగా ఏర్పాటు చేసేలాగా కృషి చేసిన గొప్ప రాజనీతి పరుడు అటల్ జీ కొనియాడారు. 3 సార్లు భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి సూపరిపాలన అందించి చరిత్రలో ఎక్కిన నాయకుడని రాజకీయ భీష్మ పితామహుడుగా అటల్ జీ. రాజకీయ పార్టీలకు అతీతంగా అందరు మెచ్చిన నాయకుడని అన్నారు. అటల్ జీ నాయకత్వంలోనే భారతదేశంలో విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనకు బాటలు వేసారన్నారు. ఆర్థిక వ్యవస్థ పటిష్టకు ఆనాడు అటల్ జీ వేసిన పునాది నేడు మూడోవ స్థానంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని, విదేశాంగా విధానంతో సహా అన్ని రంగాలలో గణనియమైన సంస్కరణలు చూసిందన్నారు. పోక్రాన్ -2 అనుపరీక్ష, లాహోర్ డిక్లరేషన్ వంటి దౌత్య కార్యక్రమాల ద్వారా శాంతిని పెంపొందించడం జరిగిందన్నారు. అటల్ జీ సేవలు గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయన జన్మదినం సందర్భంగా సూపరిపాలన దినంగా మనం అధికారికంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వాలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి దేశమే మాకు ప్రధానం అన్న అటల్ జీ వ్యాఖ్యలు రాజకీయ నాయకులను ఎంతగానో ప్రేరేపిస్తాయన్నారు. నేటి యువ తరం, రాజకీయ నాయకులు అందరు అటల్ జీ ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి, అటల్ జి, కలలు కన్నా జాతీయ పున నిర్మాణం కోసం అందరు కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్, మాస్టర్ శంకర్, ప్రభాకర్, కోదూరు నాగరాజు, పుట్టవీరేందర్, హరీష్ రెడ్డి, పంచ రెడ్డి శ్రీధర్, మట్టం పవన్, పవన్ ముందడ, చిరంజీవి, ఇప్పకాయల కిషోర్, లక్కం భూమేష్, మురళి, సుగంధం హరీష్, వెంకట రాములు, నరేష్ గౌడ్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఉన్న గ్రంథాలయాలను ఒక సమాన మార్పు తీసుకువస్తా

### తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల ప్రాజెక్టు నుండి నీళ్లు తీసుకురావడం కోసం కట్టుబడి ఉన్నాం

### పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల ప్రాజెక్టు నీళ్ల కోసం 900 కోట్ల రూపాయల ప్యాకేజీ పనులు వేగవంతం

### ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నుంచి రాష్ట్ర స్థాయి జాతీయస్థాయి ఖ్యాతి గౌరవం పొందిన వారు ఈ జిల్లాలో ఉన్నారన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నా బాధ్యతగా గ్రంథాలయ బిల్డింగ్ కొరకు రెండు కోట్ల 50 లక్షలు మంజూరు చేయించామన్నారు, ఉన్న అన్ని గ్రంథాలయాలకు ఒక సమాన మార్పు తీసుకొస్తామన్నారు తుంగతుర్తి నియోజకవర్గం కి నీళ్లు తీసుకురావడం కోసం కృషి చేస్తున్నామన్నారు.పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్, తుంగతుర్తి నియోజకవర్గానికి దేవాదుల ప్రాజెక్టు నీళ్ల కోసం 90 కోట్ల రూపాయలు ప్యాకేజీ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. జవహర్, నవోదయ విద్యాలయములకు మంజూరు అయిన 50 కోట్లు రాజీవ్ గాంధీ దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద విద్యార్థులకు క్వాలిటీ ఇంగ్లీష్ మీడియం ద్వారా పేద విద్యార్థులకు విద్యను అందిస్తామన్నారు. ఇప్పటివరకు నాగార్జునసాగర్ లో చాలా ఏళ్లుగా విద్యను అందిస్తున్నారు, ఇప్పుడు మన జిల్లాలో కోదాడలో ఈ విద్యను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని కులాలకు కలిపి ఒక వరల్డ్ క్లాస్ ఇంటిగ్రేటెడ్ ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో హుజూర్నగర్,కోదాడ చిలుకు గ్రామంలో, తుంగతుర్తి లో తొండ గ్రామంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎక్కడెక్కడ నీటి వనరులు ఉన్నాయో కృష్ణానది వెంట మూసి నది వెంట పాలేరు వాగు మీద మున్నేరు వాగు మీద ఎక్కడెక్కడ నీటి వనరులు ఉన్నాయో ఇరిగేషన్ శాఖ మంత్రిగా పాత స్కీములను పునర్దిస్తూ కొత్త స్కీములను మంజూరు చేయడం పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు.ఈ మూడున్నర ఏండ్లలో ఈ సూర్యాపేట జిల్లాను సస్యశ్యామలం చేసే విధంగా ముందడుగు వేస్తామన్నారు. ఎస్ ఆర్ ఎస్ పి డిఫెల్టింగ్ డి ఫెడ మేషన్ కార్యక్రమం మొదలు పెడుతున్నట్లు తెలిపారు. సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, మార్కెట్ కమిటీ లో రైతులకు అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించే విధంగా ముందుకు పోతామన్నారు. కాంగ్రెస్ హయాంలో సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా విషయంలో ఎటువంటి పైరవీలు రాజకీయాలు లేకుండా రాష్ట్ర ప్రజలకు మేలు చేస్తామన్నారు. జిల్లాలోని మెడికల్ కాలేజీలను మరింత అభివృద్ధి పరిచే విధంగా ఆడిటోరియం,బస్సులను త్వరలో మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఎం ఒంటరిగానే పోటీ.. దివ్వెల

### ప్రజా సమస్యల పోరుకై ఉద్యమాలు జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య వెల్లడి



**అక్షర విజేత ఎర్రుపాలెం :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య స్పష్టం చేశారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామవాసి కామ్రేడ్ జార్జి టెన్నిషన్ గృహములో గామాస్ జోగయ్య అధ్యక్షతన శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జరగనున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా జడ్పిటిసి, ఎంపిటిసి,గ్రామపంచాయతీ ఎన్నికలలో సిపిఎం సత్తా చాటాలని దృఢ సంకల్పంతో ఒంటరిగానే పోటీ చేయాలని పార్టీ నిర్ణయించిందన్నారు.ఎన్నికలు కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేసిన పార్టీ అభ్యర్థులను పోటీ చేయటానికి సిద్ధంగా ఉంచామన్నారు. ఎన్నికలలో కలిసి వచ్చేవారు ఎవరైనా ఉంటే అప్పుడే ఆలోచిస్తామన్నారు. గతంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించిందని అసహన వ్యక్తం చేశారు.ఆరు గ్యారెంటీల అమలలో ఒకటి, రెండు మినహా పూర్తిగా న్యాయం జరగలేదన్నారు. తుఫాన్ కారణంగా పంట నష్టం పోయిన రైతులను ఆదుకోవాలని వ్యవసాయ అధికారుల చే క్షేత్రస్థాయిలో పంట పరిశీలన చేసి నష్టపరిహాన్ని అంచనా వేసి తగిన పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల కూలిపోయిన ఇండ్లను గుర్తించి మంజూరు చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులైన నిరుపేదలను దగా చేసిందని ధ్వజమెత్తారు.గ్రామాలలో అనేక ప్రజా సమస్యలు పేరుకు పోయి ఉన్నాయని వాటిని తక్షణమే గుర్తించి పరిష్కారం కొరకు మార్గ నిర్దేశం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పోటీ చేస్తున్న అభ్యర్థులు గెలుపు కోసం సహకరించాలని పార్టీ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, గొల్లపూడి కోటేశ్వరరావు,ఆంగోతు వెంకటేశ్వర్లు,నల్లమోతు హనుమంతరావు, సగ్గుర్తి సంజీవరావు,షేక్ నాగుల్ మీర, మేడ గాని తిరుపతిరావు, గోధుమ వెంకటేశ్వరరావు,షేక్ లాల,నాగులవంచ వెంకట్రామయ్య,కన్నెబోయిన శ్రీనివాసరావు, మందడపు ప్రభాకర్ ,గుబ్బారి కృష్ణంరాజు, గౌర్రాజు రాములు, వేముల వెంకటేశ్వరరావు,తాళ్లూరి వెంకటనారాయణ,షేక్ గాలిబ్, దివ్వెల వీరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

# గణప సముద్రం చెరువు కట్టను మత్తడి బ్రిడ్జి ని పరిశీలించిన

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**అక్షర విజేత ,గణపురం:** గణపురం మండలం కేంద్రంలోని అంగడి స్థలాన్ని, చెరువు కట్టను, మత్తడి క్రింద ఉన్న బ్రిడ్జిని పరిశీలించిన భూపాలపల్లి శాసనసభ్యులుగండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ములుగు, జంగాలపల్లి నుండి పరకాల వైపుకు వచ్చే లారీలు అధిక లోడ్ తో రావడం వలన బ్రిడ్జి ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు. లారీలను దారి మళ్లించాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లద్దనీ, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని చెరువు కట్ట ముందు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రజలు విద్యుత్ పోల్ లకు దూరంగా ఉండాలని , అన్నీ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఇరిగేషన్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ కన్నుమూత



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఘనపురం శ్రీనివాస్ అనారోగ్యంతో శనివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, చైర్మన్ గా ఉన్నప్పుడు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఆయన మృతికి పలువురు రాజకీయ నాయకులు, రైతు సంఘాల నేతలు సంతాపం తెలిపారు. అంత్యక్రియలు సాయంత్రం జరిగే అవకాశం ఉంది.

# అందెల్లి బట్టుపల్లి రహదారి మూసివేసి గ్రామస్థుల ఆందోళనల



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం అందెల్లి బట్టుపల్లి రహదారి పూర్తిగా పాడైపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం రహదారిపై ముళ్లకంపలు వేసి రాకపోకలను నిలిపివేశారు. రహదారి మరమ్మతులు తక్షణమే చేపట్టాలని, లేదంటే ధర్నా కొనసాగిస్తామని హెచ్చరించారు. పోలీసులు, అధికారులు గ్రామస్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు.

# సురేష్ ప్రశాంతి దంపతుల వితరణతో అన్నదానం



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ఎర్రుపాలెం మండలం జమలాపురంశ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం అనందాన్ని కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఖమ్మం జిల్లా మధిర పట్నానికి చెందిన కుంటముక్కల సురేష్ ప్రశాంతి దంపతుల ముద్దుల కుమారుడు జ్యోతి రామ్ జన్మదినం సందర్భంగా శనివారం శ్రీవారి సన్నిధానంలో భక్తులకు అన్నదానం గావించారు. దాతలు మాట్లాడుతూ తమ కుమారుని జన్మదిన వేడుకలను శ్రీవారి సన్నిధానంలో జరుపుకొని భక్తులకు అన్నదానం చేయాలని ఆకాంక్షతో అన్నదానం చేయటం జరిగిందన్నారు. అన్నదానం చేసిన దాతలకు సేవాసమితి వారు అభినందనలు తెలిపారు. దాతృత్వంగల దాతలు మా సేవాసమితికి తెలియజేసినట్లయితే మీ పేరుమీద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు బొబ్బ కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి, ఉపాధ్యక్షులు ఇమ్మిడి ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కార్యదర్శి ఎల్ వి నారాయణరెడ్డి, కార్యదర్శి చింతా కిషోర్,కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, కాకుమాను లీలా కృష్ణ,మాజీ ఈవో ఏ కృష్ణమూర్తి,సేవా సమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**అక్షర విజేత మరిపెడ:** - మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి గుండెపూడి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ బస్టాండ్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సృష్టికి ఆధారమైన దేవదేవుడు మనిషి రూపంలో భూలోకానికి అవతరించి, భగవద్గీత రూపంలో మానవాళికి జ్ఞానాన్ని అందించాడనే స్మృతిగా ప్రతి సంవత్సరం జన్మాష్టమిని జరుపుకుంటామని వివరించారు.ఆగస్టు 16 నుండి 20 వరకు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హెూమాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఉట్టి కొట్టు వేడుకలు, స్వామి ఊరేగింపు వంటి విశిష్ట కార్యక్రమాలు గ్రామమంతా భక్తి శోభను నింపనున్నాయి.ఈ వేడుకల్లో కేవలం ఆధ్యాత్మికత మాత్రమే కాదు,ఎంతో జ్ఞానార్థకమైన సందేశాలు కూడా ఉన్నాయని, వాటిని ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థులు, పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడి దివ్య లీలలను స్మరించాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమార్, ఉమేష్,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సెమి రెసిడెన్షియల్స్ గా మార్చాలి








డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమయ్య, టి. లింగారెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్) 15 వ వార్షిక కౌన్సిల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమయ్య అధ్యక్షతన హైదరాబాద్ లోని టి. ఎన్.జి. ఓ భవనంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి హాజరైన కౌన్సిల్ సభ్యులను ఉద్దేశించి సోమయ్య, లింగారెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్నింటిని సెమిరెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చి, విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం, పుష్టికరమైన మధ్యాహ్నబోజనం, సాయంత్రం స్నాక్స్ పాలు ఇచ్చి పాఠశాలలోనే హెూంవర్క్ చేపించిన అనంతరం విద్యార్థులను ఇంటికి పంపే విధానం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కోరారు.అప్పుడు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలు మనుగడ సాగించే అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రధాన స్రవంతి ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తూ, వాటికి బదులు గత ప్రభుత్వం కులాల వారిగా, మతాలవారీగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసినట్లే, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూల్ల పేరిట నూతన పాఠశాలల ఏర్పాటు సరికాదని, ఈ చర్యల ద్వారా సామాజిక, ఆర్థిక అసమానతలు మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు.కావున అంతరాలను పెంచే వివిధ రకాల పాఠశాలలను కాకుండా అందరూ విద్యార్థులు కలసి చదువుకునే ఒకే రకమైన పాఠశాలలు ఏర్పాటు చేసి అందరికీ సమాన అవకాశాలు గల నాణ్యమైన విద్య అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డి .ఎ.లు వెంటనే విడుదల చేయాలని, 01.07.2023 నుండి అమలయ్యే విధంగా పీఆర్సీ 40 శాతం ఫిట్మెంట్ తో అమలు చేయాలని, నెలల తరబడి పెండింగ్ లో ఉంటున్న ఆర్థిక బిల్లులు పెన్షనరీ బెనిఫిట్స్ విడుదల చేయాలని, ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి ఖాళీగా ఉన్న, డిఇఓ, డిప్యూటీ డిఇఓ, ఎంఈఓ, డైట్ లెక్చరర్స్ పోస్టులు వెంటనే భర్తీ చేసి పర్యవేక్షణ వ్యవస్థ పటిష్టం చేయాలని కోరారు. కోర్టు కేసులను అధిగమించి ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ వెంటనే చేపట్టాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు ఇతర ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయాలని, 29 రోజుల సమ్మె కాలానికి వేతనం చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, గురుకుల, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. శ%శీ% తన్, వి. రాజిరెడ్డి, టి. శ్రీశైలం, వి.రేణుక, చావ బాబుదొర, రాష్ట్ర కార్యదర్శులు ఎం.సామ్యూల్, ఎస్.భాస్కర్, జె.రామస్వామి, ఎ.శ్రీనివాస్ రెడ్డి,బి.శ్యామ్, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎం.రఘుశంకర్ రెడ్డి, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి ఎం. ఎన్.కిష్టప్ప, ఆడిట్ కమిటీ కన్వీనర్ పి. ఈశ్వర్ రెడ్డి, సభ్యులు సీహెచ్ వెంకటేశ్వర్లు, బి.సదానందం, అధ్యాపక జ్వాల సంపాదకులు జి.కళావతి, పి.సుదర్శన్ రెడ్డి, అకడమిక్ సెల్ కన్వీనర్ బి.రామకృష్ణ, సభ్యులు ఇప్ప రాంరెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## జిల్లా ఉన్నతాధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



**అక్షర విజేత ఖమ్మం:-** మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉంది.ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.75 అడుగుల మేర ప్రవహిస్తోంది.అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి ముందుగా ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్ల లో ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల ను ఆదేశించిన మంత్రి తుమ్మల.

## తప్పెట్ల వెంకటమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు.!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని తిమ్మాపూర్ గ్రామంలో తప్పెట్ల వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆ విషయంలో స్థానికులు శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే వారి కోరిక మేరకు తన సొంత నిధి నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వి, శంకర్, ఆర్ ,సతీష్ గౌడ్, జి నర్సింలు, బి ,సాయికుమార్ గౌడ్, వై ,లక్ష్మణ్ యాదవ్. మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి



సీపీఎం టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న

**అక్షర విజేత మరిపెడ: -** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని తొమ్మిదవ వార్డులో బీరువాల జగదీషు గల్లీలో ఉన్న రోడ్డు పూర్తిగా కూడా నీటితో ఉండటం వలన, ప్రజల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని సిపిఎం టౌన్ కార్యదర్శి దొంతు సోమన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజార్లో మున్సిపాలిటీ వాళ్లు తట్టేడు మట్టి పోసిన పాపన్న పోలేదని, ఈ బజార్లో రోడ్లు లేదు వీధిలైట్లు లేవు అని తెలిపారు.ఇప్పటికైనా మున్సిపాలిటీ కమిషనర్ స్పందించి, ఈ వార్డులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓర ఉపేంద్ర, ధనలక్ష్మి, దొంతు మమత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులను దూషించిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి - టీజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్



**అక్షర విజేత,కమలాపూర్:** పాత్రికేయ మీడియా, విలేకర్లపై అసభ్యపదజాలం తో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న జంగిలి రాజేష్ అనే వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐ ఈ హరికృష్ణ కి కంప్లైంట్ చేసిన అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ మాట్లాడుతూ సమాజం లో కీలక పాత్ర పోషించే పాత్రికేయ మీడియా విలేకరులను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని ఆయన అన్నారు. నేటి సమాజం లో పాత్రికేయులది కీలకమైన పాత్ర అని పాత్రికేయ మీడియా విలేకరులను దూషిస్తూ అవమానపరుస్తూ సోషల్ మీడియాలో గాని వాట్సాప్ గ్రూపులలో గాని పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలకు అర్హులవుతారని ఆయన అన్నారు. కమలాపూర్ కి చెందిన జంగిలి రాజేష్ అనే వ్యక్తి పాత్రికేయులను , పాత్రికేయ వృత్తిని అవమాన పరుస్తూ విలేకరులకు ఉండే భావ ప్రకటన స్వేచ్ఛ హక్కును భంగం కలిగించే విధంగా అసభ్య పదజాలంతో పాత్రికేయ మిత్రులను జంతువులతో పోలుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ శునకానందం పొందుతున్నాడని అతనిపై పోలీసులు తగు చర్యలు తీసుకుని చట్టపరమైన జర్నలిస్ట్ అట్రాసిటీ కేసు నమోదు చేసి శిక్ష పడేలా చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. విలేకరులని ఏ వ్యక్తి గాని అవమానపరిచే విధంగా మాట్లాడితే ఇకనుండి సహించేది లేదని వారికి చట్ట పరంగా తగు బుద్ధి చెబుతామని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి రైతుల పట్ల చిత్తశుద్ధిలేదు

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియాను పంపిణీ చేయడంలో విఫలం

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కక్ష సాధింపు చర్యలు

బిఅర్ఎస్ పార్టీ శ్రేణులు రాజీవ్ రహదారిపై రైతులతో పెద్ద ఎత్తున ధర్నా

ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

బిఅర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం రాజీవ్ రహదారి రిమ్మనగూడా వద్ద ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతులకు యూరియాను వెంటనే పంపిణీ చేయాలని బిఅర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బిఅర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి రాజీవ్ రహదారిని దిగ్బంధించారు.ధర్నా కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి పాల్గొన్నారు.ఈ ధర్నాతో రాజీవ్ రహదారి పై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రైతే ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన యవుసం బాగుపడినట్లు చరిత్రలో లేదన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి కూడా అలానే ఉందని తెలిపారు. ప్రభుత్వం గజ్వేల్ లో రైల్వే రేక్ పాయింట్ పునరుద్ధరించి రైతులకు యూరియా అందుబాటులో ఉంచి యూరియా కొరత లేకుండా చూడాలి.యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం 4 గంటల నుండి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పాసు బుక్కులతో యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ కేంద్రాల వద్ద లైన్ లో నిలబడిన అధికారులు నో స్టాక్ బోర్డ్ లు పెడుతున్నారని మండిపడ్డారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గజ్వేల్ లో ఉన్నప్పుడు మార్కెట్ యార్డులలో గోడౌన్ లు యూరియా నిల్వ ఉంచి రైల్వే రేక్ రాక్ పాయింట్ ద్వారా యూరియా అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేవంత్ రెడ్డి గజ్వేల్ లోనీ రైల్వే రేక్ పాయింట్ తీసేసారనీ రైతులకు యూరియా అందుబాటులో లేకుండా చేశారని మండిపడ్డారు. పార్లమెంట్ లో కాంగ్రెస్,బీజేపీ ఎంపీలు ఏం చేస్తున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ హయాం లో రైతు కు కావలసిన యూరియా సకాలం లో ఇచ్చామనీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని గజ్వేల్ లోని రైల్వే రేక్ పాయింట్ను వచ్చే వారం రోజులలో పునరుద్ధరించి రైతులకు యూరియా అందుబాటులో ఉంచాలని మల్లన్నసాగర్ కొండపోచమ్మ సాగర్ కాలువల ద్వారా రైతాంగానికి సాగునీరును అందించాలని డిమాండ్ చేశారూ. లేనిపక్షంలో గజ్వేల్ రైల్వే రేక్ పాయింట్ పునరుద్ధరించకపోతే మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగునీరు అందించకపోతే వంటిమామిడి నుండి దుద్దేడ వరకు ఉన్న గ్రామాలలోని రైతాంగాన్ని ప్రజలను పెద్ద ఎత్తున ఏకం చేసి రాజీవ్ రహదారిని స్తంభింప చేస్తాం అని హెచ్చరించారు. రాజీవ్ రహదారిని ఎక్కడికక్కడ దిగ్బంధం చేసి వంటా వార్పు కార్యక్రమం చేస్తామణి కాంగ్రెస్ ప్రభుత్వం మెడల్ వంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజీవ్ రహదారిపై వేల మంది రైతులతో రహదారి దిగ్బంధం చేస్తామనీ కాంగ్రెస్ ప్రభుత్వని హెచ్చరించారు.కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లో నీళ్లు ఉన్న రైతుల పంట పొలాలు ఎండిపోతున్న సకాలంలో సాగునీరుని వదలక రైతుల పంట పొలాలు ఎండిపోతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా నేడు వర్షాలు సమృద్ధి కురిసిన రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేయకుండా రైతుల పంట పొలాలు నాశనం అయిపోతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి చలనం లేదని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం మనోహరాబాద్ నుండి గజ్వేల్ వరకు దాదాపు 650 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గజ్వేల్ కి రైల్వే రేక్ పాయింట్ అందుబాటులో తీసుకువచ్చి రైల్వే ద్వారా వ్యాగన్ల ద్వారా 1300 టన్నుల యూరియాను అందుబాటులో ఉంచి సిద్దిపేట,కామారెడ్డి, నిజామాబాద్,కరీంనగర్, ఆదిలాబాద్ వరంగల్ మెదక్ దక్షిణాది తెలంగాణకు యూరియాను గజ్వేల్ నుండి అందించడం జరిగిందన్నారు. అగ్రికల్చర్ ఆఫీసర్లను యూరియా కోసం నిలదీస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని యూరియా ఇవ్వడం లేదని సమాధానాలు చెప్తున్నారని తెలిపారు. అమలు కానీ హామీలు ఇచ్చి హామీల అమలు చేయడం చేతకాక డైవర్షన్ రాజకీయాలు చేస్తూ ప్రతిపక్ష నేతలపై బురద జల్లుతూ రాజకీయ లబ్ధి పొందుతూ కాలం గడుపుతున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. ఈ ప్రాంతంలో ఉండే 5 లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వక మల్లన్న సార్ కొండపోచమ్మ సాగర్ లో నీళ్లు వదలక జీవో ఇచ్చి రైతులకు నీళ్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అని అన్నారు. రైతుల పక్షాన పోరాటం చేస్తామని కేసులకు భయపడమని రైతుల కోసం ప్రాణాలేస్తామని రైతుల కోసం ప్రజల కోసం బిఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని అండగా ఉంటుందని తెలిపారు.

# ఖమ్మం బిజెపి కార్యాలయంలో వాజపేయి 6వ వర్ధంతి

వాజ్పేయి మాటలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచాయి.

బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.




**అక్షర విజేత ఖమ్మం:-** మాజీ ప్రధాని, దేశ రాజకీయాలలో కవిసహృదయ నేతగా గుర్తింపు పొందిన అటల్ బిహారీ వాజపేయి 6వ వర్ధంతి సందర్భంగా శనివారం ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు వాజపేయి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, వాజపేయి భారత రాజకీయాలను సేవామార్గంలో నడిపించిన మహానేత అని కొనియాడారు. “రాజకీయాలు అధికార సాధనం కాదు, సేవా సాధనమే కావాలి” అని ఆయన చెప్పిన మాటలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచాయని గుర్తుచేశారు. దేశ సమగ్ర అభివృద్ధికి దారితీసిన పొఖ్రాన్ అణు పరీక్షలు, గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారి ప్రాజెక్టులు వాజపేయి దూరదృష్టికి నిదర్శనమని తెలిపారు. వాజపేయి వ్యక్తిత్వం, వాక్చాతుర్యం, కవిత్వం, ప్రజాస్వామ్యానికి ఆయన చూపిన కట్టుబాటు ఆయనను ప్రపంచ నాయకుడిగా నిలబెట్టిందని కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. ఆయన కలల భారత్ సాధనలో బీజేపీ కార్యకర్తలు తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంటేల విద్యాసాగర్, అల్లిక అంజయ్య , వేరేల్లి రాజేష్ ,మేకల నాగేందర్, ఆర్ వి ఎస్ యాదవ్, గడిల నరేష్, వాకదాని రామకృష్ణ , జ్యోతుల యుగంధర్, రుద్రగాని మాధవ్, తోడుపునూరి రవీందర్, శ్రీ రామనేని, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, పాలేపు రాము,బండ్ల రీగన్, కుమిలి శీను, అప్పారావు తదితరులు పాల్గొని వాజపేయి సేవలను స్మరించారు.

## ఇస్కాన్ ఆలయంలో కార్పొరేటర్ కొంటాం దీపిక ప్రత్యేక పూజలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా 150వ వార్డు కార్పొరేటర్ కొంటాం దీపిక సంగీత్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఇస్కాన్ ఆలయాన్ని సందర్శించారు. స్వామి కృష్ణుడిని భక్తి శ్రద్ధలతో పూజించి ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల సందోహంతో నిండిపోయింది. హరిదాసులు గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జిత్తు, ప్రశాంత్ గణేష్, రాహుల్ యాదవ్, నర్సింగ్ తదితరులు కూడా పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు.

## లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం




**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన సంత లక్ష్మి (44) వ్యవసాయ బావిలో పడి మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,దారం ఆదిరెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్,మ్యక లక్ష్మణ్,సంత ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**ఈ నెల 16 నుండి 31 వరకు జిల్లాల్లో సాధారణ నిషేధాజ్ఞలు**

**పోలీస్ కమిషనర్ వెల్లడి**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** శాంతి సామరస్యంతో అన్నివర్గాలవారు సంప్రదాయంగా పండగలను ప్రశాంతంగా జరుపుకునేలా ప్రజలు సహకరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య కోరారు. ఈ నెల 16 నుండి 31 వరకు జిల్లాలో అమలులో ఉంటాయని సిపి తెలిపారు. నగరంలో ప్రజల శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 16 నుండి 31 వరకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలకు, ఎస్.ఐలకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కమిషనర్ పి. సాయి చైతన్య నిషేధాజ్ఞలు విధిస్తూ అధికార ఉత్తర్వులను జారీచేశారునగరంలొ వాహనదారులకు, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్దకాలుష్యం కలగకుండా లౌడ్ స్పీకర్లను ఏర్పాటుచేయరాదని, జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్ ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో కమిటీ సూచనలమేరకు అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుందని తెలిపారు. ప్రార్థనా మందిరాల్లో ప్రజలకు అసౌకర్యం కలిగించేలా పెద్దగా శబ్ద కాలుష్యం నియంత్రణ , ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడంవల్ల దీర్ఘకాలికంగా ప్రజలు అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని సిపి సూచించారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని, అలాగే ఊరేగింపులు, సభలలో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డిజేలు, సౌండ్ సిస్టంలు ఉపయోగించరాదని నిబంధనలను పాటించని వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిపి తెలిపారు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలని సూచించారు. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి, 500 మందికంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీసు కమిషనర్ అనుమతి తీసుకోవాలని తెలిపారు. సార్వజనిక ప్రదేశాల్లో నియమాలు మాల్స్ సినిమా థియేటర్స్, హొటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలని, ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలని సూచించారు. ముందస్తు అనుమతి లేకుండా ప్రజల డ్రోన్ల వినియోగం పై ఆంక్షలు విధించినట్లు తెలిపారు. డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. నకిలీ గల్ఫ్ ఏజెంట్ల నుండి అప్రమత్తంగా ఉండాలని కోరారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, పాస్పోర్టు, వీసా రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ, అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమా చారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయాలని, ఎవరైనా అనుమానస్పదంగా కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. " ఎ " సర్టిఫికెట్ ఉన్న సినిమాల వీక్షణం నిజామాబాద్ జిల్లాలో "ఎ" (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్ ను అనుమతించరాదని సిపి సూచించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు వీదుల్లో ముఖ్యంగా మహిళల, పిల్లల పట్ల అస భ్యకరమైన, వికృత అసభ్యకరమైన ప్రవర్తిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నందున నిషేధించినట్లు తెలిపారు.

## ముంపుకు గురైన చిన్న ఎక్లార గ్రామాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

**పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం అందేలా చర్యలు**

**భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం చిన్న ఎక్లారా గ్రామంలో అకాల వర్షాల వల్ల చెక్ డ్యామ్ కు సంబంధించిన కెనాల్ తెగిపోయి గ్రామం ముంపుకు గురైంది. నీట మునిగిన ప్రాంతాలను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ డ్యామ్ మరియు కెనాల్ పునర్నిర్మించేందుకు అంచనా వ్యయాన్ని రూపొందించాలని అధికారులకు తెలిపారు. అధికారుల బృందం జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక రూపొందించి ఇవ్వాలని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. వర్షాలు తగ్గి పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని, పాడైపోయిన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు వర్షాలు తగ్గేవరకు, ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఎవరు ప్రయాణం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు కు ఉత్తమ ప్రతిభ అవార్డు

**మంత్రి వివేక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్**






**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు కు ఉత్తమ ప్రతిభ అవార్డు-ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మెదక్ లో జరిగిన వేడుకలలో మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జి వివేక్ వెంకటస్వామి, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ల చేతులమీదుగా ప్రిన్సిపల్ నర్సింలు ఉత్తమ అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో రాష్ట్ర కార్మిక ,ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ప్రిన్సిపల్ నర్సింలు అందుకోవడం పట్ల కళాశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఎద్ద చెరువులోకి నీళ్లు రావడానికి కాలువ తీయించిన తాజామాజీ సర్పంచ్ పి, శ్రీనివాస్ గౌడ్!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రరోని పెద్ద చెరువు లోకివచ్చే కొత్త కుంట నుంచి కట్టు కాలువ నీళ్లు వృధాగా వేరే వైపుకు వెళుతున్నాయని శివంపేట గ్రామస్తులు శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే గ్రామస్తుల కోరిక మేరకు స్థానిక మాజీ సర్పంచ్ పాత్రల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జెసిబి తో కట్టు కాలువను తీయించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ రాజి పేటపద్మా వెంకటేష్, వార్డు సభ్యులు వంజరి కొండల్, కొవ్వూరి వెంకటేష్, పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు దొడ్లే అశోక్ ఎర్రబోయిన బలరాం, ముద్దగాళ్ల. రాజు, వెంకటేష్, సాయి, గొండ స్వామి నాగరాజు, శ్రీకాంత్ సాయి రేవంత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయీ 6వ వర్ధంతి ఘన నివాళులు






**అక్షర విజేత, తాండూరు :** భారతరత్న అవార్డు గ్రహీత దివంగత మాజీ ప్రధాని,అటల్ బిహారి వాజ్ పేయి వర్ధంతి వేడుకలను శనివారం ఉదయం 11 గంటలకు స్థలం: గంజ్ (నాగారం నరసింహులు అర్థి దుకాణం)నందు ఇట్టి కార్యక్రమం తాండూరు బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా నాయకులు అటల్ బిహారీ వాజ్ పేయీ చిత్రపటానికి పూలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తాండూరు పట్టణ అధ్యక్షులు నాగరం మల్లేశం మాట్లాడుతూ వాచ్ పేయి మంచి వ్యక్తి మంచి కవి మేధా సంపన్నుడు రాజనీతిలో అపరచానిక్యుడు అని అన్నారు. ప్రధానిగా దేశానికి సమర్థవంతమైన నాయకత్వం అందించిన మహొన్నతమైన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బిఎస్ఎన్ఎల్ మెంబర్ గాజుల శాంత కుమార్ మోత్కుపల్లి చంద్రశేఖర్ పట్టణ ఉపాధ్యక్షులు కందనెల్లి సంగమేశ్వర్ చెదిరి ప్రకాష్ ప్రహ్లాద్ జాదవ్ అంతారం కిరణ్ పట్టణ కార్యదర్శి మంతటి రాజు బిచ్చప్ప రామచంద్ర షాబుద్దీన్ బబ్లు ప్రభాకర్ గౌడ్ పాల్గొని ఘన నివాళులు అర్పించడం జరిగింది.

## రైస్ మిల్లు కాలుష్యంతో ప్రయాణికుల ఇబ్బందులు.

**పొల్యూషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్.**





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ లో ఉన్న రైస్ మిల్లుల నుండి వెలువడుతున్న వ్యర్థాలతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక శ్రీనివాస ఇండస్ట్రీస్ (రైస్ మిల్) వద్ద ప్రధానంగా రోడ్డు పైన ప్రయాణిస్తున్న వారి కళ్ళల్లో వరి పొట్టు రేణువులు పడడంతో ఆ దారిలో ప్రయాణించాలంటేనే విసుగు చెందుతున్నారు. ఇంకా ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నామని, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గణేష్ మండపాలను శాంతియుతంగా నిర్వహించాలి: ఎస్సై మోహన్ రెడ్డి

**గణేష్ మండప నిర్వాహకులతో పోలీసు అధికారుల ప్రత్యేక సమావేశం**

**పోలీస్ నిబంధనలను తప్పకుండా పాటించాలి**








**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా మండల కేంద్రంలో గణేష్ మండపాలు నిర్వాహకులతో, డీజే యజమానులతో ఎస్ఐ మోహన్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ బిచ్కుంద మండలంలో గణేష్ మండపాలను నిర్వహించేవారు శాంతియుతంగా, సామరస్యంగా నిర్వహించాలని సూచించారు. నిర్వాహకులు పోలీసుల అనుమతి తీసుకొని, పోలీసు అధికారుల నిబంధనలు పాటించాలన్నారు. మండపంలో ఇద్దరు వ్యక్తులు తప్పకుండా ఉండాలని తెలిపారు. విద్యుత్ సదుపాయం కొరకు తప్పనిసరిగా విద్యుత్ అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. ఉత్సవాలలో డీజే సౌండ్ ఉపయోగించరాదని, మద్యం సేవించరాదని, ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పోలీసు అధికారులకు సహకరించాలని, కలిసిమెలిసి శాంతియుతంగా ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండప నిర్వాహకులు, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శిగాఅశోక్ సాదుల!!






**అక్షర విజేత, శివంపేట :** భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యాలయంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శిగా అశోక్ సాదుల ను నియమించడం జరిగింది. అశోక్ సాదుల కు నియామక పత్రం అందిస్తూ ఘనంగా సన్మానించారు. అనంతరం మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ అశోక్ సాదుల గతంలో పార్టీలో క్రియాశీలకంగా పని చేశారని, ఇప్పుడు పార్టీ వారిని గుర్తించి పదవి బాధ్యతలు అప్పజెప్పడం జరిగిందని తెలియజేశారు. అనంతరం భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ పదవి బాధ్యతలు అప్పగించిన భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కు మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో సమస్యలపై తనదైన శైలిలో అధికార పార్టీతో పోరాడి ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తానని అశోక్ సాదుల అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పాపగారి పెద్ద రమేష్ గౌడ్, చిన్న రమేష్ గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల భిక్షపతి ,బుచ్చేష్ యాదవ్ , కాజీపేట రాజేందర్, సత్యనారాయణ, నాగరాజు, నారాయణ రెడ్డి, బాల్ రాజ్, అరవింద్, రాములు నాయక్, మహేందర్ గౌడ్, అనిల్, మల్లిక, నర్సారెడ్డి, విట్టల్ నాయక్, బాల మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, దాసు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎంఆర్పిఎస్ సమావేశం



**అక్షర విజేతవాజేడు :** ఎంఆర్పిఎస్ వాజేడు మండల అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ ఆధ్వర్యంలో వాజేడు మండల కేంద్రంలోని శనివారం రోజున వృద్ధులు, వితంతువులు,వికలాంగులతో సమావేశం అయ్యారు.వావిలాల స్వామి మాదిగ వాజేడు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి అధ్యక్షతన నిర్వహించగా ఆ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా ఇన్చార్జి చాతాల రమేష్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు వికలాంగులకు,వృద్ధులకు,వితంతువుల ఆసరా పెన్షన్ల పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలనీ సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్ లో జరగబోయే వృద్ధుల, వితంతువుల,వికలాంగుల బహిరంగ సభకు ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టో హామీ ఇచ్చి తపించు కుంటూదని వికలాంగులకు 6 వేలు,వృద్ధులకు 4 వేలు,వితంతులకు 4 వేలు,ఒంటరి మహిళలకు 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము వెంటనే మంజూరు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై పెన్షన్ దారులతో పెద్ద ఎత్తున ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధపడాల్సి ఉంటుందని ప్రజలకు పిలిపునిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నూతన వికలాంగుల, వితంతు వృద్ధుల నూతన కమిటీలు నిర్మాణం చేయడం జరిగింది.వివెచ్ పిఎచ్ గ్రామ కమిటీ అధ్యక్షురాలు చెన్నం చిలుక,ఉపాధ్యక్షురాలు గౌతమి, వితంతువుల నూతన కమిటీ అధ్యక్షురాలు చెన్నం సమ్మక్క,ఉపాధ్యక్షురాలు చెన్నం నర్సు, ప్రధాన కార్యదర్శి జాడి పార్వతి, వృద్ధుల నూతన కమిటీ అధ్యక్షులు చెన్నం నరసయ్య,ఉపాధ్యక్షులు పెద్దలాలయ్య, ప్రధాన కార్యదర్శి సత్యానందం, కార్యదర్శి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణస్వామి ముదిరాజ్ 131వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ నివాళి







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాద్ నగర మొదటి మేయర్, ముదిరాజ్ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ 131 వ జయంతి కార్యక్రమం శనివారం జూబ్లీ బస్ స్టేషన్ వద్ద ఉన్న వారి విగ్రహం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా హాజరై కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణ స్వామి ముదిరాజ్ మహనీయులని, విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని నమ్మి, అంబేద్కర్ పూలే గార్లను ఆదర్శంగా తీసుకుని వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి కృషి చేశారని, 1921 లోనే హైదరాబాదులో బాలికల పాఠశాలను ఏర్పాటు చేపించారని, ఆయన సమాజ సేవ ద్వారా ప్రజలకు దగ్గరయ్యారని, చట్టసభల ద్వారా ఇంకా ఎక్కువ సేవ చేయొచ్చు అనే ఉద్దేశంతో రాజకీయాలలో అడుగుపెట్టి 1957లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హైదరాబాద్ నగర మొట్టమొదటి మేయర్ గా ఎన్నికయ్యారని, వారి గొప్పదనాన్ని భవిష్యత్తు తరాలకు కూడా తెలియాలనే ఉద్దేశం తో పాఠ్యపుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చారని, ప్రభుత్వంతో మాట్లాడి వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని, కంటోన్మెంట్ నియోజకవర్గంలో ముదిరాజ్ భవన నిర్మాణానికి కూడా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు జంపన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## కందర్ పల్లి ప్రభుత్వ పాఠశాలకు ల్యాప్ టాప్ ల విరాళం

**ప్రతి విద్యార్థి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగాలి అనేది సంస్థ లక్ష్యం**



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని కందరపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్రోమైండ్స్ స్కిల్ క్యాటలిస్ట్ సంస్థ ద్వారా రెండు ల్యాప్టాప్లను విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ త్వరలోనే పాఠశాలలో "ఫ్యూచర్ స్కిల్స్ ల్యాబ్"ను స్థాపించనున్నట్లు తెలిపారు. ఈ ల్యాబ్ ద్వారా విద్యార్థులు 21వ శతాబ్దానికి అవసరమైన నైపుణ్యాలు డిజిటల్ లిటరసీ, కోడింగ్, సృజనాత్మకత ఆలోచన వంటి అంశాలను నేర్చుకునే అవకాశం పొందుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి విద్యార్థి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగాలి అనేది మా ప్రధాన లక్ష్యం అని వారు పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలకు ల్యాప్టాప్ లను బహుమతిగా ఇచ్చినందుకు గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయులు వెంకటేష్, శంకర్ పటేల్, సంజు పటేల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి మేధా విద్యాలయంలో గోకుల కృష్ణయ్య జన్మాష్టమి వేడుకలు

**అత్యంత వైభవంగా చిన్నారుల వేషధారణ**









**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలో శ్రీ సాయి మేధా విద్యాలయంలో గోకుల కృష్ణయ్య జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్ని కృష్ణున్ని ఉయ్యాలలో వేసి టీచర్లు పాటలు పాడుతూ డోలారోహణం చేశారు. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో వేషాదరణ చిన్నారులు ఆనందంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీపడుతూ పెరుగు ఉట్టిని పగలగొట్టారు. దీంతో విద్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు మంజుల రెడ్డి, కల్పన, ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దొంగల ముఠా అరెస్ట్

అరకిలో బంగారం రూ 92,500 నగదు రికవరీ

వివరాలు వెల్లడించిన

జిల్లా ఎస్పీ నరసింహ

డీఎస్పీ ప్రసన్నకుమార్

సిఐ వెంకటయ్య





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లాలో సంచలనం రేపిన బంగారం దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. చోరీకి సంబంధించిన వివరాలను ఇవాళ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. గత నెల జిల్లా కేంద్రంలోని సాయి సంతోషి బంగారం దుకాణంలో రెండున్నర కిలోల బంగారం చోరీ చేసిన ముఠాలో ఇద్దరూ మెంతులను అరెస్టు చేసినట్లు, కొద్ది రోజుల క్రితం ఖమ్మం కు చెందిన యశోద ఏ7 అరెస్టు చేసి నిందితురాలు నుండి 14 తులాల బంగారం రికవరీ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. నిందితురాలను విచారణ చేయగా ఏడుగురు నిందితులు ఈ దొంగతనంలో పాల్గొన్నట్లు నిర్ధారణ అయిందని చెప్పారు. చోరీ కేసులో ఓడిందు తుడిని పశ్చిమబెంగాల్ లోని దక్షిణ ది నాజ్పూర్ జిల్లాలో ఏ4 మాలిక్ మొల్ల, ఖమ్మంలో మరొకరు నిందితుడు ఏ6 అమర్ భట్ ను ను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. వీరి వద్ద నుండి 60 లక్షల విలువ గల అరకిలో బంగారాన్ని 92,500 రూపాయల నగదును స్వాధీనం చేశామని ఆయన వెల్లడించారు. ఈ సీఎంఆర్ఎఫ్ స్కాం నిందితులు గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల దుర్వినియోగానికి పాల్పడిన ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 36 చెక్కులను సంబంధించిన 13 లక్షల 63 వేల రూపాయల నగదు రూ. 9 లక్షల 30 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు వివరాలను ఇవాళ జిల్లా ఎస్పీ కే నరసింహ మీడియాకు వెల్లడించారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ క్యాంప్ ఆఫీస్ లో పనిచేసిన నరేష్, ప్రైవేట్ పిఏలు వీరబాబు, మధుతోపాటు రాంబాబులు కలిసి వివిధ పేర్లతో ఉన్న 44 సీఎంఆర్ ఆఫ్ చెక్కులను వారి అకౌంట్లో డబ్బులు జమ చేయించారని తెలిపారు. ఆ డబ్బులు అందరూ కలిసి పంచుకున్నారని ఆయన తెలిపారు. ఈ కేసులో సహకరించిన కంప్యూటర్ ఆపరేటర్ సందీప్ దగ్గర నుండి డ్రా చేయని ఆరు చెక్కులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సీసీ హరికృష్ణ, ఎస్సై శివతేజ పాల్గొన్నారు.

## కృష్ణుడు, గోపికలు వేషధారణలతో విద్యార్థులు





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికలు వేషధారణలతో అలరించారు గోపికల వేషధారణలతో విద్యార్థులు వుట్టి లాగుతూ చిన్నికృష్ణులు ఉట్టి కొట్టి అలంపజేశారు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి సేవలు వెలకట్టలేనివి!

బీసీ నాయకులు బండారి గంగాధర్.!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్ మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గంలో కామ్రేడ్ మాజీ శాసనసభ్యులు చిలుముల విట్టల్ రెడ్డి 109వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి ,చిలుముల శేష సాయి రెడ్డి ,మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ నాయకులు బీసీ నాయకులు బండారి గంగాధర్ గారు. విట్టల్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామని వారు చేసిన సేవలు మరువలేనియి పేదల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఆ మహనీయుని సేవలు మరువలేనివి వారి యొక్క హయాములో గ్రామ గ్రామాన మూల మూలన ఆయన యొక్క సేవలు నిరుపేదలకు అందించిన గొప్ప మహనీయుడు విట్టల్ రెడ్డి గారు. ఆ మహనీయుని సేవలు గుర్తుచేస్తూ ఆయన యొక్క అడుగుజాడల్లో నడుస్తామని ప్రసంగించడం జరిగింది. జై కామ్రేడ్ జై జై కామ్రేడ్. ఈ కార్యక్రమంలో మురళి యాదవ్, మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్. హబీబ్ ఖాన్. చిరంజీవులు. దొబ్బల రాజు. కుమ్మరి నాగరాజు. తదితరులు పెద్దలు పాల్గొన్నారుజిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు

## శివంపేటలోకృష్ణుడు, గోపికలు వేషధారణలతో చిన్నారులు.!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల పరిధిలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికలు వేషధారణలతో అలరించారు గోపికల వేషధారణలతో విద్యార్థులు వుట్టి లాగుతూ చిన్నికృష్ణులు ఉట్టి కొట్టి అలంపజేశారు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో భాగంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామల్ నాయక్ పుత్రిక డాక్టర్. నాగమణికి బెస్ట్ అసోసియేట్ ప్రొఫెసర్ అవార్డు



**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** 79 వ స్వాతంత్ర దినోత్సవ అవార్డ్స్ ప్రధానోత్సవం సందర్భంగా, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న డాక్టర్ పోరిక నాగమణికి బెస్ట్ అసోసియేట్ అవార్డు ను మంత్రి సీతక్క , కలెక్టర్ దివాకర టీఎస్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం డాక్టర్ నాగమణి మాట్లాడుతూ, ఈ అవార్డును మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, మున్ముందు డిగ్రీ కళాశాలలో విద్యార్థులను మంచి పొజిషన్లోకి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి ముందుంటానని, ఈ అవార్డును అందుకోవడం నాకు ఇంకా బాధ్యత పెరిగిందని, విద్యతోపాటు విద్యార్థులకు మంచి క్రమశిక్షణ, సమాజం పట్ల వ్యవహార శైలి నేర్పిస్తానని అన్నారు. ములుగులో 2002 సంవత్సరంలో గాయనిగా మా నాన్న శ్యామ్ నాయక్ కళాబృందం లో శిక్షణ తో పాటు, ఉన్నత చదువులు చదివి ఆయన చేస్తున్న సమాజాన్ని మేలు కొలిపే కార్యక్రమాలను చూసి ఎంతో నేర్చుకున్నానని మా నాన్న గారైన పోరిక శ్యామల నాయక్ సమాజ సేవకే పరిమితమై ప్రజాసేవలో నిమగ్న మయ్యారనీ వారికి మున్ముందు మంచి గుర్తింపు రావాలన్నారు. నా ఈ యొక్క బహుమతి వారి పుణ్యమేనని, నా భర్త యొక్క సహాయ సహకారములతో నేను ఈ స్థాయికి వచ్చినందుకు గర్వకారణం అని అన్నారు.

# రాజకీయంగా ఎంత ఎత్తుకు ఎదిగిన చందుర్తి మండలాన్ని మరిచిపోను







రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...

చందుర్తి మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలు ప్రారంభం...

హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...

ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన విప్...

**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** రాజకీయంగా ఎంత ఎత్తుకు ఎదిగిన చందుర్తి మండలాన్ని మరిచిపోలేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఇందిరా మహిళా కింద చందుర్తి మండల కేంద్రంలో తులసి గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు మరియు విత్తనాల దుకాణాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలో అర్హులైన 41 మంది లబ్దిదారులకు 14 లక్షల 07 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు ప్రయోజనాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. రైతులకు ఎరువులను ఫ్యాక్స్, ఆగ్రోస్ వంటి కేంద్రాల ద్వారా పంపిణీ చేశామని, ప్రజా ప్రభుత్వంలో ఐకేపీ సెంటర్ కు సంబంధించి మహిళ సంఘాల వారితో కూడా ఎరువుల దుకాణాలు ప్రారంభం చేసుకుంటున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే ప్రభుత్వం అని, ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి, మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు రైతు రుణమాఫీ చేస్తే ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు పంపిణీ చేస్తే ప్రస్తుతం 2 లక్షల పై ఉన్న వారికి కూడా రుణమాఫీ అయ్యేదిని, గత ప్రభుత్వ అసమర్ధత కారణంగా కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రైతుల ప్రయోజనం కోసం 1 లక్ష రూపాయలు నిధులు రైతులకు ఖర్చు చేసామని అన్నారు. గతంలో వడగండ్ల వర్షం పడి పంట నష్టం అయితే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కానీ ప్రజా ప్రభుత్వంలో నష్ట పరిహారం చెల్లించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చర్యల వలన యూరియా కొరత.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వనికి పంపించాల్సిన ఎరువుల వాటా పంపడం లేదని, నరేంద్ర మోడీ కూడా తన మాన్ కి బాత్ లో ఎకరానికి 1 బస్తా వాడాలని చెప్పారు కానీ కింది స్థాయి నాయకులు ఎరువులు ఏవి అంటున్నారని, వాళ్లే కట్టడి చేస్తారు వాళ్లే ఎరువులు ఏవి అని అంటున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అక్కడ ఎరువుల ఇబ్బంది ఉన్న అధిగమించే ప్రయత్నం చేస్తాం అన్నారు. కొందరు రైతులను అడ్డు పెట్టుకొని వ్యక్తిగత మైలేజ్ పెంచుకోవాలని చూస్తున్నారని, రైతుల పేరుతో రాజకీయాలు చేయడం మనుకోవలన్నారు. యూరియా ను కేంద్ర ప్రభుత్వం అనుకున్న దానికంటే తక్కువ సరఫరా చేయడం వల్ల ఇబ్బంది తలెత్తుతుందన్నారు. అయిన అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఏక్కడ ఇబ్బంది లేకుండా చూస్తున్నారని, రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు చందుర్తి మండల అభివృద్ధికి కృషి.. రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసి మన ప్రాంతంలో పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగిందన్నారు. చందుర్తి మోత్కూరావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయని ప్రస్తుతం 7 కోట్ల నిధుల ఉన్నాయని, మరో 10 కోట్లు నిధులు అవసరం ఉందని తెలిపారు. త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభం అవుతున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నానని, కేవలం ఎన్నికలప్పుడే రాజకీయాలు చేయాలి, అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. పది సంవత్సరాలుగా పడావు పడ్డా ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని అన్నారు. మూడు రోజుల క్రితం సాగు నీటి రంగంపై హైదరాబాద్ లో సాగునీటి ప్రాజెక్టులపై సమావేశం ఏర్పాటు చేసి పలు ప్రాజెక్టులపై చర్చిండం జరిగిందన్నారు. ఆశిరెడ్డి పల్లి కొత్త చెరువు, సనుగుల ఎర్ర చెరువు, పటేల్ చెరువులను అనుసంధానం కాల్వతో అనుసంధానం చేశామన్నారు. కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు లాగా ఎర్ర చేరువు పటేల్ చెరువును ప్రాజెక్టులాగా అభివృద్ధి చేసే అవకాశాలు పరిశీలిస్తున్నామన్నారు. తద్వారా చందుర్తి మండలం భూ గర్భ జలాలు పెరిగి రైతులకు సాగు, త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బొజ్జ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి..







ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల, బొప్పాపూర్ లోని అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ...

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...

డిస్టిక్ అడ్మినిస్ట్రేషన్ ఫిల్లింగ్ స్టేషన్ తనిఖీ...

**అక్షర విజేత, ఎల్లారెడ్డిపేట / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** దివ్యాంగుల పెట్రోల్ బంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బై పాస్ రోడ్ లో ఉన్న డిస్టిక్ అడ్మినిస్ట్రేషన్ ఫిల్లింగ్ స్టేషన్ ను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న దివ్యాంగులతో మాట్లాడి, వారికి ఎదురవుతున్న సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెట్రోల్ బంక్ ను మరింత ముందుకు తీసుకొని వెళ్లడానికి టర్నోవర్ పెంచడానికి అన్ని ప్రభుత్వ వాహనాలను ఇక్కడే డీజిల్, పెట్రోల్ పోయించుకోవాలని అందరికీ సూచించాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ను ఆదేశించారు. అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు, వ్యక్తిగత వాహనాలు ఇక్కడ లభించే నాణ్యమైన, డీజిల్ పెట్రోల్ ని తీసుకొని దివ్యాంగులకు ఆర్థిక పునరావాసంలో అందరూ భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే ఇక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి వ్యాపార దృక్పథంతో మరింత ముందుకు వెళ్లడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం తనిఖీ.. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని శనివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీ సాయి మేధా విద్యాలయంలో గోకుల కృష్ణయ్య జన్మాష్టమి వేడుకలు












అత్యంత వైభవంగా చిన్నారుల వేషధారణ

**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలో శ్రీ సాయి మేధా విద్యాలయంలో గోకుల కృష్ణయ్య జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్ని కృష్ణున్ని ఉయ్యాలలో వేసి టీచర్లు పాటలు పాడుతూ డోలారోహణం చేశారు. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో వేషాదరణ చిన్నారులు ఆనందంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీపడుతూ పెరుగు ఉట్టిని పగలగొట్టారు. దీంతో విద్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెరుమాళ్ల వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు మంజుల రెడ్డి, కల్పన, ప్రిన్సిపల్ సజిత, వైస్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడ్డికొట్టు వెనుక బడా స్కెచ్

తాత్కాలింగా ఉంటామంటూ కాళ్ళావేళ్లా

అవసరానికి కాళీ చేయమంటే బెదిరింపులు,

డబ్బుల డిమాండ్

నగరంలో కొంత మంది కేటుగాళ్ల దందా



**అక్షర విజేత ఖమ్మం :** నగరంలో కాళీగా ఉన్న స్థలాలను గుర్తించి కొందరు కేటుగాళ్లు భారీ దందాలకు తెరలేపుతున్నారు. నరగంలో ఖాళీ స్థలాలను ఎంపిక చేసుకొని ముందుగా బడ్డీ కొట్లను ఏర్పాటు చేసుకొని యజమానులు వచ్చినప్పుడు కాళ్లావేళ్లాపడి మీ స్థలం శుభ్రంగా ఉంచుతామని, మీ స్థలానికి కాపలాగా ఉంటామని బ్రతుకుదెరువు, పిల్లల చదవు పేరు చెప్పి చిన్న బడ్డీకొట్టు ఏర్పాటు చేసుకుంటారు. ఆ కాళీ స్థలాల్లో పాన్షాపులు, లాండ్రి షాపులు, చిన్న చిన్న డబ్బాకొట్లు పెట్టుకొని దర్జాగా కాలం వెళ్ళదీస్తున్నారు. ఇలా కాలుపెట్టిన స్థలాల్లో కొంత మంది అసాంఘీక కార్యాకలాపాలకు కూడా పాల్పడుతున్నట్లు సమాచారం. ఇలా కొంతకాలం గడిచాక ఇదే పద్దతిలో మరో చోటా పాగ వేస్తారు. మొదటి దాన్ని ఇతరులకు కిరాయిలకు ఇచ్చి ఇదే వ్యాపారంగా మలుచుకొని అసలు స్థల యజమానులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇదే పరిస్థితి ఖమ్మం నగరంలో పాగావేసిన కొంత మంది మాత్రం స్థలాన్ని కాళీ చేయాటనికి యజమానులకి చుక్కలు చూపిస్తున్నారు. సదరు యజమానికి విషయం తెలిసి లేదా స్థల యజమాని భవన నిర్మాణం చేద్దామన్న సమయంలో అసలు విషయం బైటపడుతుంది. వారు జీవనోపాదికోసం రాలేదని ఆ స్థలం కాళీ చేయాలంటే లక్షల్లో డబ్బులు డిమాండ్ చేస్తుంటారు. లేని పక్షంలో నాన్బెయిలబుల్ కేసులు, ఏట్రాసిటి కేసులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించారని వేదింపుల కేసులు పెడతామని దాడులకు సైతం దిగుతున్నారు. భరించలేక స్థల యజమాని పోలీస్, మున్సిపల్ అధికారులను ఆశ్రయించినా ఫలితం శూన్యం. పోలీస్ వారు సివిల్ కేసు అని మున్సిపల్ అధికారులు అది తమ పరిధిలోకి రాదని పక్కన పెడుతున్నారు. పొరపాటను ఏ అధికారి అయినా న్యాయం చేద్దామని ముందుకు వస్తే వారిపై ఉన్నాతాధికారులకు తప్పుడు సమాచరం ఇచ్చి కంప్లైంట్ చేయటం, కంప్లైంట్ చేసిన కాపీని కలెక్టర్, సియంఓ, గవర్నర్, ఆర్టీఐ అని అందరికి పంపించిన సదరు అధికారులను ఇబ్బందులకు గూరి చేస్తున్నారు. అయినా సర్రై ఏ అధికారిపైన ఏంక్వైరీ నిమిత్తం ముందుకు వస్తే వారిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ సమాచార హక్కు చట్టం, ప్రైవేట్ కేసులు వారు ఇవ్వలేని సమాచారం అడుగుతూ తగిన సమాచారం ఇవ్వలేదని సమాచార కమీషనర్, కోర్టులలో కేసులు వేస్తున్నారు. సంబంధిక అధికారులు చర్యలు చేపట్టి స్థలయజమానులకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

# జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు









## పొంగిపొర్లుతున్న లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో పొంగిపొర్లుతున్న వరదజలాలు ప్రవహించేటప్పుడు ప్రజలు ఎవరూ కూడా రోడ్డు దాటడానికి ప్రయత్నించవద్దని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. రెండు రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఏకధాటిగా కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పోలీస్ కమీషనర్ వర్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని జలల్పూర్ లో గల సైద్ పూర్ రిజర్వాయర్, రుద్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొప్పాపూర్ లో గుండ్ల వాగు ను పొంగి పొర్లుతున్న సందర్భంగా లో లెవెల్ వంతెన పైనుంచి పొంగిపొర్లుతున్న వరద జలాలను పరిశీలించారు. కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్ పరిధిలో భారీవర్షాలకు జలమయమైన లోతట్టు ప్రాంతాలను పరిశీలించి స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ లో లెవెల్ వంతెన పైనుంచి




పొంగిపొర్లుతున్న వరదజలాలు ప్రవహించేటప్పుడు ప్రజలు ఎవరూ కూడా రోడ్డు దాటడానికి ప్రయత్నించవద్దు అని తెలియజేశారు. సమీపంలో లోతట్టు ప్రాంతంలో గల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండల అధికారులను, గ్రామ అధికారులను అప్రమత్తం చేశారు. గ్రామాల్లోని వర్షాల వల్ల కలిగే నష్టాలను ఎప్పటికప్పుడు సమాచారం అందించాల్సిందిగా గ్రామ స్థాయి అధికారులను ఆదేశించారు. మండల ప్రజలు ఎవరు కూడా వాగులు కాలువలు చెరువుల్లోకి చేపలు పట్టేందుకు వెళ్లనీయవద్దని. ఎవరివైనా పాత ఇల్లు కూలిపోయే దశలో ఉంటే అప్రమత్తంగా ఉండి మండల అధికారులకు సమాచారం ఇవ్వవాలని కోరారు. రానున్న రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 సంప్రదించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, రుద్రూర్ సీఐ ఆర్ కృష్ణ, వర్ని ఎస్ఐ యు. మహేష్, రుద్రూర్ ఎస్సై శ్రీ సాయన్న, వర్ని ఎంపీడీవో జి. వెంకటేష్ తదితరులు గలరు.

# ప్రశ్నలను కేసులతో అణచివేయలేరు




స్వేచ్ఛ, భావవ్యక్తీకరణలో భాగంగానే ప్రతి పౌరుడు తన అభిప్రాయాలను వేర్వేరు వేదికల ద్వారా వ్యక్తీకరిస్తుంటాడు. ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఒకప్పుడు గ్రామాల్లో రచ్చబండ, వీధుల్లో చర్చలు, ఆ తర్వాత కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, పత్రికలు వచ్చాయి. వేర్వేరు అంశాలపై తమ అభిమతానికి అనుగుణంగా అభిప్రాయాన్ని బహిర్గతం చేయడం ద్వారా ప్రజలు తమ వాదనలు/ సిద్ధాంతాలు/ అభిప్రాయాలను తెలియజేస్తారు. ఒక్కోసారి ఘటన తీరును బట్టి సోషల్ మీడియాలో స్పందన ఘాటుగానే ఉంటుంది. అంతమాత్రాన కేసు పెట్టేయడానికి వీల్లేదు. ఒక్కోసారి అలాంటి స్పందనలు పాలకుల నిర్ణయాల్లో మార్పుచేర్పులకు దారితీసే ఆస్కారం ఉంటుంది. చాకలి చేసిన వ్యాఖ్య తర్వాత రామాయణ గాథ అనూహ్యమైన మలుపు తిరుగుతుంది. అదేతీరుగా సోషల్ మీడియా పోస్టుల ప్రభావం పాలకుల నిర్ణయాల్లో మార్పులకు దోహదపడుతుంది.

శాస్త్ర సాంకేతికతను పుణికిపుచ్చుకున్నాక సామాజిక మాధ్యమాల్లో అభిప్రాయాలు వెలిబుచ్చడం జోరుగా సాగుతున్నది. రాజకీయాలు జన జీవనంలో భాగమయ్యాయి కాబట్టి, సామాజిక మాధ్యమాల ద్వారానే అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు, జనం కూడా తమ అభిప్రాయాలు, వాటిపై ప్రతిస్పందనలు, వాదనలు, ప్రతివాదనలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఇటీవలి కాలంలో సోషల్ మీడియా పోస్టుల్లోని విషయాలపై స్పందించలేని పరిస్థితుల్లోనో లేక ఆ పోస్టుల్లోని అంశాలను జీర్ణించుకోలేని దుస్థితిలోనో పాలక పెద్దలు అదేపనిగా ఆ పోస్టులు పెట్టిన వాళ్లపై కేసులు నమోదు చేయడం సర్వసాధారణమవుతున్నది.

ఇలా కేసులు పెట్టి జైళ్లకు పంపడం వంటి ఘటనలు ఏకపక్షంగా జరుగుతున్నాయనే విమర్శలూ లేకపోలేదు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు/ వ్యాఖ్యల వ్యవహారానికి సంబంధించిన కేసుల్లో నిందితులకు రిమాండ్ విధించే ముందు అర్నేష్‌కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ కేసులో సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను సదరు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్లు విధిగా అమలు చేయాలి. సోషల్ మీడియాలో పోస్టింగ్‌లపై పోలీసులు నమోదు చేసిన కేసుల్లో అర్నేష్ కుమార్ కేసు తీర్పులోని మార్గదర్శకాలను పాటించకుండానే పలువురు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు నిందితులకు చాలా రొటీన్‌గా రిమాండ్ విధిస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానాలు గుర్తించాయి. అందుకు ఇటీవల ఏపీ హైకోర్టు ఆ రాష్ట్రంలోని మెజిస్ట్రేట్ కోర్టులకు జారీచేసిన సర్క్యులరే నిలువెత్తు నిదర్శనం. స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేయకుండా అణచివేయాలనే పాలక ప్రభువుల ఎత్తుల్లో భాగంగా 'క్రిమినల్ లా' అస్త్రాన్ని సంధిస్తున్నారని సుప్రీంకోర్టు సైతం గుర్తించింది. క్రిమినల్ లాను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఈ ఏడాది మార్చి 28న ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ వర్సెస్ స్టేట్ ఆఫ్ గుజరాత్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పులోని మార్గదర్శకాలపై ఏపీలోని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లకు ఆ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) ఎస్.కమలాకరరెడ్డి సర్క్యులర్ జారీచేయడం గమనార్హం. భావవ్యక్తీకరణను అడ్డుకునేందుకు ప్రభుత్వాలు జరిపే ప్రయత్నాల్లో భాగంగా నమోదయ్యే కేసుల్లో కింది కోర్టులు యాథాలాపంగా రిమాండ్ ఆదేశాలు ఇవ్వడానికి వీల్లేదు. ప్రసంగం, రచన, కళాత్మక వ్యక్తీకరణలకు సంబంధించిన (3 నుంచి 7 ఏండ్లలోపు శిక్షకు వీలున్నవి) వ్యవహారాలపై కేసు నమోదుకు ముందు పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 179(3) ప్రకారం ప్రాథమిక విచారణ జరపాలి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు రిమాండ్ విధించే ముందు అర్నేష్ కుమార్, ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ కేసుల్లో సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలకు దర్యాప్తు అధికారి కట్టుబడి ఉన్నారో, లేదో సదరు మెజిస్ట్రేట్లు తప్పనిసరిగా పరిశీలించాలి.

ఇవేవీ జరుపకుండా నిందితులను ఉన్నపళంగా రిమాండ్‌కు పంపడానికి వీల్లేదు. నిందితుడు ఇదే తరహా నేరాన్ని పునరావృతం చేసే అవకాశం ఉందా, అదివరకే బహుళ నేరాలకు పాల్పడ్డాడా, రిమాండ్‌కు తరలించకపోతే సాక్షులను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నాడా, అసలు సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందా, సాక్ష్యాలను తారుమారు చేస్తాడా.. వంటి అంశాలను మెజిస్ట్రేట్లు పరిశీలించాలి. ఈ నిబంధనలను జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు తు.చ. తప్పకుండా పాటించాలి. ఆ తర్వాతే సోషల్ మీడియా పోస్టుల కేసుల్లోని నిందితులను రిమాండ్‌కు తరలించే అంశంపై చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలి. సుప్రీంకోర్టు ఈ రెండు కేసుల్లో జారీచేసిన మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా అమలు చేయాలని ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ ఆ రాష్ట్రంలోని మెజిస్ట్రేట్లకు జారీచేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ సూచనలు, నిబంధనలను జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు అతిక్రమించినా లేదా ఉల్లంఘించినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సర్క్యులర్‌లో హెచ్చరించారు. శాఖాపరమైన విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

సుప్రీంకోర్టు జారీచేసినవి కాబట్టి ఈ మార్గదర్శకాలు తెలంగాణ రాష్ట్రంలోని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లకూ వర్తిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలో కూడా సోషల్ మీడియా పోస్టులపై కేసులు నమోదు చేయడం ఇటీవలి కాలంలో ఎక్కువైంది. అర్నేష్ కుమార్ కేసులో (2014) సుప్రీంకోర్టు వెలువరించిన కీలక మార్గదర్శకాల ప్రకారం నచ్చని అంశంపై విమర్శ చేశారని చెప్పి ఎడాపెడా కేసులు పెట్టి ఇష్టం లేని వాళ్లను జైళ్లకు పంపడానికి వీల్లేదు. ఏడు సంవత్సరాల కంటే తక్కువ జైలు శిక్షపడే నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులను సాధారణంగా అరెస్టు చేసేయడానికి వీల్లేదు. వాస్తవానికి అర్నే ష్ కుమార్ కేసు భార్యభర్తల మధ్య వరకట్న వేధింపులకు సంబంధించినది. బీహార్‌కు చెం దిన అర్నేష్‌కుమార్‌పై అతని భార్య.. సెక్షన్ 498(ఏ) వరకట్న వేధింపుల కేసు దాఖలు చేసింది. ఈ కేసులో అర్నేష్‌కుమార్ బెయిల్ కోసం సుప్రీంను ఆశ్రయించారు. ఏడేండ్ల కంటే తక్కువ శిక్ష విధించే నేరాల్లో నిందితులను అరెస్ట్ చేయకూడదని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఇలాంటి కేసుల్లోనే ఇలా చెప్పిన సుప్రీంకోర్టు సోషల్ మీడియా పోస్టులపైనా ఇదే తరహాలో స్పందించింది. ఇష్టం వచ్చి న రీతిలో కేసులు నమోదు చేయడానికి వీల్లేదని సీనియర్ జర్నలిస్ట్ ఆర్నాబ్ గోస్వామి కేసులో ఇలాంటి మార్గదర్శకాలనే వెలువరించింది.

ఇటీవల తెలుగు జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై ఏపీ పోలీసులు నమోదు చేసిన కేసులో మెజిస్ట్రేట్ కోర్టు రిమాండ్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. టీవీ కార్యక్రమంలో జరిగిన చర్చలో ఎవరో వ్యక్తం చేసిన అనుచిత అభిప్రాయాన్ని ఆ చర్చలో పాల్గొన్నవారికి లేదా చర్చా కార్యక్రమాన్ని నిర్వహించిన జర్నలిస్టుకు ఆపాదించి పోలీసులు కేసు నమోదు చేయడం చెల్లదని తేల్చిచెప్పడాన్ని పాలక పెద్దలు గుర్తుంచుకోవాలి. ఏపీ రాజధాని అమరావతి ప్రాంత మహిళలపై చర్చలో పాల్గొన్న ఒక వ్యక్తి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పుడు జర్నలిస్ట్ కొమ్మినేని నవ్వారని చెప్పి మెజిస్ట్రేట్ రిమాండ్ ఉత్తర్వులు జారీచేయడం ఏమిటని సుప్రీంకోర్టు నిలదీసింది. అనేక ప్రజాహిత, ప్రభుత్వ వ్యతిరేకఅనుకూల కేసులకు సంబంధించిన అంశాలపై విచారణ జరుగుతుండగా న్యాయమూర్తులు కూడా ఏదో ఒక సందర్భంలో నవ్వుతారని, అంతమాత్రాన ఆ నవ్వును బట్టి కేసు విచారణ విషయంలో జరిగిన తప్పుగా ఆపాదిస్తారా? అని మండిపడింది. ఈ అంశంపై పాలకులు, పోలీసులు తర్జనభర్జన చేయాల్సిన అవసరం ఎంతగానో ఉంది. సోషల్ మీడియా పోస్టులను ఆధారంగా చేసుకొని నచ్చని అభిప్రాయం చెప్పారనే అక్కసుతో కేసులు నమోదు చేయడం, ఆపై రిమాండ్‌కు తరలించడం దేశ అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులకు వ్యతిరేకమని అందరూ గమనించాలి.

# తేనే, మిరియాల పొడిని రోజూ తినండి.. అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు..

తేనే, మిరియాలను మనం తరచూ అనేక ఆహారాల్లో ఉపయోగిస్తుంటాం. మిరియాలను రసం లేదా చారు, ఇతర వంటకాల్లో వేస్తుంటారు. తేనెను కూడా తరచూ ఉపయోగిస్తుంటారు. అయితే మీకు తెలుసా.. ఆయుర్వేద ప్రకారం ఈ రెండింటి కాంబినేషన్ చాలా శక్తివంతమైంది. ఇది అనేక వ్యాధులను తగ్గిస్తుంది. తేనే, మిరియాల పొడి కాంబినేషన్‌ను రోజూ ఉదయం, సాయంత్రం 2 సార్లు 1 టీస్పూన్ చొప్పున తీసుకోవాలని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఒక టీస్పూన్ తేనెలో పావు టీస్పూన్ మిరియాల పొడిని కలపాలి. ఇలా రోజుకు 2 సార్లు తీసుకోవాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కొద్దిగా తేనె, మిరియాల పొడి వేసి బాగా కలిపి ఆ నీళ్లను అయినా తాగవచ్చు. ఇలా తేనే, మిరియాల పొడిని కలిపి రోజూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు.

### సీజనల్ వ్యాధులకు చెక్..

తేనే, మిరియాల పొడి మిశ్రమాన్ని తీసుకుంటే సహజసిద్ధమైన డిమల్సెంట్‌గా పనిచేస్తుంది. ఇది గొంతు సమస్యలను తగ్గిస్తుంది. గొంతులో ఉండే గరగర, నొప్పి, మంట వంటి సమస్యలు తగ్గిపోతాయి. అలాగే ఈ మిశ్రమం ఎక్స్‌పెక్టొరెంట్‌గా కూడా పనిచేస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దీంతో దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. మిరియాల పొడి, తేనె మిశ్రమాన్ని తీసుకుంటే జీర్ణాశయంలో పలు ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ఈ మిశ్రమం ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. అందువల్ల దీన్ని తింటే జీర్ణవ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి.

### బరువు తగ్గేందుకు..

తేనె, మిరియాల పొడి మిశ్రమాన్ని తీసుకుంటే బరువు తగ్గుతారు. ఇందులో పైపరైన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది శరీర మెటబాలిజంను పెంచుతుంది. దీంతో శరీరంలో కొవ్వు కణాలు కరిగిపోతాయి. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు తినడం వల్ల శరీరంలో అధికంగా ఉండే కొవ్వు కరిగిపోతుంది. బరువు తగ్గుతారు. సన్నగా నాజూగ్గా మారుతారు. ఈ మిశ్రమాన్ని తినడం వల్ల మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో పోషకాహార లోపం తగ్గుతుంది. శరీరానికి శక్తి లభిస్తుంది. జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. తేనె, మిరియాల పొడి మిశ్రమంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించి ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. ఈ మిశ్రమంలో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. అందువల్ల వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.



### రోగ నిరోధక వ్యవస్థకు..

తేనె, మిరియాల పొడి మిశ్రమంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ మిశ్రమాన్ని తీసుకుంటే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వ్యాధులు రాకుండా చూస్తుంది. తేనె, మిరియాల పొడి మిశ్రమం మనకు ఆరోగ్యకరమే అయినప్పటికీ కొందరికి ఇది పడదు. అసిడిటీని కలిగించే అవకాశం ఉంటుంది. కనుక అలాంటి వారు ఈ మిశ్రమాన్ని తీసుకోకూడదు. ఇక ఈ మిశ్రమాన్ని మోతాదులోనే తినాలి. అధికంగా తింటే జీర్ణ సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయి. మీకు ఇంకా ఏవైనా సందేహాలు ఉంటే ఆయుర్వేద వైద్యులను సంప్రదించి ఈ మిశ్రమాన్ని తీసుకోవచ్చు.

# రైతులకు వరి పంటపై దిగుబడుల పై అవగాహన కార్యక్రమం.!



## మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో!!

**అక్షర విజేత, శివంపేట :** కృషి విజ్ఞాన కేంద్రం మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన శివంపేటలోని రైతు వేదికలో జీవామృతం,పంచగవ్య,స్టికీ ట్రాప్స్ మరియు వరి పంటలో ప్రధానమైన వ్యాధులు,వాటి లక్షణాలు మరియు వాటి నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పంచగవ్య మరియు జీవామృతం వలన కలిగే లాభాల ద్వారా సేంద్రీయ వ్యవసాయ విధానం పెంపొందించి భూసారాన్ని పెంచుతుంది.సూక్ష్మ జీవుల కార్యాచరణను పెంచి రసాయన ఎరువుల యొక్క వాడకాన్ని తగ్గిస్తుంది.పంట దిగుబడిని రెట్టింపు చేస్తూ పెట్టుబడిని తగ్గిస్తుంది.స్టికీ ట్రాప్స్ (అంటుకునే ఉచ్చులు)పురుగుని ఆకర్షించి వాటిని అందులోని జిగురుకి అంటుకొని చనిపోయేలా చేస్తాయి.ఈ ఉచ్చులు వాడటం వలన పర్యావరణానికి ఎటువంటి హాని కలగదు. అని గ్రామ రైతులకు మల్లారెడ్డి వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు వి.అశ్విని, కె.ఐశ్వర్య, సి. అనూష,టి.ఐశ్వర్య,ఎం. అపర్ణ,ఇ.శ్రావణిలు రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏఓ లావణ్య, మరియు రైతులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శిగా



## బోయిని జగత్ పాల్ నియామకం.

**అక్షర విజేత:చిగురుమామిడి:** తెలంగాణ రాష్ట్ర రెసిడెన్సియల్ గురుకుల పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా విద్యా కార్యదర్శిగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటకు చెందిన బోయిని జగత్ పాల్ ని నియమించారు.శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెసిడెన్సియల్ గురుకుల పాఠశాలల అసోసియేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా పేరెంట్స్ కమిటీని ఎన్నుకున్నారు.కాగా టిఆర్ జిపిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాముల వెంకటేశ్వర్లు సిద్దిపేట జిల్లా విద్యా కమిటీ కార్యదర్శిగా నియామకమైన బోయిని జగత్ పాల్ కు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జగత్ పాల్ మాట్లాడుతూ రాష్ట్ర గురుకులాల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.విద్యార్థులు మాదకద్రవ్యలు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు,ఉన్నత లక్ష్యలతో చదవాలన్నారు.



# ఘనం గా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

**అక్షరవిజేత మామడ:** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు మామడ మండలంలో పలు గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం లో యువకులు ఉట్ల క్రీడను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. మండలం లోని అన్ని గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్ధలతో వేడుకలను జరుపు కున్నారు.

# జిల్లాలో ఎక్కడైనా దొంగతనాలు చేసిన దొంగలను వదలయి డి.ఎస్.పి రఘుచందర్

## దోపిడి దొంగల ముఠాను పట్టుకున్న పోలీసులు



**అక్షరవిజేత, రాయికల్:** రాయికల్ పరిధిలో దోపిడి దొంగల ముఠాను పకడ్బందీగా పథకం ప్రకారం పోలీసుల బృందం వలవేసి పట్టుకొని అరెస్టు చేశారు. దోపిడి దొంగల నుంచి 12 లక్షలరూ:ల విలువ చేసే పన్నెండు తులాల బంగారం, 15 వేల రూ:ల నగదు నిందితులు ఉపయోగించిన ఐ10 కారు, మూడు సెల్ ఫోనులు స్వాధీనం చేసుకున్నామని మీడియా సమావేశంలో డి.ఎస్. పి. రఘుచందర్ తెలిపారు. రాయికల్ పట్టణం మరియు పరిసర గ్రామాలలో గత కొద్ది రోజుల నుండి జరిగిన దొంగతనాలపై రాయికల్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులకు నిందితులకు సంబంధం ఉందని, రాయికల్ తో పాటు జగిత్యాల, మల్యాల, భూపాలపల్లి, భద్రాచలం ప్రాంతాలలో దొంగతనం చేసినట్లు విచారణలో తేలిందన్నారు. నిందితుల వివరాలు వనం రాము (25), దాసరి రవి (28), వనం పాపయ్య (37), జగన్నాథం కృష్ణ (45) ప్రస్తుతం పరారీలో ఉండగా మిగతా ముగ్గురు నిందితులు పోలీస్ కస్టడీలో ఉన్నారని పోలీసులు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఎక్కడైనా దొంగతనాలు చేసినా వారిని వదిలిపెట్టమని పట్టుకొని అరెస్టు చేస్తామన్నారు. ప్రజలు విలువైన బంగారు ఆభరణాలను వెండి వస్తువులను డబ్బులను భద్రంగా భద్రపరచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దొంగలను పట్టుకొనుటకు కీలక పాత్ర పోషించిన జగిత్యాల రూరల్ సి.ఐ. సుధాకర్, రాయికల్ ఎస్సై సి.హెచ్. సుధీర్ రావు, జగిత్యాల ఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, సుమన్ మిగతా పోలీస్ సిబ్బందిని డిఎస్పి రఘుచందర్ అభినందించారు.

# సంపాదకీయం

## ఓటర్ జాబితాల విశ్వసనీయత ఎంత

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్)ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం గత వారాంతంలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)కు రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. అవి: ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలిబీ ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలి. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగుతోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు కొన్ని ఉన్నాయి. అవి అసాధారణమైనవే కాదు, చాలా కలవరం కలిగిస్తున్నవి కూడా. ముందుగా పేర్కొనవలసినది సవరణ ప్రక్రియ పేరు. గతంలో ఓటర్ల జాబితా సవరణను ప్రత్యేక లేదా సంగ్రహ సవరణగా పేర్కొనేవారు. రెండోది సవరణను చేపట్టిన నిర్దిష్ట సమయం: ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. మూడోది టైమ్ షెడ్యూల్: ఈ ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో పూర్తి చేశారు. అభ్యంతరాలు, వాదనలను మరో 30 రోజుల్లో పరిష్కరిస్తారు. నాల్గోది 'సర్' పరిధి: ఇంతకు ముందు ఓటర్ల జాబితా సవరణకు అప్పటికి చివరిసారిగా జరిగిన సవరణను ప్రాతిపదికగా తీసుకునేవారు. అయితే బిహార్ 'సర్'కు 2024ఓటర్ల జాబితాలను ప్రాతిపదికగా తీసుకోలేదు. వాటిని పక్కన పెట్టేశారు. బిహార్‌కు పూర్తిగా సరికొత్త ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ 'సర్' లక్ష్యం, సందేహం లేదు. ఐదోది: ఓటర్ల జాబితా నుంచి పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లను తొలగించేందుకు ఎనలేని ప్రాధాన్యమిస్తూ కొత్త ఓటర్ల పేర్లను చేర్చడంపై మౌనం వహించడం. ఎన్నికల సంఘం అనుసరిస్తున్న ఈ వైఖరి వింతగా ఉన్నది. ఈ ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించినట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించుకున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. జనన మరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సరైన విషయమే. అయితే 18 సంవత్సరాల వయసు వచ్చిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం సముచితం కాదూ? ఇది ఎన్నికల సంఘం విధ్యుక్తధర్మం కాదూ? బిహార్ ముడి జనన రేటు (క్రూడ్ బర్త్ రేట్ %-% ఒక నిర్దిష్ట సంవత్సరంలో ప్రతి 1000 మంది జనాభాకు సంభవించే ప్రత్యేక జననాల సంఖ్యను సూచిస్తుంది. ఇది సంతానోత్పత్తి స్థాయి, జనాభా పెరుగుదలకు ప్రాథమిక సూచన) దృష్ట్యా 2024లో లోక్‌సభ ఎన్నికలు ముగిసిన నాటి నుంచి 18 సంవత్సరాల వయస్సు వచ్చిన యువతీ యువకులు లక్షల సంఖ్యలో ఉంటారు. ఇది సందేహాతీతమైన వాస్తవం. మరి ఈ కొత్త వయోజనుల పేర్లను కొత్త జాబితాలో చేర్చారా? ఈసీఐ ప్రతిస్పందించలేదు. కారణమేమిటి? ఎవరికీ తెలియదు. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఈసీఐ ఎలా వచ్చింది? ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారా? సంబంధిత వ్యక్తులు తాము శాశ్వతంగా బిహార్ నుంచి వెలుపలి ప్రదేశాలకు వలసపోయామని తమకు తామే అంగీకరించారా? సదరు 36 లక్షల మంది ఎక్కడ ఉన్నారో తెలుసుకోవడానికి ప్రయత్నించిందా? 'సాధారణంగా స్థానికుడు' అన్న భావన ప్రామాణికతకు న్యాయపరమైన వ్యాఖ్యానాన్ని త్రోసిపుచ్చి దానికి ప్రత్యామ్నాయంగా 'శాశ్వతంగా వలసపోయినవాడు' అన్న భావనను ఈసీఐ ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టింది? ఏ ఒక్కరికీ తెలియదు. 'సర్' కార్యక్రమానికి విశ్వసనీయత లేదు, పారదర్శకత లోపించింది, సమర్థించే సాక్ష్యాధారాలు, సహేతుకమైన నిర్ణయాలు కొరవడ్డాయి. అసలు ఈ ప్రత్యేక సమగ్ర సవరణను ముందస్తు భావనలతో చేపట్టినట్టు కనిపిస్తోంది. వాటిని నిరూపించేందుకే ఆ కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నట్టుగా ఉన్నది. జాతి జనాభా ఏటా 0.89 శాతం చొప్పున పెరుగుతున్న దేశంలో ఓటర్ల జాబితా సవరణ ఏ విధంగా చేసినా ఓటర్ల సంఖ్య విధిగా పెరుగుతుంది. అయితే భారత ఎన్నికల సంఘం బిహార్‌లో చేపట్టిన 'సర్' కార్యక్రమం అందుకు పూర్తి విరుద్ధమైన ఫలితాలనే చూపిస్తోంది! 'సర్' అసలు ఉద్దేశం సంఖ్యానేక ప్రజల ఓటు హక్కును రద్దు చేయడమే. ఈ కారణంగానే తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటు వేసేందుకు అనుమతి ఉండదేమోనని ఎంతో మంది బిహారీలు సహేతుకంగానే శంకిస్తున్నారు. 'సర్'ను ఇతర రాష్ట్రాలలో కూడా చేపడతారని తెలుస్తోంది. బిహార్‌లో ఆ ప్రక్రియ ఫలితాల ఆధారంగా చూస్తే కోట్లాది ప్రజల ఓటుహక్కు రద్దయ్యే అవకాశమున్నది. కర్ణాటకలో ఓటర్ల జాబితాకు సంబంధించి బహిర్గతమైన మరొక వాస్తవం ప్రజాస్వామ్యవాదులను అమితంగా జడిపిస్తోంది. ఆ రాష్ట్రంలోని 28 పార్లమెంటరీ నియోజకవర్గాలలో బెంగళూరు సెంట్రల్ ఒకటి. ఆ లోక్‌సభా నియోజకవర్గంలో ఎనిమిది శాసనసభా నియోజకవర్గాలు ఉన్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో బెంగళూరు సెంట్రల్ ఫలితాలు చూద్దాం. అందులోని ఎనిమిది శాసనసభా నియోజకవర్గాలలో ఒకటైన మహదేవపుర విషయాన్ని కాసేపు పక్కన పెడదాం. కాంగ్రెస్ అభ్యర్థి నాలుగు అసెంబ్లీ, బీజేపీ అభ్యర్థి మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలోను ఆధిక్యతలో ఉన్నారు. ఈ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో నికర ఆధిక్యత 82,178 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థికి అనుకూలంగా ఉన్నది.

# పారదర్శకతకు 'సుప్రీం' పట్టం



ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ప్రత్యామ్నాయం ఏమీ ఉండదని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)కి సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతోనైనా అర్థమై ఉండాలి. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఆ సంఘం ఆదరా బాదరాగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఓటర్ల జాబితా సవరణ మొదలెట్టింది. ఎందరు ఎన్ని అభ్యంతరాలు చెబుతున్నా బేఖాతరు చేసింది. అసలు ఈ సవరణ తీరే వేరు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్లను నమోదు చేసుకోవటం, జాబితాలో అప్పటికే ఉన్నవారిని సరిపోల్చుకోవటం, చిరునామాలో లేనివారిని తొలగించటం సాగిపోయేది. కానీ ఇప్పుడు ఆఖరుసారి ఓటర్ల జాబితా పూర్తి స్థాయి సవరణ జరిగిన 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, ఆ తర్వాత జాబితాల్లోకి ఎక్కినవారిని ఈసీ సంశయ ఓటర్లుగా పరిగణిస్తోంది. వారినుంచి రకరకాల ధ్రువపత్రాలు అడుగుతోంది. ఇవన్నీ 1955 నాటి జాతీయ పౌరసత్వ చిట్టా (ఎన్ఆర్‌సీ)లో నిర్దేశించిన పత్రాలు. సారాంశంలో ఈ ఓటర్లంతా ముందుగా దేశ పౌరులమని నిరూపించుకోవాలి. తమ పుట్టుకకు సంబంధించిన ధ్రువీకరణ పత్రా లతోపాటు తల్లిదండ్రుల జనన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి. ఆధార్, గతంలో ఈసీయే జారీచేసిన ఓటరు గుర్తింపు కార్డు కూడా పనికిరాదట. పనికొచ్చే పత్రాల్లో పాస్‌పోర్టు ఉంది. కానీ ఆ పాస్‌పోర్టు సాధించటానికి పౌరులు ఆధార్ కార్డే చూపుతారని ఈసీ మరిచింది. ఒకపక్కఆందోళనలు సాగుతుండగానే సాగిన ఈ 'సర్' ప్రక్రియ తర్వాత ప్రకటించిన ఓటర్ల జాబితా ముసాయిదాలో ఏకంగా 65 లక్షలమంది పేర్లు గల్లంతయ్యాయి. 22 లక్షలమంది మరణించారని తేలిందని, రెండు చోట్ల ఓటుహక్కున్నవారు 7 లక్షల మంది కాగా, వలసపోవటం వల్లనో, ఇతర కారణాల వల్లనో 35 లక్షలమంది జాడలేదని అంటున్నది. అలాంటివారి పేర్లు తొలగించామని చెబుతోంది. నోటీసులిచ్చి, వాదనలు విని తొలగించామంటోంది. నిరుడు జూలై నుంచి డిసెంబర్ వరకూ ఓటర్ల జాబితాలను సరిచూసి, అవసరమైన సవరణలు చేసి ఈ ఏడాది జనవరిలో ఈసీ తుది జాబితా ప్రకటించింది. అందులో 7.90 కోట్లమంది ఓటర్లుండగా, తాజా ముసా యిదాలో 7.24 కోట్లమంది పేర్లున్నాయి. ఈ ఆర్నెల్లలో 22 లక్షల మరణాలు, మరో 35 లక్షల మంది వలసలు లేదా ఆచూకీ లేకపోవటం మాయాజాలం అనిపించటం లేదా? పైగా ఈసారి కేవలం నెల్లాళ్ల వ్యవధిలో... అంటే జూన్ 24న మొదలై జూలై 25 వరకే ఈ ప్రక్రియ సాగింది. ఇంత తక్కువ వ్యవధిలో ఇన్ని కోట్లమంది అర్హతల్ని తేల్చిపారేయటం ఎలా సాధ్యమైందన్న సంశయాలు చాలామందికొచ్చాయి. ఈ విషయంలో నిందలు పడుతున్నా ఈసీ గంభీర వదనంతో 'మీ దగ్గర ఆధారాలున్నాయా?' అని ఎదురు ప్రశ్నించటం మరిన్ని సంశయాలకు దారి తీసింది. ఇది ఈసీకీ, ఆరోపణలు చేస్తున్న నేతలకూ మధ్య పంచాయతీ కాదు. ఆ ఆరోపణలు అవాస్తమని రుజువు చేస్తే ఈసీ విశ్వసనీయతే పెరుగుతుంది. లేనట్టయితే విపక్షాలు చేసే 'ఓట్ చోరీ' ఆరోపణను జనం నమ్ముతారు. సుప్రీంకోర్టు గురువారం చెప్పింది కూడా ఇదే! తొలగించినవారి పేర్ల ఎదురుగా కారణమేమిటో పేర్కొంటూ జాబితా విడుదల చేయాలనీ, పేరు లేదా ఓటర్ క్రమ సంఖ్య టైప్ చేయగానే వివరాలు కనబడేలా ఆ జాబితా ఉండాలనీ ధర్మాసనం ఆదే శించింది. నిజానికి 'ఓట్ చోరీ' ఆరోపణ రాకముందు అలాంటి సదుపాయం ఉంది. అటు తర్వాత మాయమైందంటే ఏమనుకోవాలి? ఈ వివరాలతో పార్టీలకు జాబితా అందించామన్న ఈసీ వాదనలో పస లేదు. ఓటుహక్కు కోల్పోయినవారు కారణం తెలుసుకోవటానికి పార్టీల చుట్టూ తిరగాలా? జాబితా వెల్లడైతే ఓటర్ల గోప్యత హక్కుకు విఘాతం కలుగుతుందన్న సాకు అర్థరహితం. చనిపోయినవారి, ఆచూకీ లేనివారి హక్కులకై ఈసీకి ఎందుకంత తాపత్రయం? 'సర్' వల్ల ఎలాంటి పర్యవసానాలుంటాయో ఆ సంస్థకు అర్థమైనట్టు లేదు. బిహార్‌లోని 40 లోక్‌సభ స్థానాల్లో ఒక మీడియా సంస్థ తాజా ముసాయిదా ఆధారంగా విశ్లేషించగా దిగ్భ్రాంతి కరమైన అంశాలు వెల్లడయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 24 చోట్ల నెగ్గినవారి మెజారిటీ కన్నా ఇప్పుడు తొలగించిన ఓటర్ల సంఖ్య అధికం! ఉదాహరణకు బెగుసరాయ్‌లో విజేత మెజారిటీ 81,480. కానీ అక్కడ తొలగించిన ఓటర్లు 1,23,178 మంది. షోహర్ స్థానంలో తొలగించిన వారు 1,09,723 అయితే, ఆ ఎన్నికల్లో విజేత మెజారిటీ 29,143! ఏ ఎన్నికల్లోనైనా అధిక ధరలు, నిరుద్యోగం వంటివి చర్చకొస్తాయి. ఈసీ నిర్వాకంతో రాగల బిహార్ ఎన్నికల్లో ఓటర్ల జాబితా తిరకాసే ప్రధాన అంశం కాబోతోంది. ఇది ఎన్డీయే కూటమికి మంచి పరిణామమైతే కాదు.ఓటర్ల జాబితాలో పేరు తొలగించటమంటే పోటీ చేయటానికిగల హక్కును నిరాకరించటం కూడా. ఇది బిహార్‌తో ఆగదు. ఎన్నికలు జరగనున్న కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళ నాడులకు కూడా విస్తరిస్తుంది. ఇంత అస్తవ్యస్తంగా, ఇంత గోప్యంగా ఉండే ప్రక్రియ ద్వారా ఇంతకూ ఈసీ సాధించదల్చుకున్నదేమిటి?

# కాంగ్రెస్‌కు ఇక కాలం చెల్లినట్టే



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నయవంచనకు గురిచేస్తున్నది. ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏ రోజూ బీసీలకు పెద్దపీట వేయకపోవడమే అందుకు నిదర్శనం. 42 శాతం రిజర్వేషన్ కోర్టులో నిలవదని తెలిసీ ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ అమలుచేస్తామని ప్రకటించటం విడ్డూరం. జస్టిస్ ఈశ్వరయ్య చెప్పినట్టు తమిళనాడు తరహాలో రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ ద్వారా రక్షణ కల్పించినప్పుడే 42 శాతం రిజర్వేషన్ అమలుకు ఆస్కారం ఉంటుంది. బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్ల పెంపును ఎన్నికలు జరిగిన తర్వాత, చట్టబద్ధత పూర్తయిన తర్వాత కూడా నిలిపివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ తరహాలో పావులు కదుపుతున్నట్టుగా అర్థమవుతున్నది. బీసీలపై ఎన్ని కుట్రలు చేసినా వాటిని ఛేదించేందుకు బీసీ ప్రజలు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలి. ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా వేరే పార్టీలపై నిందలు వేసేందుకు ప్రయత్నం చేస్తే బీసీల చేతిలో కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లే రోజులు దగ్గరలోనే ఉంటాయి. ఈ విషయాన్ని పార్టీ నాయకులు గుర్తెరిగితే మంచిది.

**బాస్ హనుమంతు నాయుడు,(జోగులాంబ గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి**

### నా తెలంగాణ.. ఆలోచించు!

తెలంగాణకు రావాల్సిన గోదావరి, కృష్ణా నీళ్లను దోచుకెళ్లేందుకు ఢిల్లీలో ఉన్న బీజేపీ అండతో ఏపీ ప్రభుత్వం బనకచర్ల పేరుతో కుట్రలు చేస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎం పీలు ఆ కుట్రలను అడ్డుకునేందుకు ఒక్క ప్రయత్నమైనా చేశారా? అంటే లేనే లేదు. అస లు ఏపీ బనకచర్ల కట్టడం లేదంటూ అబద్ధాలు చెబుతూ తెలంగాణకు అన్యాయం తలపెడుతున్నారు. మన హక్కులను కాపాడాల్సిన వారు దోపిడీకి వంతపాడుతుండటం శోచనీయం. గతంలో బీఆర్ఎస్ ఎంపీలు తెలంగాణే శ్వాసగా కొట్లాడారు. మన హక్కుల కోసం, మనకు రావాల్సిన నిధుల కోసం పార్లమెంట్ సాక్షిగా రాజీలేని పోరాటం చేశారు. కానీ, నేడు కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎవరి ప్రయోజనం కోసం పదవులను వాడుకుంటున్నారో అంతుచిక్కడం లేదు. ఈ రెండు జాతీయ పార్టీలు.. నువ్వు నాకు రక్ష.. నేను నీకు రక్ష అన్నట్టుగా చెట్టపట్టాలేసుకుని ఒకరినొకరు కాపాడుకుంటూ కాలం గడుపుతున్నాయి తప్ప, ఓట్లేసి ఢిల్లీకి పంపిన మన గురించి, మన కష్టాలు తీర్చే మార్గాల గురించి మాత్రం ఆలోచించడం లేదు. తెలంగాణ హక్కులను పదేండ్లు కాపాడింది, హక్కుల సాధన కోసం పోరాడిందెవరు? ఇప్పుడు మన హక్కులను పరాయి రాష్ట్రాల పాదాల దగ్గర తాకట్టు పెడుతున్నదెవరు? మన హక్కులు మనకు దక్కాలంటే మన గొంతును ఢిల్లీలో బలంగా వినిపించేదెవరో ఇకనైనా తెలుసుకోవాలి.

**నాయిని అనురాగ్‌రెడ్డి**

### తెలంగాణ రక్షణ అందరి బాధ్యత

తెలంగాణ అంటేనే ఉద్యమానికి కేరాఫ్ అడ్రస్. అరువై ఏండ్ల అవమానాలను భరించిన ఈ గడ్డ ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించుకున్నది. కానీ, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పాదాల చెంత తాకట్టు పెడుతున్నాడు. ఇంతటి దుస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని ఏ తెలంగాణ పౌరుడూ ఊహించలేదు. సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి దిశగా పయనించాలని ప్రజలు కోరుకున్నారు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా గద్దెనెక్కిందో లేదో తెలంగాణ అభివృద్ధి కుంటుపడింది. అందుకే, యావత్ తెలంగాణ ప్రజా మరో ఉద్యమం చేసేందుకు నడుం బిగుస్తున్నది. కృష్ణార్జునులైన కేటీఆర్, హరీశ్‌లు ఇప్పటికే తెలంగాణకు కమాండర్లుగా నిలుస్తున్నారు. ప్రభుత్వ కుట్రలను, కుయుక్తులను ఎప్పటికప్పుడు విచ్ఛిన్నం చేస్తూనే, ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తిచూపుతూ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. ఈ ఇద్దరు నాయకులకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తెలంగాణను రక్షించే బాధ్యత మనందరిది.

**నరేశ్ మైనాల, (కేటీఆర్ సేన, వరంగల్ జిల్లా అధ్యక్షుడు)**

### బహుజన బతుకమ్మ సమాలోచనకు ఆహ్వానం

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పతాకగా 2010 బాటలో బతుకమ్మగా ప్రారంభమైన 'బహుజన బతుకమ్మ' నవ తెలంగాణ నిర్మాణం లక్ష్యంగా సాగి 2025, ఆగస్టు 17 నాటికి 15 ఏండ్లు పూర్తిచేసుకున్నది. 'ప్రకృతి రక్షణే ప్రజల రక్షణ–ప్రకృతి విధ్వంసమే ప్రజలపై యుద్ధం' అనే అంశంపై బహుజన బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, ప్రజాస్వామిక వాదులు, శ్రేయోభిలాషులందరు హాజరుకానున్నారు. బాగ్‌లింగంపల్లి అరుణోదయ కార్యాలయం ముందుగల హాలులో ఆగస్టు 17, ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుంచి జరిగే ఈ సమాలోచనల సమావేశానికి సకాలంలో వచ్చి నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఇవ్వవలసిందిగా అందరినీ ఆహ్వానిస్తున్నాం.

# భారతదేశ సుపరిపాలన ప్రదాత వాజపేయ



భారతదేశ రాజకీయాలలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించిన వ్యక్తిగా పార్టీలకు అతీతంగా ప్రశంసించే, అతి తక్కువ వ్యక్తులలో మాజీ ప్రధాని వాజ్‌పేయి ముందు వరుసలో ఉంటారు. దేశ ప్రధానుల్లో ఈయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అత్యుత్తమ ప్రధానుల్లో ఒకరిగా ఆయన గుర్తింపు పొందారు. భారతదేశానికి సుపరిపాలన, పరిపాలనలో ఖచ్చితత్వం, జవాబుదారితనాన్ని, ఈ గవర్నెన్స్ విధానాన్ని, ప్రజలకు పరిచయం చేసిన నిస్వార్థ రాజకీయ నాయకుడు.

**సినిమాల్లో వివిధ జానర్లు..**

విద్యార్థి దశ నుంచే హిందుత్వం, భారతీయ సాంప్రదాయాల పట్ల అపార గౌరవం ఉన్న ఆయన 12 ఏళ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్ భావాలకు ఆకర్షితుడయ్యి బీజేపీకి పూర్వం ఉన్న భారతీయ జనసంఘ్‌లో గణనీయమైన, బహుముఖ పాత్ర పోషించారు. తన వాక్చాతుర్యంతో పార్టీ విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో సఫలీకృతుడయ్యాడు. అంతేకాక, సమగ్ర మానవతావాదం, సాంస్కృతిక జాతీయవాదంతో సహా, జనసంఘ్ విధానాలు, భావజాలాన్ని వాగ్ధాటితో సమర్థించారు.

ఈ తీర్పు కోదండరాం రాజకీయ జీవితానికి ఎదురుదెబ్బ!

జనతా ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర

భారత దేశంలో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీ సమయంలో ఈయన ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించకపోయినా, ఆయన సామర్థ్యం తెలిసిన ప్రభుత్వం ఆయనను జైలులో నిర్బంధించింది. ఆయన మితవాదైనప్పటికీ బలమైన ప్రత్యర్థిగా చూశారు. ఎమర్జెన్సీని రద్దు చేసిన తర్వాత, ప్రతిపక్ష పార్టీలన్నింటినీ ఏకం చేసి మురార్జీ దేశాయ్ గారి నేతృత్వంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే అన్ని పార్టీలను కలిపి జనతా పార్టీని ఏర్పాటు చేయడంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. సానుకూల జాతీయవాద భావజాలం ప్రభావంతో భారతీయ జనతాపార్టీ 1995లో బలమైన పార్టీగా అవతరించింది. 1996 సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభలో అత్యధిక స్థానాలు గెలుచుకుంది. వాజపేయి భారత 10వ ప్రధానమంత్రి అయ్యారు. వాజపేయి 1996 నుండి 2004 ల మధ్య మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.

చేప పిల్లల పంపిణీ జరిగేనా?

ప్రధానమంత్రిగా వ్యూహాత్మక చర్యలతో..

ఈయన ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కాలంలో రవాణా సౌకర్యాల ప్రాధాన్యతను గుర్తించి ప్రధాన నగరాలను అనుసంధానించే గోల్డెన్ క్వాడ్రిలేటరల్ హైవే ప్రాజెక్టును, గ్రామీణ రోడ్లను మెరుగుపరిచే ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనను ప్రారంభించారు. అలాగే, సమాచార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చారు. ఎందుకంటే, ప్రభుత్వ రంగంలోనే ఉన్న టెలికామ్ రంగాన్ని ప్రైవేట్ కంపెనీలకు చెందిన వ్యక్తులకు కూడా అనుమతి ఇవ్వడం ద్వారా నేడు కాల్ రేట్లు తగ్గాయి. ఇవాళ ప్రపంచంలో అత్యధికంగా డిజిటల్ మీడియాని వాడే వ్యక్తులు భారతదేశంలో ఉన్నారంటే అది ఆయన వేసిన బీజమే.. ముఖ్యంగా ఈయన విదేశాంగ విధానం ముఖ్యమైనది. ఎందుకంటే, అది ఆచరణాత్మకతను ధైర్యమైన వ్యూహాత్మక చర్యలతో భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత ప్రముఖంగా నిలిపింది. 1974లో తొలిసారిగా 'ప్రోఖ్రాన్-%×%' అణుపరీక్ష జరిపిన భారతదేశం, మళ్లీ 24 సంవత్సరాల తరువాత, 1998 మే నెలలో భారతదేశం రాజస్థాన్‌లోని ఎడారిలో ఐదు భూగర్భ అణు పరీక్షలను నిర్వహించింది. ఈ పరీక్షను 'ప్రోఖ్రాన్-గా వ్యవహరిస్తారు. వాజపేయి ప్రభుత్వం యేర్పడిన నెలరోజులలోనే ఈ పరీక్షలు జరిగినవి. ఇది భారతదేశ వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేసింది.

భారత్.. డీ గ్లోబలైజేషన్‌కు పోవాల్సిందేనా?

ఆర్థిక దౌత్యం వలన..

అమెరికా, ఇతర దేశాల నుండి ప్రారంభ ఆంక్షలు ఉన్నప్పటికీ, వాజ్‌పేయి దౌత్యపరంగా సంబంధాలను తిరిగి ప్రారంభించి త్వరగా సాధారణీకరించగలిగారు. పాకిస్తాన్‌తో భద్రత, శాంతి ప్రయత్నాలను సమతుల్యం చేయాలని భావించి, శాంతి కోసం పూర్తిస్థాయి దౌత్యచర్యలు ప్రారంభించారు. దీని ఫలితంగా ఢిల్లీ–లాహోర్ బస్సును 1999 ఫిబ్రవరిలో ప్రారంభించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి గారి ఆర్థిక దౌత్యం వల్ల భారతదేశం పెరుగుతున్న ఆర్థిక సంస్కరణలను విదేశాంగ విధానంతో అనుసంధానించింది, విదేశీ పెట్టుబడులను ఆకర్షించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశాన్ని మరింతగా అనుసంధానించింది. విదేశాలలో భారతదేశం యొక్క ఇమేజ్‌లో భాగంగా సాఫ్ట్‌వేర్ ఎగుమతులను ప్రోత్సహించింది. వాజ్‌పేయి తరచుగా తన రాజకీయ ప్రసంగాలను కవితలతో జోడించేవారు. ఇందులో అతి ప్రధానమైనది, ఈరోజు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపయోగించే 'సబ్ కా సాథ్–సబ్ కా వికాస్' అనే నినాదాన్ని విస్తృతంగా ప్రచారం చేసినటువంటి మొట్టమొదటి వ్యక్తి వాజ్‌పేయి. భారతదేశ స్థితి స్థాపకత ప్రకటన, తన ప్రసంగాల ద్వారా భారతీయులలో దేశభక్తిని, దేశం పట్ల ప్రేమను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించారు. భారత రాజకీయాల్లో ఒక నూతన అధ్యయనం ప్రారంభించినటువంటి మహనీయమైన వ్యక్తిగా పార్టీలకు అతీతంగా ఆయనను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అదానీకి అంబానీ డబుల్.. ముకేశ్ కుటుంబ సంపద రూ.28 లక్షల కోట్లు

## గౌతమ్ అదానీది రూ.14 లక్షల కోట్లే


## బార్క్‌లేస్-హురున్ నివేదికలో వెల్లడి

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబ సంపద రూ. 28 లక్షల కోట్లుగా ఉన్నట్టు ఓ తాజా నివేదిక తేల్చింది. గౌతమ్ అదానీ కుటుంబ సంపద కంటే ఇది రెట్టింపు కావడం గమనార్హం. అదానీ కుటుంబ ఆస్తులు రూ. 14.01 లక్షల కోట్లుగా ఉన్నట్టు బార్క్‌లేస్‌తో కలిసి మంగళవారం హురున్ తెచ్చిన నివేదికలో వెల్లడైంది. ముంబై, ఆగస్టు 12: రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబ సంపద రూ. 28 లక్షల కోట్లుగా ఉన్నట్టు ఓ తాజా నివేదిక తేల్చింది. గౌతమ్ అదానీ కుటుంబ సంపద కంటే ఇది రెట్టింపు కావడం గమనార్హం. అదానీ కుటుంబ ఆస్తులు రూ. 14.01 లక్షల కోట్లుగా ఉన్నట్టు బార్క్‌లేస్‌తో కలిసి మంగళవారం హురున్ తెచ్చిన నివేదికలో వెల్లడైంది. ఇక గత ఏడాది అంబానీ కుటుంబ సంపద 10 శాతం పెరిగింది. దీంతో భారతీయ అత్యంత సంపన్న వ్యాపార కుటుంబంగా తన స్థానాన్ని అంబానీఫ్యామిలీనిలబెట్టు కున్నది. అయితే తండ్రి ధీరూభాయ్ అంబానీ ద్వారా ముకేశ్ అంబానీ కుటుంబ సంపద వారసత్వంగా మొదలైన నేపథ్యంలోతొలితరంఆంత్ర ప్రెనూ ్యర్‌సంపన్న కుటు ంబాల్లో గౌతమ్ అదానీ ఫ్యామిలీయే అగ్రస్థానంలో ఉన్నది. ఇదిలావుంటే కుమార మంగళం బిర్లా కుటుంబ సంపద మునుపటితో పోల్చితే నిరుడు 20 శాతం పుంజుకొని రూ. 6.47 లక్షల కోట్లుగా ఉన్నది. జిందాల్ కుటుంబ ఆస్తులూ 21 శాతం ఎగిసి రూ. 5.70 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఫలితంగా బహుళ తరాల సంపన్న కుటుంబాల జాబితాలో అటు బిర్లా, ఇటు జిందాల్ ఫ్యామిలీల ర్యాంకులు ఒక్కో స్థానం ఎగబాకాయి. అయితే బజాజ్ కుటుంబ సంపద 21 శాతం



పడిపోయి రూ. 5.64 లక్షల కోట్లకు పరిమితమైంది

# రూ.5.82 లక్షల కోట్లు.. గడిచిన ఐదేండ్లలో దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాలు




వేల కోట్ల రూపాయల్లో ఎడాపెడా అప్పులిచ్చేస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకులు.. ఆపై వాటిని వసూలు చేసుకోలేక వదిలించుకుంటున్నాయి. ఇలా గత 5 ఆర్థిక సంవత్సరాల్లో దాదాపు రూ. 6 లక్షల కోట్ల మొండి బకాయి (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ)లను దేశంలోని సర్కారీ బ్యాంకులు రైటాఫ్ చేశాయి.

పార్లమెంట్‌లో ప్రకటించిన కేంద్రం వేల కోట్ల రూపాయల్లో ఎడాపెడా అప్పులిచ్చేస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకులు.. ఆపై వాటిని వసూలు చేసుకోలేక వదిలించుకుంటున్నాయి. ఇలా గత 5 ఆర్థిక సంవత్సరాల్లో దాదాపు రూ. 6 లక్షల కోట్ల మొండి బకాయి (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ)లను దేశంలోని సర్కారీ బ్యాంకులు రైటాఫ్ చేశాయి. మంగళవారం పార్లమెంట్ సాక్షిగాకేంద్రప్రభుత్వమే ప్రకటించింది మరి. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంగా చెప్పిన వివరాల ప్రకారం.. 2020-21 నుంచి 2024-25 వరకు మొత్తం రూ. 5.82 లక్షల కోట్లకుపైగా ఎన్‌పీఏలను ప్రభుత్వ బ్యాంకులు రైటాఫ్ చేశాయి. అత్యధికంగా 2020-21లో రూ. 1.33 లక్షల కోట్ల రుణాలను ఖాతా పుస్తకాల నుంచి బ్యాంకర్లు తొలగించేశారు.

**ఎస్బీఐ టాప్**

రుణాల రైటాఫ్‌లో దేశంలోని మొత్తం 12 ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) టాప్‌లో ఉన్నది. గత 5 ఆర్థిక సంవత్సరాల్లో ఈ బ్యాంక్ ఒక లక్షా 10 వేల కోట్ల రూపాయలకుపైగానే రుణాలను వదిలించుకున్నట్టు అధికారిక లెక్కలు చెప్తున్నాయి మరి. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ బరోడా (బీవోబీ), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ), కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీవోఐ), సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలు సైతం పెద్ద ఎత్తున రైటాఫ్‌లకు దిగినట్టు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఇచ్చిన గణాంకాల్లో కనిపిస్తున్నది.

**మోదీ హయాంలో**

కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి చూస్తే.. దేశీయ బ్యాంకింగ్ రంగంలో రుణాల రైటాఫ్‌లు రూ. 17 లక్షల కోట్లపైనే ఉండటం గమనార్హం. ఇందులో దాదాపు రూ. 14 లక్షల కోట్లదాకా రైటాఫ్‌లు ప్రభుత్వ రంగ బ్యాంకులవే ఉంటాయని అంచనా. ఇక రైటాఫ్ అయిన ఈ మొత్తం లోన్లలో రూ. 10 లక్షల కోట్ల మొండి బకాయిలు కార్పొరేట్ కంపెనీలకే చెందినవని తెలుస్తున్నది. సామాన్యులు రుణం కోసం వెళ్తే లక్ష ప్రశ్నలు వేసే బ్యాంకర్లు.. కార్పొరేట్లకు రెడ్ కార్పెట్ వేసిమరీ వేల కోట్ల రూపాయల అప్పుల్ని ఇచ్చేస్తున్నారు. చివరకు వారు ఎగ్గొడితే రైటాఫ్‌లతో ఖాతా పుస్తకాలను క్లీన్ చేసుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. ఇదిలావుంటే 2004 నుంచి 2014 వరకు కేంద్రంలో ఖఅధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కారు హయాంలో బ్యాంకుల లోన్ రైటాఫ్‌లు రూ. 2.20 లక్షల కోట్లుగానే ఉన్నాయి. కానీ బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ సర్కారు హయాంలో ఎనిమిదింతలకుపైగా రైటాఫ్‌లు ఎగబాకిపోయాయి

# ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదు.. ఇంధనంపై క్లారిటీ ఇచ్చిన పెట్రోలియం మంత్రిత్వశాఖ..!

పెట్రోల్‌పై వాడకం వల్ల వాహనాల ఇంజిన్ భద్రతతో పాటు మైలేజ్ తగ్గుతుందని సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చలు సాగుతున్నాయి. అయితే, ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ వినియోగం ఫ్యూయల్‌పై వస్తున్న వార్తలపై పెట్రోలియం మంత్రిత్వశాఖ స్పందించింది. పెట్రోల్‌పై వాడకం వల్ల వాహనాల ఇంజిన్ భద్రతతో పాటు మైలేజ్ తగ్గుతుందని సోషల్ మీడియా వేదికగా జోరుగా చర్చలు సాగుతున్నాయి. అయితే, ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ వినియోగం ఫ్యూయల్‌పై వస్తున్న వార్తలపై పెట్రోలియం మంత్రిత్వశాఖ స్పందించింది. ఈ20 మైలేజ్ భారీగా తగ్గుతుందన్న వాదనల్లో నిజం లేదని.. ఈ20తో స్వల్పంగా మైలేజ్‌పై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంది. %జు%10 కోసం రూపొందించిన వాహనాల్లో వాడితే ఒకటి నుంచి రెండుశాతం వరకు మాత్రమే మైలేజ్‌లో తేడాలు ఉండవచ్చని.. ఇతర వాహనాల్లో ఇది మూడు నుంచి ఆరుశాతం వరకు ఉండవచ్చని స్పష్టం చేసింది. అయితే, 2009 నుంచి పలు వాహనాల తయారీ కంపెనీలఅనుకూల వాహనాలను తయారు చేస్తుండడంతో మైలేజ్ ప్రభావం గణనీయంగా ఉండదని క్లారిటీ ఇచ్చింది. డ్రైవింగ్ అలవాట్లు, వాహనాల సేఫ్టీ, టైర్ల ప్రెజర్, అలైన్‌మెంట్, ఏసీ వాడకం తదితర అంశాలు మైలేజ్‌పై ప్రభావం చూపుతాయని తెలిపింది.° 80శాతం పెట్రోల్, 20శాతం ఇథనాల్ ఉంటుందని.. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, కాలుష్యాన్ని తగ్గించేందుకు %జు%20 ప్రభుత్వ జాతీయ కార్యక్రమని తెలిపింది. తప్పుడు సమాచారం ఇస్తూ వాహనాల బీమా విషయంలో భయాందోళన వ్యాప్తి చేస్తున్నారని.. ఈ పథకాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అయితే, ఈ20 వాడకం వల్ల కలిగే నష్టాలను బీమా కంపెనీలు భరించవని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేసింది. ఈ20 ఇంధనం వాడకం వాహనాల బీమా చెల్లుబాటుపై ఎలాంటి ప్రభావం ఉండదని స్పష్టం చేసింది. మైలేజ్ తీవ్రంగా తగ్గుతుందన్న వాదనల్లోనూ నిజం లేదని పేర్కొంది. నీతి ఆయోగ్ ప్రకారం.. చెరకు ఆధారిత ఇథనాల్ 65శాతం, మొక్కజొన్న ఆధారిత ఇథనాల్ 50శాతం ఉద్గారాలను



తగ్గిస్తుంది. గత 11 సంవత్సరాల్లో ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పెట్రోల్‌లో ఇథనాల్‌ను మిక్స్ చేసి పెట్రోల్‌ని విక్రయించడం వల్ల రూ. 1.44లక్షల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాయి. 245లక్షల టన్నుల ముడి చమురును భర్తీ చేశాయని.. 736లక్షల టన్నుల %జూ%2 (కార్బన్-డై-ఆక్సైడ్) ఉద్గారాలను తగ్గించాయి. ఇది 30 కోట్ల చెట్లను నాటడానికి సమానం. ఈ సంవత్సరం 20 శాతం మిశ్రమంతో రైతులకు రూ. 40వేలకోట్లు చెల్లించనున్నట్లు భావిస్తున్నారు. రూ. 43వేలకోట్ల విదేశీ మారక ద్రవ్యం . ధర తక్కువగా ఉండాలని పలువురు వాదిస్తున్నారు. దీనికి మంత్రిత్వశాఖ స్పందిస్తూ 2020-21లో నీతి ఆయోగ్ నివేదిక తయారైన సమయంలో ఇథనాల్ చౌకగా ఉండేదని.. ఇప్పుడు దాని ధర పెట్రోల్ కంటే ఎక్కువగా ఉందని తెలిపింది. జీఎస్టీతో సహా లీటర్‌కు రూ. 71కిపైగానే ఉందని పేర్కొంది. ఈ20 కోసం ట్యూనింగ్, విడిభాగాలను మార్చాల్సిన అవసరం ఉందని వాహనదారులు భావిస్తే.. అథరైజ్డ్ సర్వీస్ సెంటర్స్ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రిత్వశాఖ తెలిపింది

# కారులో పెట్రోల్ వాడొచ్చా..? కార్ యజమానికి దిమ్మతిరిగే సమాధానం ఇచ్చిన టయోటా..!




భారత్‌లో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపి విక్రయిస్తున్నది. ప్రస్తుతం ఈ అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గతంలో పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్‌ను మిక్స్ చేయడం ద్వారా దిగుమతులను సైతం తగ్గించవచ్చని.. అదే సమయంలో కాలుష్యాన్ని సైతం తగ్గించవచ్చని రవాణాశాఖ పేర్కొంది. వాహన యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చింది. భారత్‌లో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపి విక్రయిస్తున్నది. ప్రస్తుతం ఈ అంశం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. గతంలో పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్‌ను మిక్స్ చేయడం ద్వారా దిగుమతులను సైతం తగ్గించవచ్చని.. అదే సమయంలో కాలుష్యాన్ని సైతం తగ్గించవచ్చని రవాణాశాఖ పేర్కొంది. వాహన యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చింది. అయితే, ఇటీవల కాలంలో ప్రస్తుతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడడం వల్ల వాహనాల ఇంజిన్లు డ్యామేజ్ అవుతాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఓ వాహనదారుడు తన కారులో ఈ20 ఇంధనాన్ని వాడడం సరైందేనా అంటూ టయోటా కంపెనీ సపోర్ట్ టీమ్ ప్రశ్నించాడు. దీనికి టయోటా కంపెనీ ఇచ్చిన సమాధానం ఆటో పరిశ్రమలో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అర్బన్ క్రూయిజర్ వాహనంలో %జు%20 పెట్రోల్‌ను వాడవచ్చా? అని అడిగిన ప్రశ్నకు టయోటా టీమ్ సపోర్ట్ అలా చేయకూడదని చెప్పింది. కంపెనీ ఇచ్చిన సమాధానంతో వాహనదారులు వాహనాల ఇంజిన్ భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. టీమ్ సపోర్ట్ కారు యజమాని మాన్యువల్‌ని చూడమని అడ్వైజ్ ఇచ్చింది. అయితే, అయితే వాహనదారుడు యూజర్ మాన్యువల్‌ను పరిశీలించగా.. %జు%20 ఇంధనాన్ని వాడితే వారంటీ అందుబాటులో ఉంటుందా? అనే ప్రశ్నకు 'లేదు' అంటూ సమాధానం ఉన్నది. మాన్యువల్ ప్రకారం ఇంధనాన్ని వాడాన్ని కంపెనీ సూచించింది. అందులో స్పష్టంగా %జు%10 ఫ్యూయల్‌ని మాత్రమే మాత్రమే ఉపయోగించాలని కంపెనీ క్లారిటీ ఇచ్చింది. కారుకి ఇంధనం వల్ల జరిగే నష్టం వారంటీలో కవర్ కాదని స్పష్టం చేసింది. టయోటా %జు%20 తమ వాహనదారులకు హెచ్చరికలు చేసినప్పటికీ.. టాటా మోటార్స్ మాత్రం తమ వాహనాలన్నీ %జు%20తో ఎలాంటి సమస్య లేకుండా నడపగలవని చెబుతోంది. బజాజ్ అదే విషయాన్ని చెప్పింది. అయితే, పాత బీఎస్-3 మోడల్ బైక్స్‌లో ఫ్యూయల్ సిస్టమ్‌ని క్లీన్ చేసుకోవాలని సూచించింది. తద్వారా ఇథనాల్ వల్ల ఏర్పడిన మురికి థ్రోటల్ బాడీ, సిస్టమ్‌లో పేరుకుపోదని చెప్పింది. ప్రభుత్వం పెట్రోల్‌లో ఇథనాల్ మొత్తాన్ని పెంచింది. చాలాచోట్ల %జు%20ని సైతం సాధారణ పెట్రోల్‌గా విక్రయిస్తున్నది. కానీ టయోటా కార్ల కంపెనీ హెచ్చరికల ప్రకారం. అనుకూలమైన వాహనాల్లోనే వాడాలని.. మిగతా వాహనాల్లో దీర్ఘకాలం వాడితే ఇంజిన్ దెబ్బతుంటుందది. పలు సందర్భాల్లో వారంటీ సైతం చెల్లుబాటు కాదని చెబుతున్నది. పలు నివేదికలు సైతం ఈ20 వల్ల జరిగే నష్టాన్ని బీమా కంపెనీలు సైతం భరించవని పేర్కొంటున్నాయి. సమస్యను నివారించేందుకు ఇథనాల్ లేని 100 ఆక్టేన్ పెట్రోల్‌ను ఉపయోగించాల్సి ఉంటుంది. ఇండియన్ ఆయిల్, హిందూస్తాన్ పెట్రోలియం కంపెనీలు ఆక్టేన్ పెట్రోల్‌ని విక్రయిస్తుంటాయి. ఆక్టేన్ పెట్రోల్‌ను ఉపయోగించడం ద్వారా వాహనాల ఇంజిన్ లైఫ్ ఇవ్వడంతో పాటు మైలేజ్, స్పీడ్ ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటుండగా.. ఈ పెట్రోల్ ధర లీటర్‌కు రూ. 160 వరకు పలుకుతున్నది

# బంగారం దిగుమతులపై సుంకాలు ఉండవు.. ట్రంప్ కీలక ప్రకటన




ఒండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. అయితే, ట్రంప్ నిర్ణయంతో దిగుమతి చేసుకునే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా చమురు కొనుగోలు కారణంతో న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, ట్రంప్ నిర్ణయంతో దిగుమతి చేసుకునే బంగారుకడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సందిగ్ధత (%జబర్‌శీఎం జశీఅటబంఱశీఅ%) నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. 'బంగారం' లాంటి వార్త చెప్పారు. బంగారం దిగుమతులపై అదనపు సుంకాలు ఉండవని స్పష్టం చేశారు. ఒక కేజీతోపాటు 100 ఔన్సుల (2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని అమెరికా కస్టమ్స్ అధికార వర్గాలు ఇటీవలే పేర్కొన్న విషయం తెలిసిందే. ఈమేరకు జులై 31న ఓ ప్రకటన విడుదల చేశారు. అదే సమయంలో గోల్డ్ బార్‌లపై సుంకాల విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇస్తూ త్వరలోనే ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేస్తారని వైట్‌హౌస్ అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ విషయంలో గందరగోళం నెలకొంది. ఇదే సమయంలో పసిడి ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీంతో ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు బంగారంపై సుంకాలు విధించబోమంటూ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. 'బంగారంపై సుంకాలు ఉండవు' అని రాసుకొచ్చారు

# క్రమంగా దిగొస్తున్న బంగారం ధరలు.. కారణం అదే..!



బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీలకు తరలించడంతో వీటి ధరలు కుప్పకూలుతున్నాయి. వరుసగా రెండోరోజు మంగళవారం పదిగ్రాముల బంగారం ధర రూ. 1,000 తగ్గింది. బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీలకు తరలించడంతో వీటి ధరలు కుప్పకూలుతున్నాయి. వరుసగా రెండోరోజు మంగళవారం పదిగ్రాముల బంగారం ధర రూ. 1,000 తగ్గింది. ఢిల్లీ బులియన్ మార్కెట్ ముగిసేసమయానికి పుత్తడి ధర రూ. 1,01,520కి పరిమితమైంది. అంతకుముందు ఇది రూ. 1,02,520గా ఉన్నది. పసిడి దిగుమతులపై ఎలాంటి టారిఫ్‌లు విధించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేయడంతో వీటి ధరలు భారీగా తగ్గాయని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. దీనికి వెండి ధరలు భారీగా పడిపోయాయి. రూ. 2 వేలు తగ్గిన కిలో వెండి రూ. 1.12 లక్షలకు పరిమితమైందోల్డ్ ఈటీఎఫ్‌ల్లో తగ్గిన పెట్టుబడులుపెట్టుబడులను ఆకట్టుకోవడంలో గోల్డ్ ఈటీఎఫ్‌లు విఫలమవుతున్నాయి. వరుసగా మూడో నెల జూలైలోనూ గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడులు రూ. 1,256 కోట్లకు పరిమితమయ్యాయి. జూన్‌లో వచ్చిన రూ. 2,081 కోట్లతో పోలిస్తే 40 శాతం తగ్గాయని ఆంఫీ తాజాగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. అధిక ధరలతోపాటు ప్రతీకార సుంకాల విధిం పు కొనసాగుతుండటంతో పెట్టుబడిదారుల్లో ఆందోళన నెలకొన్నదని, దీంతో వరుస నెలల్లో పెట్టుబడులు భారీగా తగ్గుతున్నాయని వెల్లడించింది

# సూచీలను పడేసిన బ్లూచిప్ షేర్లు దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి.



బ్లూచిప్ సంస్థల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో వరు స%సూచీలను పడేసిన బ్లూచిప్ షేర్లుదేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో వరుస లాభాలకు బ్రేక్‌పడినట్టు అయింది. ఇంట్రాడేలో 80 వేల పాయింట్ల దిగువకు పోయిన సెన్సెక్స్..వరకు మార్కెట్ ముగిసే సమయానికి 368.49 పాయింట్లు కోల్పోయి 80,235.59 పాయింట్ల వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 97.65 పాయింట్లు కోల్పోయి 24,487.40 వద్ద ముగిసిందిదలైన నేపథ్యంలో తొలి తరం ఆంత్రప్రెన్యూర్ సంపన్న కుటుంబాల్లో గౌతమ్ అదానీ ఫ్యామిలీయే అగ్రస్థానంలో ఉన్నది. ఇదిలావుంటే కుమార మంగళం బిర్లా కుటుంబ సంపద మునుపటితో పోల్చితే నిరుడు 20 శాతం పుంజుకొని రూ. 6.47 లక్షల కోట్లుగా ఉన్నది. జిందాల్ కుటుంబ ఆస్తులూ 21 శాతం ఎగిసి రూ. 5.70 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఫలితంగా బహుళ తరాల సంపన్న కుటుంబాల జాబితాలో అటు బిర్లా, ఇటు జిందాల్ ఫ్యామిలీల ర్యాంకులు ఒక్కో స్థానం ఎగబాకాయి. అయితే బజాజ్ కుటుంబ సంపద 21 శాతం పడిపోయి రూ. 5.64 లక్షల కోట్లకు పరిమితమైంది

# యూనియన్ కొత్త ఫండ్

Union Mutual Fund

యూనియన్ మ్యూచువల్ ఫండ్ మార్కెట్లోకిమరో ఫండ్‌నువిడుదల చేయ బోతున్నది. సెప్టెంబర్1న ప్రార ంభంకానున్నఈ ఫం డ్ అదే నెల 15న ముగియనున్నదని కంపెనీఎండీ, సీఈవో మధునాయర్‌తె లిపా రుయూనియన్ మ్యూచ ువల్ ఫండ్ మార్కెట్లోకి మరో ఫండ్‌ను విడుదల చేయబోతున్నది. సెప్టెంబర్ 1న ప్రారంభంకానున్న ఈ ఫండ్ అదే నెల 15న ముగియనున్నదని కంపెనీ ఎండీ, సీఈవో మధు నాయర్ తెలిపారు

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com